www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 17- 12 - 2024 | సంపుటి : 21 | సంచిక : 89 | పేజీలు : 12 + 12 వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి

- రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభ్యుత్వం లేఖ

**న్యూఢిల్లీ,(నినాదం):**



భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రాసిన లేఖల విషయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానమంత్రి సంగ్రహాలయం కోరింది. 2008లో ఆ లేఖలను సోనియా గాంధీ తీసుకెళ్లినట్లు పేర్కొంది. వాటిని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని లేఖలో విజ్ఞప్తి చేసింది. చరిత్రక ప్రాముఖ్యత కలిగిన నెహ్రూ లేఖలను జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆ లేఖలను సోనియా గాంధీకి పంపారు. అప్పటి నుంచి అవి సోనియా వద్దే ఉన్నాయి. ఆ లేఖలను తిరిగి అప్పగించాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే ప్రధాన మంత్రి లైబ్రరీ కోరింది. దీనిపై స్పందించకపోవడంతో రాహుల్ గాంధీకి డిసెంబర్ 10న మరోసారి లేఖ రాసింది. కనీసం ఫొటో కాపీలు లేదా డిజిటల్ కాపీలైనా అందజేయాలని అందులో కోరింది.

### నేడు లోక్‌సభ ముందుకు

## జమిలి బిల్లు

- సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి
- అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం

**న్యూఢిల్లీ, (నినాదం):**



దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి.

### లక్షల్లో ఆధార్ లేని

## చిన్నారులు

- దాదాపు 12లక్షల మంది చిన్నారుల గుర్తింపు
- నేటి నుంచి అంగన్‌వాడీల్లో ఆధార్ క్యాంపులు



**అమరావతి, (నినాదం)**

ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సంఖ్యలో చిన్నారులకు ఆధార్ కార్డులు లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో డిసెంబర్ 3, 4 వారాల్లో ఇందుకోసం స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

➤ 2వ పేజిలో..

### పోలవరం ఎపికి

# గేమ్ ఛేంజర్

### నదుల అనుసంధానంతో నీటి సమస్యకు చెక్

### రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్ట్ సర్వనాశనం



పోలవరంపై అధికారులతో సమీక్ష..సందర్శన

## పోలవరం, అమరావతి రెండు కళ్లు

**సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి**

**ఏలూరు, (నినాదం) :**

ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత పోలవరం, అమరావతి రెండు కళ్లు అని.. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సీఎం అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రివర్స్ టెండరింగ్ పేరుతో అప్పటి కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చి బయటకు పంపేశారని.. అప్పటి కాంట్రాక్టర్‌ను మార్చి రాటిఫికేషన్‌కు పంపించారు దుర్మార్గులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి అవినీతి, కుట్ర, అనుభవరాహిత్యం వలన అంతా నాశనం చేశారన్నారు. దీంతో ఐదేళ్ల పోలవరం వెనకబడిందన్నారు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి లైఫ్ లైన్ అవుతుందన్నారు.

గొల్లపల్లి, బనకచర్లకు మూడు దశల్లో అనుసంధానం చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా పోలవరం నిర్మాణ పనులపై అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలతో సీఎం సమిక్ష సమావేశం నిర్వహించారు. పోలవరంకు పనులకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు అధికారులు వెల్లడించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు నీటి సమస్య లేకుండా చేయొచ్చని ఆయన అన్నారు.

పోలవరం ఎంతో ప్రాముఖ్యత ఉన్న ప్రాజెక్టు.. 2014-19 మధ్య రేయింబవళ్ళు పని చేశామని ఆయన అన్నారు. టీడీపీ హయాంలో 72శాతం పనులు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. 2019లో ప్రభుత్వం మారిన వెంటనే కాంట్రాక్టర్లను మార్చారని, రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టు ను నాశనం చేసారన్నారు. కుట్ర, కుతంత్రాలు, రాజకీయాలతో ప్రాజెక్టు సర్వ నాశనం చేసారని, 2020తర్వాత వచ్చిన వరదలతో గ్యాప్ 1 లో రెండు వందల మీటర్ల మేర అగాధాలు ఏర్పడ్డాయని, వైబ్రో కాంపాక్షన్ ద్వారా ఇసుకతో అగాధాలు పూడ్చి పనులు చేయాలన్నారు. ప్రాజెక్టు నిర్లక్ష్యం చేయడం వల్ల2,400 కోట్లు

➤ 2వ పేజిలో..

## వయోట్‌ను అతలాకుతలం..

### 300మందికి పైగా గాయాలు



**న్యూఢిల్లీ,(నినాదం):** హిందూ మహాసముద్ర ద్వీపసమూహమైన మయోట్‌ను అత్యంత శక్తిమంతమైన తుపాను అతలాకుతలం చేసింది. ఈ తుపాను ధాటికి వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని స్థానిక మీడియా అంచనా వేసింది. ఆగ్నేయా హిందూ మహాసముద్రంలో ఏర్పడిన చిడో తుపాను గత రాత్రి మయోట్‌ను తాకింది. ఆ సమయంలో గంటలకు 200 కిమీ కంటే ఎక్కువ వేగంతో గాలులు వీచాయి. ఈ ధాటికి భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. వందలు, వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని ఫ్రాన్స్ అంతర్గత మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల సంఖ్య కచ్చితంగా వందల్లోనే ఉంటుదని భావిస్తున్నాం. కాగా గత 90 ఏళ్లలో ఇంత బీభత్సమైన తుపాను చూడలేదని స్థానిక అధికారులు చెబుతున్నారు.

## గల్ఫ్ రోడ్డు ప్రమాదంలో 9 మంది కార్మికుల మృతి



**గల్ఫ్,(నినాదం):** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నెలసరి కిరాణా సామాన్లు కొనుక్కొని ఎడారిలోని తమ క్యాంపునకు బస్సులో తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా మరో 73 మంది గాయపడ్డారు. మృతులలో ఇద్దరు తెలంగాణ ప్రవాసీయులు అని సమాచారం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన షేర్ ఎర్రన్న అనే ప్రవాసీతో పాటు మరొక తెలంగాణకు చెందిన వ్యక్తి కూడా ఉన్నట్లుగా తెలిసింది. మరో అయిదుగురు వివిధ జిల్లాలకు చెందిన తెలుగు ప్రవాసీయులు గాయపడినట్లుగా తెలుస్తోంది

### చైనాలో జరిగిన

## ఓ వింత ఘటన

**ప్రియుడి భార్యపై మహిళ కేసు**

**డబ్బులు తీసుకుని విడాకులు ఇవ్వడం లేదని ఫిర్యాదు**

**పిటిషనర్ కు అనుకూలతీర్పుకు కోర్టు నిరాకరణ**

➤ 2వ పేజిలో..

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ పర్యటన..



**గుంటూరు జిల్లా,(నినాదం):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం రాష్ట్రానికి రానున్న రాష్ట్రపతి అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌కు బయలుదేరతారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, ఉదయం 8.35 గంటలకు రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి విజయవాడకు బయలుదేరతారు. ఉదయం 11.30 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు.

### చంద్రబాబు, పవన్ కల్యాణ్

# కీలక భేటీ..

**చర్చించిన అంశాలు ఇవే..**



-అమరావతి, (నినాదం)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య ఆసక్తికర భేటీ జరిగింది. ఏపీ సచివాలయం లో సీఎం, డిప్యూటీ సీఎం దాదాపు అరగంటపాటు సమావేశం అయ్యారు. ఇద్దరూ కలిసి ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. జనసేన నేత కొణిదెల నాగబాబు ను ఏపీ క్యాబినెట్ లోకి తీసుకోవడంపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

మంత్రిగా నాగబాబు ప్రమాణ స్వీకారం ముహూర్తంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఇప్పటికే పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు సీఎం చంద్రబాబు ఏపీ క్యాబినెట్‌లో బెర్తు కన్ఫార్మ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే మంత్రివర్గంలోకి ఎప్పుడు తీసుకోవాలనే అంశంపై తాజాగా ఇద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీగా ఎన్నిక అయ్యాక మంత్రివర్గంలోకి తీసుకుంటారా లేక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎమ్మెల్సీ పదవి ఇస్తారా అనే అంశంపై ప్రధానంగా చర్చ సాగినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ హర్షం

➤ 2వ పేజిలో..

## యజమాని పెట్టింది తిని.. బాబోయ్..



**నెల్లూరు,(నినాదం):** అందరికీ అన్నం అందించే రైతు కూలీలు అదే అన్నం తిని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నెల్లూరు జిల్లాలో జరిగిన ఈ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. భూ యజమాని అందించిన భోజనం చేసిన కూలీలు ఫుడ్ పాయిజన్‌కు గురయ్యారు. ఏం జరుగుతుందో అర్థం కాక రైతులు, కూలీలంతా తీవ్ర ఆందోళకు గురయ్యారు. ఒక్కొక్కరిగా నేలకూలి అపస్మారక స్థితికి చేరుకున్నారు. కాగా, ఈ ఘటన స్థానికంగా పెద్దఎత్తున చర్చకు దారి తీసింది.

## కొడాలి, వల్లభనేనిల ఆచూకీ చెబితే బహుమానం

**టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న**

➤ 2వ పేజిలో..

## ప్రజలకు అలర్ట్..

### వచ్చే 3 రోజులు వర్షాలు



ప్రజలకు అలర్ట్. ఎందుకంటే మళ్లీ వర్షాలు రాబోతున్నాయి. దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వచ్చే మూడు రోజులు ఏపీలో వర్షాలు కురుస్తాయని వెదర్ రిపోర్ట్ తెలిపింది. ఈ క్రమంలో రేపు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు రానుండగా, ఎల్లుండి నెల్లూరు, తిరుపతి, విశాఖ, విజయనగరం, అనకాపల్లి, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురియనున్నాయి.

➤ 2వ పేజిలో..

## పోలవరంపై చంద్రబాబు అబద్దాలు

**మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు**



**గుంటూరు,(నినాదం):** పోలవరం ప్రాజెక్టు విషయంలో మరోసారి కూటమి సర్కార్.. వైసీపీ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది.. పోలవరం ప్రాజెక్టును పరిశీలిం చిన సీఎం చంద్రబాబు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించిన నేపథ్యంలో.. మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు కౌంటర్ ఎటాక్‌కు దిగారు..

➤ 2వ పేజిలో..

## రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

**ఇప్పుడేమో రాజ్యాంగం అంటూ కలవరిస్తోంది: లోక్‌సభలో దుయ్యబట్టిన మంత్రి నిర్మలా సీతారామన్**



**న్యూఢిల్లీ,(నినాదం):** కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని కాంగ్రెస్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దుయ్యబట్టారు. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోందని సీతారామన్ మండి పడ్డారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదిం చుకొని75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరఫున కేంద్రమంత్రి నిర్మలాసీతారా మన్ చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్ర్యం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాంగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకొని నిలబడింది. వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది. ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు. 'కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతానికి కాదు. అధికా రంలో ఉన్నవారిని రక్షించుకోవ డానికి.. కుటుంబం కోసం ఈ ప్రక్రియను ఉపయోగించారు' అని వ్యాఖ్యలు చేశారు. ఇందిర అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని నిలిపివేయాలని ప్రయత్నించారని భాజపా చీఫ్, కేంద్రమంత్రి జేపీ నడ్డా విమర్శించారు.

### జైపూర్‌లో కోచింగ్

## ఇన్‌స్టిట్యూట్‌లో గ్యాస్ లీక్

**అపస్మారక స్థితికి చేరుకున్న పలువురు విద్యార్థులు**

**జైపూర్:** రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని ఒక కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో గ్యాస్ లీక్ అయింది. దీంతో చాలా మంది విద్యార్థులు అపస్మారక స్థితికి చేరుకున్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరుకోవడంతో వెంటనే రంగంలోకి దిగిన గ్రేటర్ మేయర్ సౌమ్య గుర్జార్ చర్యలు తీసుకున్నారు. ఉత్కర్ష్ కోచింగ్ సెంటర్ భవనానికి సీలు వేశారు. ప్రమాదం ఎలా జరిగిందో కార్పొరేషన్ బృందం ఆరా తీస్తోంది. కోచింగ్ సెంటర్ నిర్వహణలో అనేక లోపాలున్నట్లు కార్పొరేషన్ బృందం గుర్తించింది.

➤ 2వ పేజిలో..

# పోలవరం ఎపికి గేమ్ ఛేంజర్





అదనంగా ఖర్చు అవుతుందని, ఖీఓఅ, ఒఓఅ కెనాల్ పనులు పూర్తి చేయాల్సి ఉందని, పోలవరం 2026అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నామన్నారు సీఎం చంద్రబాబు. ఎప్పుడెప్పుడు ఏ పని చేయాలనే విషయంలో అధికారులు పూర్తి క్లారిటీతో ఉండాలి.. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యేదని, పట్టిసీమ లేకుండా ఉంటే కృష్ణ డెల్టా ఎడారిగా మారేదన్నారు. ఒక వ్యక్తి అలసత్వానికి పోలవరం ఒక నిదర్శనమని, నాశనం అయినా ప్రాజెక్టు ను గాడిలో పెట్టడమే కాకుండా పూర్తి చేయడం లక్ష్యమన్నారు సీఎం చంద్రబాబు. తెలిసి చేసినా , తెలియక చేసినా తప్పు తప్పే అని చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కూడా రాష్ట్రానికికి నీటి సమస్య ఉండదని తెలిపారు. చైనాలో ఉండే త్రీ జాగాడ్జెస్ డ్యాం కంటే పోలవరం ఎత్తయిన ప్రాజెక్టు అని చెప్పుకొచ్చారు. 2014లో తెలంగాణాలోని ఏడు మండలాలు ఇస్తేనే ప్రమాణం చేస్తానంటే, కేంద్రం ఆ మండలాలను విలీనం చేశారని తెలిపారు. అప్పట్లో డయాఫ్రం వాల్‌ను460 కోట్లతో బావర్ సంస్థ నిర్మించిందని.. మొత్తం మీద 72 శాతం పనులు చేశామన్నారు. 30 సార్లు పోలవరం వచ్చానని.. అలాగే 80 సార్లు వర్చువల్‌గా రివ్యూ చేసినట్లు తెలిపారు. అటువంటి ప్రాజెక్టును వైసీపీ సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. 2020లో కాపర్ డ్యాం గ్యాప్‌ను కట్టకపోవడంతో వరద వలన డయాఫ్రం వాల్ దెబ్బతిందని.. ఇప్పుడు డి వాల్ కట్టాలంటే రూ.2400 కోట్లు అదనంగా అవుతుందన్నారు. రూ.440 కోట్లు అప్పటి డి వాల్‌కు అయ్యిందని.. కేంద్రం పోలవరంకు ఇచ్చిన నిధులను మళ్ళించార న్నారు. ప్రాజెక్టుకు సంబంధించి సివిల్ వర్క్స్ 71.3 శాతం తాము చేస్తే, వారు కేవలం 3.5 శాతం మాత్రమే చేశారని వెల్లడించారు. రూ.12,150 కోట్లను మొదటిదశ గా కేంద్రం మంజూరు చేసిందని.. రూ.2150 కోట్లు నిధులను విడుదల చేశారన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని.. పనులను వేగవంతం చేయనున్నామన్నారు. 'వచ్చే ఏడాది జనవరి 2 న డయాఫ్రం వాల్ పనులు ప్రారంభిస్తాం.. 2026 మార్చి నాటికి పూర్తవుతాయని అధుకారులు అంటున్నారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం జరగాలి అని అంటున్నా.. 2027 నాటికి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తామంటున్నారు. ఇంకా ముందే పూర్తి చేయాలని అధికారులకు చెప్పా. 2026 నాటికి నీటిని నిల్వ చేసే పరిస్థితి రావాలని అంటున్నాను. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్‌ను 2026 నాటికి పూర్తి చేస్తాం. ప్రాజెక్టును 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నదుల అనుసంధానం జరగాల్సి ఉంది. ఇతర రాష్ట్రాలతో కొంత వివాదాలు ఉన్నాయి.. వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు. 'మంచి చేసే వారితో పాటు చెడు చేసేవారిని గుర్తుంచుకోవాలి. విధ్వంసం చేశారు.. చూస్తుంటే చాలా బాధ అనిపిస్తుంది. 2019తరువాత కూడా టీడీపీ అధికారంలో ఉంటే 2021నాటికు ప్రాజెక్టు పూర్తయ్యేది.

ఒక వ్యక్తి మూర్ఖత్వానికి , రాక్షసత్వానికి ప్రాజెక్టు బలయ్యింది. నాశనం చేసిన ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను దేవుడు నాకు అప్పగించింది. అయిదేళ్ల కాలంలో ప్రాజెక్టు పనులు చేయకపోవడం వలన రూ.15 వేల కోట్ల వరకు నష్టం వచ్చి ఉంటుంది. ప్రాజెక్టు పూర్తయితే, ఆ లాభం కూడా వచ్చి ఉండేది. అది కూడా నష్టపోయారు. హైదరాబాద్ ఆదాయం వలన సరాసరి ఆదాయంలో తెలంగాణ దేశంలో మొదట స్థానంలో ఉంది. పోలవరం, అమరావతి రెండు కళ్లను పొడిచేసి, నాశనం చేశారు. ప్రజలు వారికి శిక్ష విధించారు. 11 సీట్లు ఇచ్చారు.. కాని నష్టపో యిన దానిని రికవరీచేయలేం. రాష్ట్రంలో గత ఆరునెలలుగా బూతులు లేవు . అంతకుముందు ప్రతీ రోజు బూతులు మాట్లాడేవారు. ఇప్పుడు అక్కడక్కడ మాత్రమే వినిపిస్తున్నాయి. వాటిని కట్టడి చేయగలిగాం కానీ, నష్టాన్ని భర్తీ చేయలేకపోతున్నాం. పోలవరం ప్రాజెక్టుకు నేను ఇచ్చిన అన్ని డెడ్ లైన్లను పూర్తిచేశాం. ఒక్కొక్కసారి విధి డెడ్ లైన్‌ను మార్చుతుంది. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్‌ను రెండు దశల్లో పూర్తి చేస్తాం. మొదటి దశలో 41.15మీటర్ల ఎత్తులో ముంపుకు గురయ్యే నిర్వాసితులకు, రెండవ దశలో 45.75మీటర్ల ఎత్తులో ముంపుకు గురయ్యే నిర్వాసితులకు పూర్తి చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరంలో పర్యటన ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు తిరిగి అమరావతికి బయలుదేరి వెళ్లారు. ఆయనవెంట మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.

## కొడాలి, వల్లభనేనిల ఆచూకీ చెబితే బహుమానం

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న

**విజయవాడ:** కనిపించకుండా పోయిన వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీల ఆచూకీ తెలిపితే రూ.1,116 బహుమతిగా ఇస్తానని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటివరకూ రెచ్చిపోయిన వారిద్దరూ సైలెంట్ అయిపోయారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ విధానాలు, పోకడలు నచ్చకే ఆ పార్టీని అనేక మంది నేతలు వీడుతున్నట్లు చెప్పారు. మరికొన్ని రోజుల్లో వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని బుద్దా వెంకన్న జోస్యం చెప్పారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి హాజరుకాని 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రతినెలా వారు రూ.1.75 లక్షల జీతం తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత జీతం తీసుకుంటున్నా వారు ప్రజల గురించి ఏ ఒక్కరోజూ మాట్లాడలేదన్నారు. అసెంబ్లీకి హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలను మేకలుగా పరిగణిస్తామని, వైసీపీలో 11మేకలు ఉన్నాయని, అవి ప్రజాధనాన్ని శుభ్రంగా మేస్తున్నాయని బుద్దా ఎద్దేవా చేశారు. వాటిలో పెద్ద మేక ఎప్పుడు ఏం మాట్లాడుతుందో తెలియదని, గతంలో సీఎంగా పనిచేసిన ఆ వ్యక్తికి ప్రజలు తగిన బుద్ధి చెప్పటంతో బెంగళూరుకు పారిపోయాడని ఆయన విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరు రాకుండా ఎన్నుకున్న ప్రజలను అవమానిస్తున్నారని బుద్దా వెంకన్న మండిపడ్డారు.

### దక్షిణ మధ్య బంగాళాఖాతంలో

## అల్పపీడనం

### ఎపికి మూడ్రోజులపాటు వర్ష సూచన

**అమరావతి:** దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మూడురోజులపాటు ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణ శాఖ అధికారుల వివరాల మేరకు ఆగ్నేయ బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనం ప్రభావంతో సోమవారం ఉదయం దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తు వరకు వరకు విస్తరించింది. తరువాత రెండు రోజులలో బాగా గుర్తించబడిన అల్పపీడనంగా బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశముంది. పలుచోట్ల ఈశాన్య గాలులు వీస్తాయి. వీటి ఫలితంగా ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలో, దక్షిణ కోస్తా, రాయలసీమలోనూ ఈ మూడు రోజులపాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

## చైనాలో జరిగిన ఓ వింత ఘటన

చైనా: చైనాలో జరిగిన ఓ వింత ఘటన ఇప్పుడు వార్తల్లో నిలిచింది. తన ప్రియుడికి విడాకులు ఇవ్వడం లేదంటూ అతని భార్యపై ఓ మహిళ కేసు వేసింది. తన నుంచి 1.2 మిలియన్ యువాన్లు తీసుకున్న తర్వాత కూడా విడాకులకు ఒప్పుకోవడం లేదని పేర్కొంది. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్?లో వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. ఈ వింత కేసు ఒక వ్యక్తి చుట్టూ కేంద్రీకృతమైంది. చైనాలోని ఫుజియాన్ ప్రావిన్స్?లోని షిషికి చెందిన హాన్ 2013లో తన భార్య యాంగ్?ను వివాహం చేసుకున్నాడు. హాన్- అతని భార్య యాంగ్?కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కానీ షి అనే తన సహోద్యోగితో ఎఫైర్ ప్రారంభించాడు ఆ వ్యక్తి. హాన్ నవంబర్ 2022 లో తన ప్రేయసితో ఒక కుమారుడిని కూడా కన్నాడు! ఆ సమయంలో షి.. హాన్ భార్యను ఎదుర్కొని విడాకులకు అంగీకరించేలా ఒప్పించే ప్రయత్నం చేసింది. ఈ మేరకు.. ఆమె తన భర్తకు విడాకులు ఇవ్వడానికి అంగీకరిస్తే యాంగ్?కు మొత్తం 2 మిలియన్ యువాన్లు చెల్లిస్తానని డీల్? కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగా 2022 చివరి నాటికి షి 1.2 మిలియన్ యువాన్లను (సుమారు రూ.1.3 కోట్లు) యాంగ్?కి బదిలీ చేసింది. దురదృష్టవశాత్తు విడాకుల ఒప్పందంలో 1.2 మిలియన్ యువాన్లు చెల్లించడంతో షి ఆర్థిక ఇబ్బందులకు గురైంది. కానీ యాంగ్? విడాకులు ఇవ్వలేదు. యాంగ్ విడాకులకు అంగీకరిస్తుందని ఏడాది పాటు ఎదురుచూసిన తర్వాత, షి తన డబ్బును తిరిగి డిమాండ్ చేయడం ప్రారంభించింది.యాంగ్ డబ్బును తిరిగి ఇవ్వడానికి నిరాకరించడంతో విసుగు చెందిన షి 1.2 మిలియన్ యువాన్లను రికవరీ చేయడానికి ఆమెపై కేసు వేసింది. తనకు, యాంగ్?కు మధ్య మౌఖిక ఒప్పందం ఉందని, యాంగ్ హాన్?కు విడాకులు ఇవ్వడంపై ఈ చెల్లింపు ఆధారపడి ఉందని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే షిషి పీపుల్స్ కోర్టు షికి అనుకూలంగా తీర్పు ఇవ్వడానికి నిరాకరించింది. షి చెల్లింపు సామాజిక నైతిక ప్రమాణాలను, ప్రజాభద్రతను ఉల్లంఘించిందని, ఇది చట్టబద్ధమైన వివాహానికి విఘాతం కలిగిస్తుందని కోర్టు పేర్కొంది. రిఫండ్ కోసం ఆమె దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరణకు గురైనప్పటికీ, హాన్ తన భార్యకు తెలియకుండా షి కోసం 6 మిలియన్ యువాన్లకు పైగా ఖర్చు చేసినట్లు కోర్టు విచారణలో వెల్లడైంది.

# పోలవరంపై చంద్రబాబు అబద్దాలు

### మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు



**గుంటూరు:** పోలవరం ప్రాజెక్టు విషయంలో మరోసారి కూటమి సర్కార్.. వైసీపీ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది.. పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించిన నేపథ్యంలో.. మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు కౌంటర్ ఎటాక్‌కు దిగారు.. పోలవరం పర్యటన తర్వాత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయి.. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు, అనేక అబద్దాలు చెబుతున్నారు.. అసలు పోలవరాన్ని ప్రారంభించింది కట్టాలనుకున్నది దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని.. కానీ, పోలవరాన్ని తానే కడుతున్నట్లుగా చంద్రబాబు కథలు చెబుతున్నారు.. కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్టుని, బతిమిలాడి మేం కడతామని చెప్పి తీసుకున్నారు? ఇది చారిత్రాత్మక తప్పిదం అంటూ ఫైర్ అయ్యారు.. స్పిల్ వే గేట్లు కూడా అమర్చామని అబద్ధం చెపుతున్నారు.. ఈ అబద్దాలు వింటే ప్రజలు నవ్విపోతారు.. స్పిల్ వే పూర్తి చేసింది వైసీపీ, స్పిల్ వే గేట్లు పెట్టింది వైసీపీ.. ఒక రేకు తీసుకువచ్చి అక్కడ పెడితే, స్పిల్ వే గేట్లు అమర్చినట్లు కాదు అని హితవు చెప్పారు అంబటి రాంబాబు.. వైసీపీ చేసిన పనిని, మీరు చేసినట్లుగా చెబుతున్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంతర్జాతీయ సైంటిస్టుల బృందం వచ్చింది.. 2014 ? 19 మధ్య పోలవరం కట్టడంలో తప్పులు జరిగాయని, అంతర్జాతీయ నిపుణుల కమిటీ తేల్చిందన్నారు. అసలు, డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణాలేంటి..? కాపర్ డ్యామ్‌లు కట్టకుండా, డయాఫ్రంవాల్ కట్టడం చారిత్రాత్మక తప్పిదం అన్నారు. మీరు చేసిన తప్పిదం వల్లే మళ్లీ 900 కోట్లతో డయాఫ్రం వాల్ కట్టాల్సి వస్తుంది.. దీనికి బాధ్యుడు చంద్రబాబు అని వ్యాఖ్యానించారు.. అయితే, పచ్చి అబద్దాలు ఆడే ప్రయత్నం చంద్రబాబు చేశారని దుయ్యబట్టారు.. టీడీపీ, చంద్రబాబు అసమర్థత, అవగాహన రాహిత్యం వల్లే పోలవరం ప్రాజెక్టు దెబ్బతిందన్న ఆయన.. నదిని డైవర్ట్ చేయకుండా ఏ దేశంలోనైనా ప్రాజెక్టులు కడతారా..? అని నిలదీశారు.. వేరే దేశాల్లో అయితే ఇలాంటి తప్పులకు ఉరి శిక్షలు వేస్తారు అని హెచ్చరించారు అంబటి రాంబాబు. గతంలో పోలవరంలో అవినీతి జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీయే చెప్పారని వ్యాఖ్యానించారు అంబటి.. పోలవరాన్ని ఏటీఎం కింద వాడుకుంటున్నారని చంద్రబాబుపై మోడీ ఆరోపించారు? పోలవరానికి నిధులు తెస్తుంటే, పొత్తుల పేరుతో వచ్చే నిధులుకు అడ్డం పడ్డారు.. కరోనా నేపథ్యంలో మూడు సంవత్సరాలు కూలీలు దొరకకపోయినా, ప్రత్యామ్నాయ మార్గాలలో, నదిని డైవర్ట్ చేసి ,స్పిల్ వే పూర్తి చేసిన ఘనత వైసీపీదే అన్నారు. చంద్రబాబు పోలవరాన్ని 2027కి పూర్తి చేస్తామని చెప్తున్నారు.. 2018 పూర్తి చేస్తామన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయి..? అన్ని ÷ర్ అయ్యారు.. కేంద్రం మొదటి దశకు 12 వేల కోట్ల రూపాయలు విడుదల చేసింది.. ఆ నిధుల విడుదల వెనక ఓ కుట్ర ఉంది.. 41.15 కు మాత్రమే ఈ ప్రాజెక్టును పరిమితం చేయడానికి చంద్రబాబు ఒప్పందం కుదుర్చుకున్నారు.. రెండవ దశ నిర్మాణాలు ఉండవు.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఎగ్గొట్టడానికి జరుగుతున్న కుట్ర ఇది అంటూ సంచలన ఆరోపణల చేశారు.. నిమ్మల రామానాయుడు పచ్చ చొక్కా వేసుకొని పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడు.. చంద్రబాబు 100 అబద్దాలు ఆడితే, నిమ్మల రామానాయుడు, 102 అబద్దాలు ఆడుతున్నాడు.. ఇలాంటి అబద్దాలు ఆడితే ప్రయోజనం లేదన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబు..

## యజమాని పెట్టింది తిని.. బాబోయ్..

వెంకటగిరి రూరల్ మండలం చిలకంపాడు గ్రామానికి చెందిన రైతు కూలీలు అదే గ్రామానికి చెందిన ఓ రైతు చేనులో పని చేసేందుకు ఇవాళ (సోమవారం) ఉదయం యథావిధిగా వెళ్లారు. మధ్యాహ్నం వరకూ ఎప్పటిలాగానే వారంతా హుషారుగా, సంతోషంగా పని చేశారు. భోజనం వేళ కావడంతో అన్నం తినేందుకు చేను నుంచి బయటకు వచ్చారు. అయితే వారంతా ఇంటి నుంచి భోజనం తెచ్చుకున్నప్పటికీ యజమాని మాత్రం వారికి ప్రత్యేకంగా ఆహారం తెప్పించారు. బయట నుంచి రుచికరమైన ఆహారం తీసుకురావడంతో వారు తెచ్చుకున్న భోజనాన్ని పక్కనపెట్టి రైతు తెచ్చిన అన్నాన్ని తిన్నారు. అనంతరం తిరిగి పనిలోకి దిగారు.అయితే కాసేపటి తర్వాత కూలీలంతా ఒక్కొక్కరిగా అస్వస్థ తకు గురికావడం మ్మొదలైంది. వాంతులు, కళ్లు తిరుగుతూ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. తమకేం జరుగుతుందో అర్థం వారంతా భయంతో కేకలు వేయడం మ్మొదలుపెట్టారు. పంట పొలాల్లోనే ఒక్కొక్కరిగా కుప్పకూలిపో యారు. మ్మొత్తం 13 మంది కూలీలు అపస్మారక స్థితికి చేరుకున్నారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన రైతు, తోటి కూలీలు వారిని ట్రాక్టర్ సహాయంతో హుటాహుటిన వెంకటగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అక్కడికి వెళ్లిన బాధితులను వైద్య సిబ్బంది పట్టించుకోలేదని గ్రామస్థులు పెద్దఎత్తున ఆరోపణలు చేస్తున్నారు. దీంతో వారిని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. వారికి ప్రస్తుతం మెరుగైన చికిత్స అందుతోందని వెల్లడించారు. అయితే బాధితులను పట్టించుకోని ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందిపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్నారు. వైద్యులను అడిగి బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు. అయితే భోజనం ఎక్కడ్నుంచి తెచ్చారో తెలియాల్సి ఉంది. కాగా, ఈ ఘటన తీవ్ర సంచలనంగా మారింది.

## ఏపీ వ్యాప్తంగా లక్షల్లో ఆధార్ లేని చిన్నారులు

ఆధార్ కార్డులు లేని చిన్నారులు అందరికి నమోదు చేసేందుకు డిసెంబర్ 17 నుంచి రెండు వారాల పాటు ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఏపీలో ఆధార్ నమోదు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులతో పూర్తి స్థాయి ఫలితాలు రాకపోవడంతో మరికొన్ని రోజుల పాటు గ్రామ, వార్డు సచివాలయాల్లో క్యాంపులను కొనసాగించాలని నిర్ణయించారు. ఈ ఏడా ది నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కొందరి వివరాలను నమోదు చేశారు. ఈ క్యాంపుల తర్వాత కూడా మరో 12లక్షల మందికి ఆధార్ కార్డులు లేవని తెలియ డంతో పూర్తి స్థాయిలో ఆధార్ నమోదు పూర్తి చేయాలని నిర్ణయించారు.డిసెంబర్ 17వ తేదీ మంగళవారం నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా క్యాంపుల్ని సచివాలయాల పరిధిలో నిర్వహిస్తారు. డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మరోసారి అంగన్ వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరిని ఆధార్ పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కేవలం 64,441మందిని మాత్రమే నమోదు చేశారు. ఇంకా దాదాపు 11లక్షల మంది ఆధార్‌కు దూరంగా ఉన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆధార్ నమోదు క్యాంపుల్ని అంగన్ వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఆధార్ నమోదు క్యాంపుల కోసం ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహిస్తున్నందున సిబ్బందికి అదనపు విధుల విషయంలో మినహాయిపు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన వారి నుంచి ఆరేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్కరిని ఆధార్ నమోదు చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పంచాయితీ సెక్రటరీ గ్రేడ్ 6, డిజిటల్ అసిస్టెంట్లను ఆధార్ క్యాంపులకు కేటాయించాలని సూచించారు.జిల్లాల వారీగా చూస్తే కర్నూలులో 10694, ప్రకాశంలో 82369, అనంతపురంలో 75287, అల్లూరి సీతారామజు జిల్లాలో 72259, తిరుపతిలో 63,381, ఎస్సీఎస్సార్ నెల్లూరులో 62,847, పల్నాడులో 52,407, తూర్పు గోదావరిలో 49,189, ఏలూరులో 43,524, శ్రీ సత్యసాయిలో 43,355, శ్రీకాకుళంలో 38,321, వైఎస్సార్ జిల్లాలో 38,547, ఎన్టీఆర్ జిల్లాలో 36,577, గుంటూరులో 36,321, నంద్యాలలో 34,660, అనకాపల్లిలో 31,422, కృష్ణాలో 31,421, బాపట్లలో 31,386, అన్నమయ్యలో 28,528, కోనసీమలో 27,452, పార్వతీపురంలో 26,139, చిత్తూరులో 27,859, విజయనగరంలో 25,666, పశ్చిమలో 25,423, విశాఖలో 18,990మంది ఆధార్ కార్డులు లేవని గుర్తించారు.

## గల్ఫ్ రోడ్డు ప్రమాదంలో 9 మంది కార్మికుల మృతి

మృతులు, క్షతగాత్రులకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులు అధికారికంగా ఇంకా వెల్లడించలేదు. వారాంతపు సెలువు దినమైన ఆదివారం రాత్రి అజ్మాన్, ఖోర్ ఫఖా?న్ మార్గమధ్యలో ఈ దుర్ఘటన జరిగింది. బస్సు బ్రేకులు ఫెయిలవడంతో డ్రైవర్ అదుపు తప్పి ప్రమాదం జరినట్లుగా కూడా పోలీసులు వెల్లడించారు. మృతులందరు ఆజ్మాన్‌లోని ఒక ప్రముఖ నిర్మాణ సంస్థలో పని చేస్తున్నారు. నెలకు ఒక సారి వీరు ఎడారి క్యాంపు నుండి నగరానికి వచ్చి నిత్యావసర సరుకులు కొనుగోలు చేసుకొని తిరిగి వెళ్తారు.

దుబాయిలోని భారతీయ కాన్సులేటు గానీ షార్జా పోలీసులు గానీ మృతులు, క్షతగాత్రులకు సంబంధించి పేర్లు, వివరాలు వెల్లడించలేదు. సామాజిక మాధ్యమాలలో ప్రమాదానికి సంబంధించి అసత్య సమాచారాన్ని విశ్వసించవద్దని పోలీసులు సూచించారు.

## నేడు లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు.

## పేర్ని నాని సతీమణి కేసు విచారణ వాయిదా



**కృష్ణా:** వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ ఈనెల 19కి వాయిదా పడింది. 185 టన్నుల రేషన్ బియ్యాన్ని మాయం చేశారనే అభియోగాలపై పేర్ని నాని సతీమణి జయసుధపై మచిలీపట్నం (బందరు) తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ఆమె గత శుక్రవారం జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌ను తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టుకు జిల్లా జడ్జి బదిలీ చేశారు. కాగా, నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం పోలీసుల నుంచి సీడీ ఫైల్ రాకపోవటంతో విచారణను ఈనె 19కి వాయిదా వేసింది. అయితే గత వారం రోజులుగా పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఆయన కుటుంబ సభ్యుల కోసం బందరు పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నాని సన్నిహితుల కాల్ డేటాను సైతం పోలీసులు పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

## సజ్జల భార్గవ పిటిషన్.. మధ్యంతర ఉత్తర్వులు జారీ



అమరావతి: సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంలో వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడు సజ్జల భార్గవ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. తన పై నమోదైన తొమ్మిది కేసులు కొట్టివేయాలని భార్గవ్ రెడ్డి.. హైకోర్ట్‌ను ఆశ్రయించారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశించింది. అలాగే సజ్జల భార్గవకు రెండు వారాల పాటు అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

సజ్జల భార్గవ రెడ్డి వైసీపీ సోషల్ మీడియాకు సంబంధించి కంటెంట్ తయారు చేసి ఇవ్వడమే కాకుండా.. రాష్ట్రంలో ఉన్న వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు అందరికీ కూడా కంటెంట్‌ను పంపి.. వాటిని సోషల్ మీడియాలో పెట్టి ప్రతిపక్ష నేతలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఆయనపై కేసులు నమోదు అయ్యాయి. దీంతో పాటు పులివెందులలో పోలీసులు అరెస్ట్ చేసిన వర్రా రవీందర్ రెడ్డి కూడా తనకు ఈ కంటెంట్ అంతా కూడా తాడేపల్లి నుంచి వస్తుందని.. సజ్జల భార్గవ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా ఉన్నారని పోలీసుల విచారణలో వర్రా తెలిపారు. ఈ నేపథ్యంలో వర్రా ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కూడా సోషల్ మీడియా కంటెంట్‌ను సజ్జల ఇవ్వడం వల్లే తమపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారని పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో సజ్జలపై రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9 కేసులు నమోదు అయ్యాయి.

దీంతో ఈ కేసులన్నింటినీ కొట్టివేయాలని సజ్జల భార్గవ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే సజ్జల భార్గవ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. అధికారం కోల్పోయే వరకు కూడా వైసీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా సజ్జల భార్గవ రెడ్డి వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది కేసులు నమోదు అవగా.. మరికొన్ని కేసులను కూడా సజ్జలపై నమోదు చేసే అవకాశం ఉంది. దీంతో ఈ కేసులను కొట్టివేయాలని సజ్జల హైకోర్టును ఆశ్రయించగా.. కేసు విచారణను రెండు వారాలకు ధర్మాసనం వాయిదా వేసింది. ఈ రెండు వారాల్లోపు పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అప్పటి వరకు భార్గవపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

### ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ప్రతిభతో

## 'తబలా వాయిద్యం విశ్వవ్యాప్తం'

### జాకీర్ హుస్సేన్‌కు ప్రధాని మోదీ సంతాపం

**న్యూఢిల్లీ:** తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. భారత సంప్రదాయ సంగీతంలో విప్లవం తీసుకువచ్చిన ఓ జ్ఞానిగా ఉస్తాద్ జకీర్ హుస్సేన్‌ను గుర్తు చేసుకుంటామన్నారు. ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో స్పందిస్తూ.. లెజెండరీ మ్యాస్ట్రో జకీర్ హుస్సేన్ మృతి బాధకు గురి చేసిందన్నారు. తబలా వాయిద్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన సంగీత కళాకారుడు అని పేర్కొన్నారు. తన తబలా మ్యూజిక్‌తో లక్షలాది మంది అభిమానుల్ని ఆకట్టుకున్నట్లు చెప్పారు. భారతీయ క్లాసికల్ సంప్రదాయాలను.. గ్లోబల్ మ్యూజిక్ తో సమ్మిళితం చేసి.. సాంస్కృతిక ఐకమత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. జాకీర్ హుస్సేన్ ఇచ్చిన ప్రదర్శనలు.. రసభరితమైన బాణీలు.. రాబోయే తరాలకు చెందిన మ్యూజిక్ లవర్స్‌ను ప్రేరేపిస్తూనే ఉంటాయన్నారు. జాకీర్ కుటుంబసభ్యులు, స్నేహితులు, ప్రపంచ సంగీత లోకానికి సంతాపం చెబుతున్నట్లు మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు.

### జైపూర్‌లో కోచింగ్

## ఇన్‌స్టిట్యూట్‌లో గ్యాస్ లీక్

### అపస్మారక స్థితికి చేరుకున్న పలువురు విద్యార్థులు

గోపాల్‌పురా ప్రాంతంలోని రిద్ధి సిద్ధిలో ఉంది ఈ కోచింగ్ సెంటర్. ఉత్కర్ష్ కోచింగ్ సెంటర్‌లో అకస్మాత్తుగా కొంతమంది విద్యార్థులు తరగతి గదిలోనే స్పృహతప్పి పడిపోవడంతో కలకలం రేగింది. తరగతి గదిలో దుర్వాసన వ్యాపించడంతో 10 మందికి పైగా విద్యార్థుల ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. విద్యార్థుల పరిస్థితి చూసి వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించారు. విద్యార్థులను తరగతి గది నుంచి బయటకు తీసి సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.సమాచారం మేరకు ఆదివారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో పిల్లలు కోచింగ్ క్లాస్‌లో కూర్చుని చదువుకుంటున్నారు. అకస్మాత్తుగా ఏసీ లోపల నుంచి గ్యాస్ లీక్ అయి.. దుర్వాసనతో ఉన్న వాయువు గదిలో వ్యాపించింది. ఈ దుర్వాసనతో విద్యార్థుల ఆరోగ్యం క్షీణించింది. దీంతో కోచింగ్ యాజమాన్యం వెంటనే 108కి సమాచారం అందించింది. 108 అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులందరినీ సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి మెరుగ్గా ఉందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం అందరూ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఇతర పిల్లలు కూడా తరగతి గదిలో కూర్చున్నారు, వారిలో 10 మంది ఆరోగ్యం క్షీణించింది. తరగతులు జరుగుతున్న సమయంలో స్టూడెంట్స్ కు ఈ పరిస్థితి ఎదురైంది. విద్యార్థులు ఒక్కసారిగా స్పృహతప్పి పడిపోవడంతో అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసి కోచింగ్ సెంటర్ వెలుపల భారీగా జనం గుమిగూడారు. విద్యార్థులు నడిచే స్టేజ్ లో కూడా లేకపోవడంతో అంబులెన్స్ వద్దకు వారిని ఎత్తుకుని చేర్చినట్లు తెలుస్తోంది.ప్రమాద వార్త తెలియగానే జైపూర్ గ్రేటర్ మేయర్ సౌమ్య గుర్జార్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదం ఎలా జరిగిందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. విచారణ బృందాన్ని కూడా ఏర్పాటు చేశారు.

## చంద్రబాబు, పవన్ కల్యాణ్ ..

వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.సహకార సంఘాల ఎన్నికల్లో ఇదే విధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు నామినేటెడ్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి జనసేన తరఫున మూడో జాబితాను చంద్రబాబుకు డిప్యూటీ సీఎం అందించినట్లు తెలుస్తోంది. ఇద్దరూ అరగంటపాటు కీలక అంశాలపై చర్చించిన అనంతరం సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లిపోయారు. ఈ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు నేతృత్వంలో 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం ప్రారంభమైంది. సమావేశానికి మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## వచ్చే 3 రోజులు వర్షాలు

దీంతోపాటు రేపు తీరం వెంబడి బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్ తెలిపింది. చేపల వేటకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేసింది. భారీ వర్షాలు..అల్పపీడనం రెండు రోజుల్లో మరింత బలపడుతుందని వెదర్ రిపోర్ట్ అంచనా వేసింది. దీంతో రానున్న మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురియనున్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. దీంతోపాటు నీటి ఎద్దడి ఒకే చోట ఉండకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ క్రమంలో వర్షపాత విభాగం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. వర్షం సూచనలకు అనుగుణంగా సమాచారాన్ని అందిస్తోంది.



# రక్షణ కవచం నిర్లక్ష్యం ఫలితం

సంపాదకీయం

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రయాణం ప్రమాదకరమైనదిగా మారింది. ఇటీవల కాలంలో పెరుగుతున్న ఘటనలు ..మన ముందున్న లెక్కలు ఈ విషయం చెబుతున్నాయి. ముఖ్యంగా టూవీలర్ ప్రమాదలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారు కూడా ద్విచక్ర వాహనదారులే అధికం. దీనికి వారి నిర్లక్ష్యం కూడా కారణమవుతోంది. బైక్ నడపడంలో తాము నేర్పరులమని, హెల్మెట్ అవసరం లేదని, ఇది శిరోభారమని భావించేవారు మనలో చాలా మందే ఉన్నారు. హెల్మెట్ భారం కాదు అది ఒక రక్షణ కవచం. యువత బైక్ ఎక్కితే చాలు రయ్ రయ్ మని దూసుకుపోతుంటారు. మితిమీరిన వేగం, మద్యం మత్తులో నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. ఇటీవల యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ఓవర్‌టేక్ చేయడం, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి. శరీరానికి తలకాయ ప్రధానం, ఇంద్రియాలలో నైనం ప్రధానం, షడ్రుచులలో ఉప్పు ప్రధానం, నదులకు నీరు ప్రధానం' అని సుభాషిత రత్నావళి చెబుతుంది. కానీ, శిరస్సుకు శిరస్త్రాణం ప్రధానం అని జీవితం చెబుతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. హెల్మెట్ లేకపోతే ఏమౌతుందిలే అన్న చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలను కోల్పోతున్నారు. దేశంలో ఏడాదికి సగటున 1.78లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, అందులో 60మంది 18నుంచి 34 ఏళ్లలోపు వారేనని సాక్షాత్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో వెల్లడిరచారు. దేశంలో ప్రతి గంటకూ దాదాపు 53 ప్రమాదాలు, 19 మరణాలు జరుగుతున్నాయి. దీనిలో 45శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలే. దేశంలో ప్రస్తుతం యువ జనాభా ఎక్కువగా వుంది. అయితే, ప్రస్తుతం 15 ఏళ్ల లోపు వున్న బాలల శాతం 2036 నాటికి గణనీయంగా తగ్గనుందని 'భారతదేశంలో మహిళలు `పురుషులు 2023' నివేదిక వెల్లడిస్తోంది. దీనికంటే ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ద్విచక్ర వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారిలో ఎక్కువమంది యువతే కావడం. తెలుగు రాష్ట్రాలలో హెల్మెట్ ధరించకుండా బైక్‌లు నడుపేవారి సంఖ్య అధికంగా ఉంది. హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని ఎ.పి హైకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. తాజాగా 'హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని, గత జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఏపీలో 667 మంది చనిపోయారని' తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హెల్మెట్ వినియోగించేలా చేయడంలో పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే అంతమంది చనిపోయారని, పోలీసుల అలసత్వం వల్లే ఈ పరిస్థితి నెలకొందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక పరిమితి వరకే బండి వేగం మన చేతుల్లో వుంటుంది. ఆ పరిమితి దాటితే ఆ వేగాన్ని కంట్రోల్ చేయడం కష్టం. వేగాన్ని నియంత్రించుకోలేకపోతే అది ప్రమాదానికి దారితీస్తుంది. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని 'మోటారు వాహనాల చట్టం 1998లోని 129, 177 సెక్షన్లు చెబుతున్నాయి. దీని ప్రకారం జరిమానా విధించడమే కాదు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది. మనం ప్రయాణించే రోడ్డు రేస్ ట్రాక్ కాదు. వాహనం ఎక్కగానే రేసింగ్ మూడ్‌లోకి వెళ్లిపోవడం వల్ల కోరి ప్రమాదాన్ని తెచ్చుకోవడమే అవుతుంది. టైర్లు, బ్రేకులు, బైక్ కండిషన్ పట్ల శ్రద్ధ పెట్టాలి. చాలావరకు రోడ్డు ప్రమాదాలు, టైర్లు, బ్రేకులు విఫలమవడం వల్లనే జరుగుతాయి. హెల్మెట్ ధరిస్తే? ప్రాణాలు కోల్పోకుండా కనీసం గాయాలతోనైనా బయటపడే అవకాశం వుంటుంది. హెల్మెట్లు ప్రమాదాలలో మరణాన్ని నివారించగలవు, నిరోధించగలవు. అయితే, అది మాత్రమే చాలదు. బైక్ నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మీకే కాదు, తోటి ప్రయాణీకులకు కూడా ప్రమాదమే నన్న విషయం గుర్తించాలి.

# బాలీవుడ్ షో మ్యాన్‌కు శత నివాళి

(రాజ్‌కపూర్ శత జయంతి వారోత్సవాల సందర్భంగా)

**భారతీయ సినిమాకు అసలు సిసలు షో మ్యాన్. బాలీవుడ్‌లో అత్యంత ప్రియతమ నటుడుగా నిలిచిపోయారాయన. 1947లో తొలి సినిమాతో మొదలై 1970ల మధ్య కాలం వరకూ ఇంకా కచ్చితంగా చెప్పాలంటే ఎమర్జన్సీకి కాస్త ముందు వరకూ ఆయన జైత్రయాత్ర సాగింది. ఈ కాలంలో తన చిత్రాలు, పాత్రలు ఈ దేశపు బహుళత్వానికి, సామాన్య ప్రజల సంస్కారానికీ సాహసానికి ప్రతీకగా నిలిచాయి. 'మేరా జూటా హై జాపానీ'తో మొదలుపెట్టి 'సర్ పే లాల్ టోపీ రూసీ' అంటూ అంతర్జాతీయతనూ ప్రవేశపెట్టాయి. ఇన్నిటితోనూ కలిపి చివరకు 'ఫిర్ భీ దిల్ హై హిందూస్తానీ' అన్నారు.**

రాజ్‌కపూర్, నర్గీస్‌లతో కూడిన ఆర్.కె స్టూడియో లోగో ఒక తరం హిందీ సినిమా వైభవానికి చిహ్నంగా చరిత్రలో స్థానం సంపాదించింది. బహుశా మరే నట దర్శకుడికీ దక్కని అరుదైన స్థానం ఆయనది. 'జీనా యహా మర్నా యహా ఇస్కే శివా జానా కహా?' అంటూ రాజ్‌కప ర్ పాడిన పాట జీవన యాత్రలో మనిషి నిబద్ధతకూ నిశ్చయానికీ నిర్వేదానికి కూడా నిదర్శనం. ప్రపంచ సినిమాలో ప్రజా నటుడుగా సుస్థిర స్థానం పొందిన చార్లీ చాప్లిన్‌ను కూడా భారతీయ తెర రూపంలో ఇమిడ్చిన ఘనుడు రాజ్ కపూర్ . 24 ఏళ్ల వయస్సులోనే దర్శకత్వం చేపట్టిన రాజ్‌కపూర్ 'బర్సాత్' చిత్రంతో జనరంజక చిత్రాలకు కొత్త వ్యాకరణం సమకూర్చారు. నిజానికి తన మనసంతా సినిమానే వుంది గనక చదువు అబ్బదని తండ్రి పృథ్వీరాజ్ కపూర్‌ను ఒప్పించి సినిమాల్లోకి ప్రవేశించినపుడు రాజ్‌కపూర్ ఈ రంగానికే అంటిపెట్టుకుని వుంటానని, ఇచ్చిన మాట అక్షరాలా పాటించాడు. తను రూపొందించిన తొలి చిత్రం 'ఆగ్' వాణిజ్య విజయం సాధించలేకపోయింది. కానీ నర్గీస్‌తో కలసి చేసిన 'బర్సాత్' విజయఢంకా మోగించింది. హిందీ సినిమాలో ఒక జంట అలా చెరగని ముద్ర వేయడం వారిద్దరితోనే మొదలైంది. ఆ చిత్రంతోనే టైటిల్ సాంగ్ అనే కాన్సెప్ట్ కూడా వచ్చింది. శంకర్ జై కిషన్ల కలయిక కూడా సంగీత ప్రపంచంలో మొదటి ప్రయోగం. శైలేంద్ర సింగ్ నేపథ్య గానం. రాజ్‌కపూర్ తన టీమ్ ని వదలిపెట్టలేదు. అన్ని చిత్రాలకూ వారినే తీసుకుంటూ ఒక వరవడి పెట్టారు. విదేశాలలో షూటింగ్, ట్రయాంగల్ లవ్ వంటివి హిట్ ఫార్ములాలుగా చేశారు. సినీ రంగంలో కపూర్ గురించి చాలా చెప్పుకోవచ్చు గాని అంతకంటే కీలకమైంది సామాజిక కోణం. 'తొలి ప్రధాని నెహ్రూ చేపట్టిన విధానాలు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి కొనసాగింపుగా స్వావలం బన బాట ఆయనపై గొప్ప ప్రభావం చూపాయి. బందిపోటు దొంగల పరివర్తన కోసం 'జిస్ దేశ్ మె గంగా బహతీ హై' అంటూ సంస్కరణ పంథా తీసుకున్న రాజ్‌కపూర్ దాంతో పాటు లౌకిక తత్వం, చైతన్యం ప్రతి చిత్రంలోనూ అంతర్లీనంగా జొప్పించారు. కొత్తగా పెత్తనం చేపట్టిన బడా నేతల అవినీతి పోకడలను ఆక్షేపిస్తూ 'శ్రీ 420' తీశారు. ఇప్పటికీ 420 అనేది భారత రాజకీయాలలోనూ మీడియాలోనూ జనం నోళ్లలోనూ నానుతూనే వుంటుంది. 420లే ఘరానాగా శ్రీ తగిలించుకుని పాలిస్తున్నారనే భావన వినూత్నమైంది. 'ఆవారా' కూడా అలాంటిదే. పుట్టుకతో ఎవరూ గొప్పవారు కాదనే కీలక సందేశం ఇస్తారందులో. ఇవన్నీ ఇప్పుడు తెలిసిపోయిన ఫార్ములాలే గాని ఆనాటికి నవ్య ప్రయోగాలు. 'జాగ్తే రహో'లో అప్పటికే మహా నగరమైన కలకత్తాలో పెద్ద అపార్ట్‌మెంట్‌లోకి అనుకోకుండా ప్రవేశించిన రైతు చూసే దృశ్యాలను ఆలంబనగా చేసుకుని మొత్తం సమాజ స్వరూపాన్ని కళ్లకు కట్టారు. అది మామూలు తరహాలో తీసిన ఆర్ట్ ఫిలిం లాంటిది. నాయికగా కాకున్నా తనతో నర్గీస్ చివరిగా కనిపించిన చిత్రం కూడా అదే. ఇలా చూస్తే నవ భారతంలో రెండు పార్శ్వాలనూ ఆయన ఆవిష్కరించారని చెప్పాలి. చాప్లిన్ తరహాలో అమాయకంగా కనిపించే గడుసుతనం ఆయన పాత్రల ప్రత్యేకత. నాయికలకు సమ ప్రాధాన్యత ఇంకా చెప్పాలంటే కాస్త ఎక్కువ మొగ్గు చూపిస్తాడాయన. ఇంతా చేసి రాజ్ దర్శకత్వం వహించింది పట్టుమని పది సినిమాలే.

**తాను ఎంతో ఇష్టపడి సుదీర్ఘ కథాంశంతో తీసిన 'మేరా నామ్ జోకర్' దారుణంగా పరాజయం పొందింది.**

ఇప్పుడు దాన్ని క్లాసిక్‌గా చూస్తారుగాని ఆ నిరాశ ఆయనను బాబీ లాంటి ఫక్తు కమర్షియల్ సినిమా తీసేలా చేసింది. రిషి కపూర్, డిరపుల్ కపాడియాల 'బాబీ' కొత్త పోకడలను తీసుకొచ్చి రికార్డులను తిరగ రాసింది. ఆ దర్శక బ్రహ్మ ఆ తర్వాత ఆ స్థాయి చిత్రాలు తీయలేదు. ప్రేమ్ రోగ్, సత్యం శివం సుందరం, రామ్ తేరీ గంగా మైలీ వంటివి పేరు, డబ్బు తెచ్చాయి కానీ పాత రాజ్ దూరం చేశాయి. నవ్య చిత్ర వైతాళికుడైన సత్యజిత్ 'బాబీ' వరకూ తాను రాజ్ చిత్రాలన్నీ గొప్ప ఆసక్తితో చూశాననీ, తర్వాత వదిలేశననీ అంటారు. ఒక విధంగా ఇది భారతీ య సినిమా రంగంలోని మార్పు కూడా. అప్పటికే రాజేశ్ ఖన్నా సూపర్ స్టార్‌డమ్‌కి చేరుకుంటే 'బాబీ'కి అటూ ఇటుగా వచ్చిన 'షోలే' అమితాబ్ శకాన్ని ఆవిష్కరించింది. శిర్ పర్ లాల్ టోపీ రూసీ' అని పాడిన రాజ్‌కపూర్ నిజంగానే నాటి సోవియట్ యూనియన్‌లో గొప్ప ఆదరణ పొందాడు. రష్యన్లు ఆయన పేరు కూడా పెట్టుకున్నారు. మేరా నామ్ జోకర్ ముగ్గురు హీరోయిన్లలో ఒక రష్యన్ నటిని తీసుకుని ఆయన ఆ దేశంపై తన ప్రేమను ప్రకటించారు. రాజ్‌కపూర్ కుమారులైన రిషి, రణధీర్, రాజీవ్ లే గాక మూడో నాలుగో తరంలో కరీనా కపూర్, కరిష్మా కపూర్ వంటి అమ్మాయిలు కూడా తారాపథం చేరడం అరుదైన రికార్డు. చిత్ర పరిశ్రమలోనూ సంచలనం. రణధీర్ ఇటీవల రష్యాకు వెళితే టాక్సీ డ్రైవర్ డబ్బులు తీసుకోలేదని చెప్పడం తెలిసిందే. వరస అవార్డులు తీసుకున్న రాజ్ వృద్దాప్యంలో దాదా సాహెబ్ ఫాల్కే అందుకుంటూ అస్వస్థతతో ఆస్పత్రి పాలవడం ఆయన ప్రస్థానానికి ఆఖరి ఘట్టం. ఇప్పుడు ఆయన శత జయంతి వేడుకల్లో దేశం ఆయన చిత్రాల ప్రదర్శనతో నివాళి అర్పిస్తున్నది.




# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

## గతంల ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు

హైదరాబాద్ :

హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాండ్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.



# తబలాకే కొత్త పలుకులు నేర్పిన ఘనుడు ఉస్తాద్ జాకీర్ హుసేన్

(ప్రపంచ ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జకీర్ హుసేన్‌కు ఘన నివాళిగా)

ప్రపంచానికి భారతీయ శాస్త్రీయ తబలా సంగీతాన్ని పరిచయం చేసిన ఘనుడు మన ఉస్తాద్ జాకీర్ హుసేన్. తబలా విద్వాంసుడు, సంగీత నిర్మాత, కంపోజర్, సినీ నటుడు, పర్క్యూషనిస్ట్ అయిన ప్రఖ్యాత హిందూస్తానీ తబలా సంగీత విద్వాంసుడు జాకీర్ హుసేన్ తన 73వ ఏట తీవ్ర అనారోగ్యంతో అమెరికాలో కన్నుమూసారనే వార్త ప్రపంచ సంగీత విద్వాంసులు, సంగీతాభిమానులను, ముఖ్యంగా భారతీయులను నివ్వెరపరిచింది. 09 మార్చి 1951న ముంబాయిలో జన్మించిన జాకీర్ హుసేన్ తండ్రి ప్రఖ్యాత తబలా విద్వాంసుడు "ఉస్తాద్ అల్లా" రాఖా కావడంతో తన ఏడవ ఏటి నుంచే తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ తబలాపై అసమాన్య పట్టు సాధిస్తూ, 12వ ఏటనే ప్రదర్శనలు ఇస్తూ సంగీతకారుల మన్ననలు పొందడం, ప్రపంచానికి తన తబలా సంగీతాన్ని పరిచయం చేయడం జరిగింది. ముంబాయిలోని సెయింట్ మైఖేల్ ఉన్నత పాఠశాలలో స్కూల్ ఎడ్యుకేషన్, సెయింట్ గ్జేవియర్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. వెల్లింగ్టన్ యూనివర్సిటీ నుంచి సంగీతంలో డాక్టరేట్ పట్టా పొందారు. ప్రముఖ కథక్ నర్తకి, తన మేనేజర్, గురువైన 'ఆంటోనియా మిన్నెకోలా'ను వివాహ మాడి ఇద్దరు కూతుళ్లకా జన్మనిచ్చారు.

### బహువిధ సంగీత విద్వాంసుల సమ్మేళనంలో మెరిసిన జాకీర్ హుసేన్ తబలా:

1970లో అమెరికా పర్యటించి ఏడాదికి 150కి పైగా సంగీత ప్రదర్శనలు ఇస్తూ, వివిధ రకాల సంగీత విద్వాంసులతో కలిసి అబ్బురపరిచే తబలా సంగీత విన్యాసాలను, అనేక రకాల స్టైల్స్‌ను, జాజ్, వరల్డ్ మ్యూజిక్‌లను మేళవించి సంగీతాభిమానుల మనసులు దోచుకున్నారు. 1991లో డ్రమ్మర్ మైఖేల్ హార్ట్‌తో కలిసి ప్లానెట్ డ్రమ్ ఆల్బమ్ తీసి "గ్రామీ అవార్డు"తో పాటు అనేక ఇతర అవార్డులు పొందారు. 1996 అట్లాంటా ఓలంపిక్స్ ప్రారంభోత్సవ వేడుకల్లో తన తబలా సంగీత కళలో చూపరుల మన్ననలు పొందారు. ఆరు దశాబ్దాలకు పైగా తబలా సంగీతానికి పట్టాభిషేకం చేసిన జాకీర్ హుసేన్ మన భరతమాత ముద్దు బిడ్డ కావడం మన అదృష్టం.

### ఉస్తాద్ జాకీర్ హుసేన్‌ను వరించిన పురస్కారాల పంట:

ఉస్తాద్ జాకీర్ హుసేన్ సంగీత కృషి, ప్రతిభను గుర్తించిన భారత ప్రభుత్వం 1988లో 'పద్మశ్రీ', 2002లో 'పద్మ భూషన్', 2023లో 'పద్మ విభూషన్' పురస్కారాలు పొందారు. 1999లో 'యూఎస్ నేషనల్ హెరిటేజ్ ఫెల్లోషిప్' పొందారు. 2024లో నిర్వహించిన 66వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవంలో 5 కెటగిరీల్లో ప్రపంచ ప్రఖ్యాత 'గ్రామీ మ్యూజిక్ అవార్డులు' స్వీకరించిన తొలి భారతీయ సంగీత విద్వాంసుడిగా పేరొందారు. పలు ప్రపంచ ప్రఖ్యాత సమకాలీన సంగీత విద్యాంసులతో కలిసి సంగీత సృజనకు ఊపిరి పోశారు. 2006లో మధ్యప్రదేశ్ ప్రభుత్వ "కాళిదాసు సమ్మాన్", 1990లో 'భారత సంగీత నాటక అకాడమీ అవార్డు', 2018లో 'రత్న సదస్య' పురస్కారం, 2019లో 'సంగీత నాటక అకాడమీ ఫెల్లో'గా గుర్తింపు పొందారు. అనేక సినిమాలకు తన సంగీత సహకారం అందిస్తూనే, 2015లో 'సింఫొనీ ఆర్కెస్ట్రా ఆఫ్ ఇండియా'తో మరిచిపోలేని సంగీత నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పలు అమెరికన్ యూనివర్సిటీల్లో సంగీత పాఠ్యాంశాలు బోధిస్తూ, రేపటి తరానికి సంగీత సామర్థ్యాలను అవగాహన పరిచారు. 2017లో ఎస్‌ఎఫ్‌జజ్ వేదికలో 'జీవన సాఫల్య పురస్కారం', 2022లో ప్రఖ్యాత 'క్యోటో ప్రైజ్'ను స్వీకరించారు. 2016లో నాటి అమెరికా అధ్యక్షుడు బారక్ ఒబామా పిలుపుతో వైట్ హౌజ్‌లో తన ప్రతిభను ప్రదర్శించారు.

అసంఖ్యాక మ్యూజిక్ అల్బమ్స్ సృష్టికర్తగా పేరు తెచ్చుకున్న జాకీర్ హుసేన్ జీవిత విశేషాలను పొందుపరుస్తూ "జకీర్ హుసేన్ : ఏ లైఫ్‌ఇన్ మ్యూజిక్" అనే పుస్తకాన్ని నసీర్ మున్నీ కబీర్ అనబడే రచయిత రచించారు. ముంబాయి యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన జాకీర్ హుసేన్ సంగీత జీవితం నేటి సంగీతాభిమానులు, యువ సంగీత కళాకారులకు దారి దీపం కావాలని కోరుకుందాం, ఉస్తాద్ తబలా వాయిద్య కళను సాధన చేసి శ్రోతలకు వీణలు విందు చేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# పావురాలతో మనుషులకు ప్రమాదమా?

**పావురాలతో మనుషులకు ప్రమాదమా? నగర వాతవరణంలో పక్షుల మనగడ కష్టమవుతోంది. ఇప్పటికే అనేక రకాల పక్షులు నగరాల్లో కనుమరుగయ్యాయి. అయితే పావురాలకు మాత్రం ఇది వర్తించదు. పల్లె ప్రాంతాల్లో కన్నా, నగరా ల్లోనే మనం పావురాను ఎక్కువగా చూస్తాం. సిటీస్‌లో వాటికి నీరు, ఆహారం అందుబాటులో ఉంటాయి. వాటిని చంపితినే జంతువులు దాదాపు ఉండవు. ఉన్నా, చాలా తక్కువ. వీటికి తోడు ఎత్తయిన బిల్డింగులు, కిటికీలు, పైకప్పులు, వంతెనలు, ఫ్లైఓవర్లు, గోదాములు..ఇలా ఒకటేంటి, అవి నివసించడానికి ఎన్నో అనువైన ప్రదేశాలున్నాయి.**



మెట్రో సిటీస్‌లో వీటి సంఖ్య పెరగటం మనుషులకు ప్రమాదంగా పరిణమిస్తోంది. పావురాల వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను పరిగణనలోకి తీసుకున్న పుణె మున్సిపల్ కార్పొరేషన్, వాటిని పోషించే వారిపై చర్యలు ప్రారంభించింది. పావురాల రెట్టలు, ఈకలు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. వీటితోపాటు చర్మ సమస్యలు, అలర్జీలు, సైనసైటిస్ ప్రమాదం పెరుగుతుంది. కానీ, ఏదైనా ఒక జీవి జనాభా విపరీతంగా పెరిగితే అది పర్యావరణంపైనా ప్రభావం చూపుతుంది. పావురాల సంఖ్య పెరగడం పర్యావరణంలో అసమతుల్యతకు సంకేతం. పావురాలు స్థానిక జాతులే. ఇళ్లలో పెంచుకోవడానికి పావురాలను మనుషులు అడవుల నుంచి గ్రామాలు, పట్టణాలకు తీసుకొచ్చారు. అంతకు ముందు అవి కొండా కోనల్లో తిరుగుతూ, పెద్ద పెద్ద బండరాళ్ల మధ్య గూళ్లు పెట్టుకుని జీవించేవి. చిన్న చిన్న పురుగులు, పండ్లు తిని బతికేవి. వీటి రెట్టల ద్వారా పండ్ల విత్తనాలు అడవి అంతటా వ్యాపించేవి. కానీ, ఇప్పుడు పక్షులకు అడవులలో తిండి సరిగా దొరకడం లేదు. పావురాలను డేగలు, గద్దలు వేటాడి చంపి తింటుంటాయి. తోడేళ్లు, నక్కలకు కూడా ఇవి చాలా ఇష్టమైన ఆహారం. తరచూ మనుషులు కూడా వీటిని వేటాడుతుంటారు. ఇంతకు ముందు ఈ పక్షులు అడవుల్లో చాలా ఎక్కువగా ఉండేవి. ఇప్పుడు చాలా తగ్గాయి. నగరాల్లో వీటికి శత్రువులు పెద్దగా లేకపోవడం, రక్షణ ఎక్కువగా ఉండటం వాటి సంఖ్య పెరగడానికి కారణమైంది. పైగా ప్రజలు వాటికి తిండిగింజలు వేస్తూ వేటాడే శ్రమను తగ్గిస్తున్నారు. దీంతో సహజంగానే సంతానోత్పత్తి సులభమవుతోంది. పౌల్ట్రీలలో కోళ్లు పెరిగినట్లే, ఇక్కడ పావురాలు కూడా పెరుగుతున్నాయి. నగరాలు పెద్ద పౌల్ట్రీఫ్రామ్‌గా మారాయి. పావురాల సంఖ్య పెరిగేకొద్దీ ప్రకృతిలోని ఇతర జీవులపై దాని ప్రభావం పడుతుంది. ఇవి తమకంటే చిన్నసైజులో ఉండే పిచ్చుకల్లాంటి వాటిని వేధిస్తుంటాయి. అవి కట్టుకున్న గూళ్లను ఆక్రమిస్తుంటాయి. వాటి ఆహారాన్ని తినేస్తాయి. దీనివల్ల ఆహారపు కొరతతో చిన్నపక్షులు నశిస్తుంటాయి. ఒక్క పావురానిదే కాదు, ఏ పక్షి మల మూత్రాలైనా మన చుట్టూ ఎక్కువగా ఉంటే, అవి మనిషి ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఇక, పర్యావరణంలో పావురాలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అవి పెద్ద సంఖ్యలో పెరగడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బ తింటుందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ఏ ప్రదేశంలో ఎన్ని పక్షులు నివసించాలి అన్నదానిపై ఒక నిర్దిష్ట పరిమితి ఉంది. ఒక రకం జీవరాశి అధికంగా పెరిగితే, దానివల్ల ఇతర జీవులకు లభించే ఆహారం, నివాసం, ఎగిరే స్థలం తగ్గుతాయి. అది వాటి జనాభా మీద ప్రభావం చూపిస్తుంది. పావురాలు అన్ని పరిస్థితులను తట్టుకుంటాయి. కొన్ని ఇతర పక్షుల మాదిరిగా కాకుండా, ఏ సమయంలోనైనా గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేయగలవు. నివాసానికి అనుకూల స్థలం, పుష్కలంగా ఆహారం, వేటాడే జంతువులు లేకపోవడంలాంటివి పావురాలు విపరీతంగా పెరగడానికి కారణమవుతున్నాయి. ఇప్పుడు నగరాలలో చాలా ప్రాంతాలను పావురాలు ఆక్రమించినట్లు కనిపిస్తుంది. వీటి కారణంగానే కాకులు, పిచ్చుకల్లాంటి కొన్ని పక్షులు కనిపించకుండా పోతున్నాయి. అయితే పావురాల సంఖ్య పెరగడం వల్లే ఇతర పక్షుల తగ్గిపోతున్నాయని చెప్పడం పూర్తిగా నిజం కాకపోవచ్చు. పట్టణీకరణతోపాటు, మరికొన్ని ఇతర కారణాల వల్ల కూడా ఇలాంటి పక్షులు కనుమరుగవుతున్నాయి. ఈ రెండిరటిలో ఏది ఎంత వరకు కారణమన్నదాన్ని పరిశోధించాల్సి ఉంది.

# కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీలో ప్రివిలేజ్

## అప్పులపై తప్పుడ నివేదిక వెల్లడిరచారని ఆరోపణ

హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. రాష్ట్ర అప్పులపై శాసన సభను, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్‌బీఐ తన నివేదికలో స్పష్టం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్ల అప్పులు ఉన్నాయంటూ తప్పుదోవ పట్టిస్తున్నాయని చెప్పారు. అందుకే సభా హక్కుల నోటీసు ఇస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అప్పులపై ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని ఇటీవల "హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరిట రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదిక నిరూపించిందని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. 2014–15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89,673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడిరచిందని తెలిపారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించారని తెలిపారు. భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షం తరపున ఆర్థిక మంత్రిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నామని తమ పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరించారు.

# పోలవరం ఎపికి గేమ్ ఛేంజర్

- నదుల అనుసంధానంతో నీటి సమస్యకు చెక్
- రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్ట్ సర్వనాశనం
- పోలవరంపై అధికారులతో సమీక్ష.. సందర్శన
- పోలవరం, అమరావతి రెండు కళ్లు
- సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**ఏలూరు :** ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత పోలవరం, అమరావతి రెండు కళ్లు అని.. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సీఎం అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రివర్స్ టెండరింగ్ పేరుతో అప్పటి కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చి బయటకు పంపేశారని.. అప్పటి కాంట్రాక్టర్‌ను మార్చి రాటిఫికేషన్‌కు పంపించారు దుర్మార్గులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి అవినీతి, కుట్ర, అనుభవరాహిత్యం వలన అంతా నాశనం చేశారన్నారు. దీంతో ఐదేళ్ల పోలవరం వెనకబడిందన్నారు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి లైఫ్ లైన్ అవుతుందన్నారు. గొల్లపల్లి, బనకచర్లకు మూడు దశల్లో అనుసంధానం చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా పోలవరం నిర్మాణ పనులపై అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరంకు పనులకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు అధికారులు వెల్లడించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు నీటి సమస్య లేకుండా చేయొచ్చని ఆయన అన్నారు. పోలవరం ఎంతో ప్రాముఖ్యత ఉన్న ప్రాజెక్టు.. 2014-19 మధ్య రేయింబవళ్ళు పని చేశామని ఆయన అన్నారు. టీడీపీ హయాంలో 72శాతం పనులు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. 2019లో ప్రభుత్వం మారిన వెంటనే కాంట్రాక్టర్లను మార్చారని, రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టు ను నాశనం చేసారన్నారు. కుట్ర, కుతంత్రాలు, రాజకీయాలతో ప్రాజెక్టు సర్వ నాశనం చేసారని, 2020తర్వాత వచ్చిన వరదలతో గ్యాప్ 1 లో రెండు వందల మీటర్ల మేర అగాధాలు ఏర్పడ్డాయని, వైబ్రో కాంపాక్షన్ ద్వారా ఇసుకతో ఆగాధాలు పూడ్చి పనులు చేయాలన్నారు. ప్రాజెక్టు నిర్లక్ష్యం చేయడం వల్ల2,400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని, ఖీఓఅ, ఒఓఅ కెనాల్ పనులు పూర్తి చేయాల్సి ఉందని, పోలవరం 2026అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నామన్నారు సీఎం చంద్రబాబు. ఎప్పుడెప్పుడు ఏ పని చేయాలనే విషయంలో అధికారులు పూర్తి క్లారిటీతో ఉండాలి..ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యేదని, పట్టిసీమ లేకుండా ఉంటే కృష్ణ డెల్టా ఎడారిగా మారేదన్నారు. ఒక వ్యక్తి అలసత్వానికి పోలవరం ఒక నిదర్శనమని, నాశనం అయినా ప్రాజెక్టును గాడిలో పెట్టడమే కాకుండా పూర్తి చేయడం లక్ష్యమన్నారు సీఎం చంద్రబాబు. తెలిసి చేసినా , తెలియక చేసినా తప్పు తప్పే అని చంద్రబాబు అన్నారు.ఉత్తరాంధ్ర సుజ ల ప్రవంతి కూడా రాష్ట్రానికికి నీటి సమస్య ఉండదని తెలిపారు. చైనాలో ఉండే త్రీ జాగాడ్జెస్ డ్యాం కంటే పోలవరం ఎత్తయిన ప్రాజెక్టు అని చెప్పుకొచ్చారు. 2014లో తెలంగాణాలోని ఏడు మండలాలు ఇస్తేనే ప్రమాణం చేస్తానంటే, కేంద్రం ఆ మండ లాలను విలీనం చేశారని తెలిపారు. అప్పట్లో డయాఫ్రం వాల్‌ను 460 కోట్లతో బావర్ సంస్థ నిర్మించిందని.. మొత్తం మీద 72 శాతం పనులు చేశామన్నారు. 30 సార్లు పోలవరం వచ్చానని.. అలాగే 80 సార్లు వర్చువల్‌గా రివ్యూ చేసినట్లు తెలి పారు. అటువంటి ప్రాజెక్టును వైసీపీ సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. 2020లో కాపర్ డ్యాం గ్యాప్‌ను కట్టకపో వడంతో వరద వలన డయాఫ్రం వాల్ దెబ్బతిందని.. ఇప్పుడు డీ వాల్ కట్టాలంటే రూ.2400 కోట్లు అదనంగా అవుతుం దన్నారు. రూ.440 కోట్లు అప్పటి డి వాల్‌కు అయ్యిందని.. కేంద్రం పోలవరంకు ఇచ్చిన నిధులను మళ్ళించారన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి సివిల్ వర్క్స్ 71.3 శాతం తాము చేస్తే, వారు కేవలం 3.5 శాతం మాత్రమే చేశారని వెల్లడించారు. రూ.12,150 కోట్లను మొదటిదశ గా కేంద్రం మంజూరు చేసిందని.. రూ.2150 కోట్లు నిధులను విడుదల చేశారన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని.. పనులను వేగవంతం చేయనున్నామన్నారు. 'వచ్చే ఏడాది జన వరి 2 న డయాఫ్రం వాల్ పనులు ప్రారంభిస్తాం.. 2026 మార్చి నాటికి పూర్తవుతాయని అధుకారులు అంటున్నారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం జరగాలి అని అంటున్నా.. 2027 నాటికి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తా మంటున్నారు. ఇంకా ముందే పూర్తి చేయాలని అధికారులకు చెప్పా. 2026 నాటికి నీటిని నిల్వ చేసే పరిస్థితి రావాలని అంటున్నాను. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్‌ను 2026 నాటికి పూర్తి చేస్తాం. ప్రాజెక్టును 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నదుల అనుసంధానం జరగాల్సి ఉంది. ఇతర రాష్ట్రాలతో కొంత వివాదాలు ఉన్నాయి.. వాటిని పరిష్కా రానికి చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు. 'మంచి చేసే వారితో పాటు చెడు చేసేవారిని గుర్తుంచుకోవాలి. విధ్వం సం చేశారు.. చూస్తుంటే చాలా బాధ అనిపిస్తుంది. 2019 తరు వాత కూడా టీడీపీ అధికారంలో ఉంటే 2021నాటికు ప్రాజెక్టు పూర్తయ్యేది. ఒక వ్యక్తి మూర్ఖత్వానికి, రాక్షసత్వానికి ప్రాజెక్టు బలయ్యింది. నాశనం చేసిన ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను దేవుడు నాకు అప్పగించింది. అయిదేళ్ల కాలంలో ప్రాజెక్టు పనులు చేయ కపోవడం వలన రూ.15 వేల కోట్ల వరకు నష్టం వచ్చి ఉంటుంది. ప్రాజెక్టు పూర్తయితే, ఆ లాభం కూడా వచ్చి ఉండేది. అది కూడా నష్టపోయారు. హైదరాబాద్ ఆదాయం వలన సరాసరి ఆదాయంలో తెలంగాణ దేశంలో మొదట స్థానంలో ఉంది. పోలవరం, అమరావతి రెండు కళ్లను పొడి చేసి, నాశనం చేశారు. ప్రజలు వారికి శిక్ష విధించారు. 11 సీట్లు ఇచ్చారు.. కాని నష్టపోయిన దానిని రికవరీచేయలేం. రాష్ట్రంలో గత ఆరు నెలలుగా బూతులు లేవు. అంతకుముందు ప్రతీ రోజు బూతులు మాట్లాడేవారు. ఇప్పుడు అక్కడక్కడ మాత్రమే వినిపిస్తున్నాయి. వాటిని కట్టడి చేయగలిగాం కానీ, నష్టాన్ని భర్తీ చేయలేక పోతున్నాం. పోలవరం ప్రాజెక్టుకు నేను ఇచ్చిన అన్ని డెడ్ లైన్లను పూర్తిచేశాం. ఒక్కొక్కసారి విధి డెడ్ లైన్‌ను మార్చు తుంది. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్‌ను రెండు దశల్లో పూర్తి చేస్తాం. మొదటి దశలో 41.15మీటర్ల ఎత్తులో ముంపుకు గురయ్యే నిర్వాసితులకు, రెండవ దశలో 45.75మీటర్ల ఎత్తులో ముంపుకు గురయ్యే నిర్వాసితులకు పూర్తి చేస్తాం' అని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరంలో పర్యటన ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు తిరిగి అమరా వతికి బయలుదేరి వెళ్లారు. ఆయనవెంట మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.


**రిలయన్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
RELIANCE Asset Reconstruction
కార్పొరేట్ కార్యాలయం: 11వ అంతస్తు, నార్త్ సైడ్, ఆర్-టెక్ పార్క్, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, గోరేగావ్ (ఈస్ట్), ముంబయి: 400063.

**సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)తో చదువబడు రూల్ 6(2) ను చూడుము)**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)లోని నిబంధనతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా/ కుదవ పెట్టబడిన చర/స్థిరాస్తులను, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి భౌతికముగా స్వాధీనం చేసుకున్నారు.
రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ 29.03.2019 మరియు 29.03.2023 నాటి అసైన్‌మెంట్ ఒప్పందాన్ని అనుసరించి, మీ రుణ ఖాతాల యొక్క ఆర్థిక ఆస్తులు/అప్పులను దాని హక్కు, టైటిల్ మరియు వడ్డీతో పాటు రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (RARC)కి అనుకూలముగా ఉండే సెక్యూరిటీలను కేటాయించింది. RARC 059 (RHDFCL HL) ట్రస్ట్ మరియు RARC 080 (RHDFCL HL) ట్రస్ట్ యొక్క ట్రస్టీ పేర్కొన్న అసైన్‌మెంట్ కారణంగా, మేము మీ సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మారాము మరియు మొత్తం ఒప్పంద బకాయిలను తిరిగి పొందేందుకు చట్టబద్ధంగా అర్హత కలిగి ఉన్నాము.
కాబట్టి, రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, దిగువ తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి RARC 059 (RHDFCL HL) ట్రస్ట్ మరియు RARC 080 (RHDFCL HL) ట్రస్ట్ యొక్క ట్రస్టీగా రిలయన్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ వారికి రావల్సిన సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం + తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో రాబట్టుకొనుటకు దిగువ పేర్కొన్న తనఖా పెట్టబడిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో "అక్కడ అలాగే" మరియు అక్కడ ఏమున్నదో అదే & అక్కడ ఏది ఉంటే అదే ప్రాతిపదిన **22.01.2025**న ఇ-వేలం ద్వారా దిగువ సంతకందారు ద్వారా విక్రయించబడుతుందని మీకు 15 రోజుల నోటీసును అందజేస్తున్నారు. రిజర్వ్ ధర మరియు బయానా క్రింది విధంగా ఉన్నాయి:
తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరణ:

| లాట్ నెం. | రుణగ్రహీత పేరు, ఆస్తి వివరాలు, డిమాండ్ నోటీస్ తేది మరియు స్వాధీనత తేది | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|
| 1. | **RARC 059 (RHDFCL HL) Trust**<br>**వెంకటహరచంద్రరవి కుమార్ చౌదరి అరికట్ల తండ్రి రామానాయుడు** మరియు సునీల అరికట్ల ఇరువురి నివాసం: నెం. 4-4-81/ఎ, చంద్రమౌళినగర్ ఫస్ట్ లైన్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్- 522006, మరియు: ఇంటి నం.5-25-17, ఫ్లాట్ నెం. 4, మూడవ అంతస్తు, గండికోట అపార్ట్‌మెంట్స్, వార్డ్ నం.5, బ్లాక్-25, గుంటూరు గ్రామం, సర్వే నెం.610 & 611, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006.<br>**ఆస్తి:** ఆంధ్రప్రదేశ్ 522006, గుంటూరు, సర్వే నెం. 610 & 611, గుంటూరు గ్రామం, బ్లాక్ 25, వార్డు నెంబర్ 5, గండికోట అపార్ట్మెంట్స్ గా పిలవబడే అపార్ట్మెంటులోని 4 అంతస్తులో ఫ్లాట్ నెం. 4, ఇంటి నెం. 5-25-17 యావదాస్తి (విస్తీర్ణం సుమారు 25 చదరపు గజాలు). సరిహద్దులు: తూర్పు: ఓపెన్ ఏరియా, పడమర: ఓపెన్ ఏరియా, ఉత్తరం: కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ ఏరియా.<br>**డిమాండ్ నోటీసు:** 13.06.2018 నాటికి రూ. 42,65,268.57/- (రూపాయలు నలభై రెండు లక్షల అరవై ఐదు వేల రెండు వందల అరవై ఎనిమిది మరియు పైసలు యాభై ఏడు మాత్రమే) + భవిష్యత్తు వడ్డీ & ఖర్చులు.<br>**నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనత తేదీ:** 19.11.2024 | రూ. 43,00,000/- | రూ. 4,30,000/- |
| 1. | **RARC 080 (RHDFCL HL) Trust**<br>**కోటేశ్వరరావు మోర్ల తండ్రి ఎం.వసంతరావు** నివాసం: ఆర్ఎస్ నం.42/10, డిఎన్‌డి. 7-78, భట్టిప్రోలు గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522256 మరియు: హైటెక్ రెస్టారెంట్ వద్ద 2/100, వవ్వేరు, బాపట్ల మెయిన్ రోడ్, భట్టిప్రోలు గుంటూరు, ఆంధ్రా ప్రదేశ్- 522256 మరియు రజనీ మోర్ల నివాసం: ఆర్ఎస్ నెం.42/10, డిఎన్‌డి. 7-78, భట్టిప్రోలు గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256.<br>**ఆస్తి:** ఆంధ్రప్రదేశ్- 522256, గుంటూరు జిల్లా, భట్టిప్రోలు గ్రామం వద్ద ఉన్న సర్వే నం. 424/10, డోర్ నెం. 7-78 లో 129 చ.గ.లు లేదా 160.53 చ.మీ.ల విస్తీర్ణం గల ఆస్తి యావత్తు. సరిహద్దులు- తూర్పు: పంచాయతీ బజార్, పడమర: మారుటోరు రామారావు స్థలం, ఉత్తరం: వస్వియా ఆర్యవైశ్య కళామండపం స్థలం, దక్షిణం: నల్లపాటి శ్రీమన్నారాయణ స్థలం.<br>**డిమాండ్ నోటీసు:** 22.12.2021 నాటికి రూ.16,95,519.31/- (రూపాయిలు పదహారు లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల పంతొమ్మిది మరియు పైసలు ముప్పై ఒకటి మాత్రమే) + భవిష్యత్తు వడ్డీ & ఖర్చులు.<br>**నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనత తేదీ:** 20.11.2024 | రూ. 24,84,845/- | రూ. 2,48,484/- |

**వేలం వివరాలు:**
**ఆస్తి తనిఖీ : 20.01.2025న ఉ.11.00 గం.ల నుండి మ. 02.00 గం.ల వరకు.**
**బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ : 21.01.2025న సాయంత్రం 5.00 గంటల వరకు**
**ఇ-వేలం తేదీ : 22.01.2025న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల మధ్య ప్రతి 5 నిమిషాల పొడిగింపుతో**

అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1. ఆస్తి రిజర్వ్ ధర కంటే తక్కువగా విక్రయించబడదు మరియు అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్‌గా RARC ద్వారా నిర్ధారణకు లోబడి ఉంటుంది. 2. ఇ-వేలం ప్లాట్ నెం 68 గుర్గావ్ హర్యానా పిన్ కోడ్ 122003 వద్ద మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. 3. ఈ-వేలంలో పాల్గొనే ముందు, కాబోయే బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ ఐడిని కలిగి ఉండాలి మరియు www.bankeauctions.com పోర్టల్‌లో వారి పేర్లను నమోదు చేసుకోవాలి మరియు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి వారి యూజర్ ఐడిని మరియు పాస్‌వర్డ్‌ను పొంది ఉండాలి. 4. కాబోయే బిడ్డర్లు **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఇ-వేలము పై ఆన్‌లైన్ ట్రెయినింగ్‌ను వినియోగించుకోవచ్చును. (సంప్రదింపు వ్యక్తి: ధరణి కృష్ణ మొబైల్ నెం. +91 9948182222, Delhi@c1india.com or Support@bankeauctions.com (హెల్ప్‌లైన్ నంబర్ 7291981124,25,26).** 5. RARC 059 (RHDFCL HL) ట్రస్ట్ కొరకు ఆస్తి బయానాను కరెంట్ అకౌంట్ నం. 6742557088 బ్యాంక్ పేరు: ఇండియన్ బ్యాంక్, బ్రాంచ్: శాంటాక్రూజ్ వెస్ట్ బ్రాంచ్ ముంబయి, 400054, లబ్ధిదారుని పేరు: RARC 059 (RHDFCL HL) ట్రస్ట్, IFSC Code: IDIB000S010 కు RTGS/NEFT/ఫండ్ బదిలీ ద్వారా డిపాజిట్ చేయవలెను. 6. RARC 080 (RHDFCL HL) ట్రస్ట్ కొరకు ఆస్తి బయానాను కరెంట్ అకౌంట్ నం. 122505002146 బ్యాంక్ పేరు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: వీర దేశాయి బ్రాంచ్, ముంబయి, 400058, లబ్ధిదారుని పేరు: RARC 080 (RHDFCL HL) ట్రస్ట్, IFSC Code: ICIC0001225 కు RTGS/NEFT/ఫండ్ బదిలీ ద్వారా డిపాజిట్ చేయవలెను. బయానా నిమిత్తం చెక్‌లు/డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరించబడవు. 7. రిజర్వ్ ధర మరియు/లేదా బయానా లేని బిడ్‌లు ఆమోదించబడవు. బిడ్డర్లు వారి తదుపరి బిడ్ మొత్తాన్ని లాట్ ప్రకారం రూ. 5000 గుణాంకాలలో మెరుగుపరుచుకోవచ్చును. 8. విజయవంతమైన బిడ్డరు ప్రకటించిన వెంటనే అమ్మకపు ధర (బయానాతో సహా) 15 రోజులలోపు బిడ్ మొత్తం/విక్రయ ధరలో 25%ను విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేయవలెను. విజయవంతమైన బిడ్డర్ యొక్క ప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా బిడ్ మొత్తం/అమ్మకంపు ధరలోని మిగిలిన 75% ను విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేయవలెను. 9. పైన పేర్కొన్న విధంగా విక్రయ ధరను డిపాజిట్ చేయడంలో విజయవంతమైన బిడ్డర్ విఫలమైతే, బయానాతో సహా అన్ని డిపాజిట్లు జప్తు చేయబడతాయి. 10. ఏడు రోజులలోపు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియ ముగిసిన తర్వాత, విజయవంతం కాని బిడ్డర్ల బయానా మొత్తం వడ్డీ లేకుండా తిరిగి ఇవ్వబడుతుంది. 11. అధీకృత అధికారి ఇచ్చిన వివరాలు అతని జ్ఞానం, నమ్మకం మరియు రికార్డుల మేరకు పేర్కొనబడ్డాయి. అధీకృత అధికారి ఏదైనా పొరపాటు, తప్పు ప్రకటన లేదా విస్మరణ మొదలైన వాటికి బాధ్యత వహించరు. 12. ఎటువంటి కారణములు తెలుపకనే లేదా ముందస్తు నోటీస్ లేకుండా అమ్మకం యొక్క నియమ నిబంధనలలో ఏదేని మార్పు లేదా అమ్మకమును నిలిపివేయుట/వాయిదావేయుట/రద్దు చేయుట/ లేదా ఏదేని బిడ్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించడానికి దిగువ సంతకందారు అయిన అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు మరియు విచక్షణ ఉంటుంది. 13. బిడ్డర్లు ఆస్తి పై ఛార్జీలు/తాకట్టు రుణభారాలు/చట్టబద్ధమైన బకాయిలకు సంబంధించి వివేకవంతమైన విచారణలు చేయాలి మరియు వారి బిడ్ దాఖలుకు పూర్వమే ఆస్తి యొక్క టైటిల్, విస్తీర్ణము, నాణ్యత గురించి వారంతటవారే తృప్తి చెందవలెను. ఆన్‌లైన్ బిడ్‌ను దాఖలు చేసిన తర్వాత ఆస్తి పై చార్జీలు, తాకట్టు రుణభారాలు మరియు ఏదైనా ఇతర విషయాలకు సంబంధించి ఎలాంటి క్లెయిమ్ చేయరాదు. 14. అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం, ఈ నోటీసు తేదీ నాటికి ఆస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారాలు గురించి దిగువ సంతకందారు వద్ద ఎటువంటి సమాచారం లేదు. 15. ఆస్తి యొక్క అమ్మకము పై స్టాంప్ డ్యూటీ/రిజిస్ట్రేషన్ రుసుములతో సహా చట్టబద్ధం లేదా చట్టయేతర ఆస్తిపై ఏదైనా వైఫల్యాలు, బకాయిలు, పన్నులు, VAT, TDS, GST ఛార్జీలను కొనుగోలుదారు మాత్రమే భరించాలి. **ఏదైనా ఇతర సమాచారం కోసం, 18001039711/18602664111/18003099711పై సంప్రదించవచ్చును.**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2), 8(6) & 9(1) ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల నోటీసు**
రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఇ-వేలానికి ముందు ఇప్పటి వరకు అయిన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడతారు, విఫలమైనచో పైన పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి యొక్క ఈ-వేలం నిర్వహించబడుతుంది మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే వడ్డీ/వ్యయాలతో రాబట్టుకోబడును. వేలం కొరకు నిర్ణయించిన తేదీలో వేలం అమ్మకంలో బిడ్ అందుకోని పక్షంలో, ఏదైనా కాబోరు కొనుగోలుదారుకు పైన నిర్ణయించిన రిజర్వ్ ధరపై లేదా అంతకంటే ఎక్కువ ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఈ ఆస్తిని విక్రయించడానికి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు స్వేచ్ఛ ఉంటుంది. ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోగా తనఖా పెట్టిన ఆస్తి స్వాధీనత సమయంలో తయారు చేయబడిన పంచనామా/ఇన్వెంటరీ రిపోర్ట్ ప్రకారం తిరిగి స్వాధీనము చేసుకున్న ఆస్తిలో ఏదైనా వస్తువులు ఉన్నచో అన్ని గృహోపకరణాలను/వ్యక్తిగత వస్తువులను తీసివేయుట/తొలగించవల్సిందిగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు కోరబడుతున్నారు. ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు గృహోపకరణాలు/వ్యక్తిగత వస్తువులను బదిలీ చేయడంలో విఫలమైతే, రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల బాధ్యతలు & నష్టపూచీ పై కంపెనీ వాటిని "ఎక్కడ ఎలా ఉందో "అక్కడ అలాగే" మరియు అక్కడ ఏమున్నదో అదే & అక్కడ ఏది ఉంటే అదే దానిపై తీసివేయడానికి/బదిలీ చేయడానికి/ తొలగించడానికి ముందుకు సాగెదరు. ఇందుకు సంబంధించి ఏదేని పార్టీచే లేవనెత్తిన క్లెయిమ్‌కు కంపెనీ బాధ్యత వహించదు.
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్,
తేదీ: 17-12-2024

అధీకృత అధికారి
రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

గమనిక: SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఏదైనా డిమాండ్ నోటీసు జారీ చేసిన తర్వాత చెల్లించిన మొత్తం ఏదైనా ఉంటే విడిపించుకొను/సెటిల్‌మెంట్ సమయంలో చెల్లించాల్సిన బకాయిలను నిర్ధారించడం కొరకు లెక్కించబడును.


## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ



**హైదరాబాద్:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగ తనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగులు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించారు. ఈ ఘటనపై విచార చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పేర్ని నాని సతీమణి ముందస్తు బెయిల్

### విచారణ 19కి వాయిదా వేసిన కోర్టు



**విజయవాడ:** వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ ఈనెల 19కి వాయిదా పడింది. 185 టన్నుల రేషన్ బియ్యాన్ని మాయం చేశారనే అభియోగాలపై పేర్ని నాని సతీమణి జయసుధపై మచిలీపట్నం తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలం టూ ఆమె గత శుక్రవారం జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌ను తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టుకు జిల్లా జడ్జి బదిలీ చేశారు. కాగా, నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం పోలీసుల నుంచి సీడీ ఫైల్ రాకపోవటంతో విచారణను ఈనె 19కి వాయిదా వేసింది. అయితే గత వారం రోజులుగా పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఆయన కుటుంబ సభ్యుల కోసం బందరు పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నాని సన్నిహితుల కాల్ డేటాను సైతం పోలీసులు పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

## కొడాలి, వల్లభనేనిల ఆచూకీ చెబితే బహుమానం

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న

**విజయవాడ:**కనిపించకుండా పోయిన వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీల ఆచూకీ తెలిపితే రూ.1,116 బహుమతిగా ఇస్తానని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటివరకూ రెచ్చిపోయిన వారిద్దరూ సైలెంట్ అయిపోయారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ విధానాలు, పోకడలు నచ్చకే ఆ పార్టీని అనేక మంది నేతలు వీడుతున్నట్లు చెప్పారు. మరికొన్ని రోజుల్లో వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని బుద్దా వెంకన్న జోస్యం చెప్పారు.ఆంధప్రదేశ్ అసెంబ్లీకి హాజరుకాని 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రతినెలా వారు రూ.1.75 లక్షల జీతం తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత జీతం తీసుకుంటున్నా వారు ప్రజల గురించి ఏ ఒక్కరోజూ మాట్లాడలేదన్నారు. అసెంబ్లీకి హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలను మేకలుగా పరిగణిస్తామని, వైసీపీలో 11మేకలు ఉన్నాయని, అవి ప్రజాధనాన్ని శుభ్రంగా మేస్తున్నాయని బుద్దా ఎద్దేవా చేశారు. వాటిలో పెద్ద మేక ఎప్పుడు ఏం మాట్లాడుతుందో తెలియదని, గతంలో సీఎంగా పనిచేసిన ఆ వ్యక్తికి ప్రజలు తగిన బుద్ధి చెప్పటంతో బెంగళూరుకు పారిపోయాడని ఆయన విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరు రాకుండా ఎన్నుకున్న ప్రజలను అవమానిస్తున్నారని బుద్దా వెంకన్న మండిపడ్డారు.

## నేడు ఎయిమ్స్ స్నాతకోత్సవం

### ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి ముర్ము



**విజయవాడ:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళ వారం ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం రాష్ట్రానికి రానున్న రాష్ట్రపతి అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌కు బయలుదేరతారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, ఉదయం 8.35 గంటలకు రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి విజయవాడకు బయలు దేరతారు. ఉదయం 11.30 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం 12.05 గంటలకు మంగళగిరి ఎయిమ్స్‌లో స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరువుతారు. ఇందులో భాగంగా 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు, నలుగురు విద్యార్థులకు బంగారు పతకాల బహూకరిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎయిమ్స్ మంగళగిరి పరిసరాల చుట్టూ పోలీసు పహారా ఏర్పాటు చేశారు.

## ఎలాంటి విపత్తులైనా ఎదుర్కొంటాం : హోంమంత్రి

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటువంటి ప్రకృతి విపత్తులు సంభవించినా ఎదుర్కొనేందుకు పూర్తిగా సన్నద్ధం అవుతున్నట్లు ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు. విజయవాడను బుడమేరు వరదలు ముంచెత్తినపుడు ఎన్ఐడీఎమ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలు ద్వారా సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని ఆమె చెప్పారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరు లోని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సౌత్ క్యాంపస్‌ను హోంమంత్రి అనిత సందర్శించారు. రాష్ట్రంలో విపత్తు రిస్క్ తగ్గింపుపై మూడ్రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై వివిధ శాఖల అధికారులకు మూడ్రోజులపాటు అవగాహన కల్పించనున్నారు. బుడమేరు వరదలు, హుద్ హుద్ తుపాను, ఇతర విపత్తులను సీఎం చంద్రబాబు సారథ్యంలో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని హోంమంత్రి అనిత చెప్పారు. సముద్రంలో వేటగాళ్లను అప్రమత్తం చేసే సాంకేతిక పరికరాలను గత వైసీపీ ప్రభుత్వం మూలన పడేసిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల భేటీ




**అమరావతి:** ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మధ్య ఆసక్తికర భేటీ జరిగింది. ఏపీ సచివాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం దాదాపు అరగంట పాటు సమావేశం అయ్యారు. ఇద్దరూ కలిసి ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సహకార సంఘాల ఎన్నికల్లో ఇదే విధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు నామినేటెడ్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి జనసేన తరఫున మూడో జాబితాను చంద్రబాబుకు డిప్యూటీ సీఎం అందించినట్లు తెలుస్తోంది. ఇద్దరూ అరగంటపాటు కీలక అంశాలపై చర్చించిన అనంతరం సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లిపోయారు. ఈ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు నేతృత్వంలో 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం ప్రారంభమైంది. సమావేశానికి మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. అయితే జనసేన నేత కొణిదెల నాగబాబును ఏపీ క్యాబినెట్‌లోకి తీసుకోవడంపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. మంత్రిగా నాగబాబు ప్రమాణ స్వీకారం ముహూర్తంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఇప్పటికే పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు సీఎం చంద్రబాబు ఏపీ క్యాబినెట్‌లో బెర్తు కన్ఫార్మ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే మంత్రివర్గంలోకి ఎప్పుడు తీసుకోవాలనే అంశంపై తాజాగా ఇద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీగా ఎన్నిక అయ్యాక మంత్రివర్గంలోకి తీసుకుంటారా లేక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎమ్మెల్సీ పదవి ఇస్తారా అనే అంశంపై ప్రధానంగా చర్చ సాగినట్లు తెలుస్తోంది.

# ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

### భోగి వరకు ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు

**తిరుమల:** ఆలయాల్లో ధనుర్మాసం ప్రారంబం అయ్యింది. ప్రతిరోజూ వైష్ణవాలయాల్లో గోదాదేవి పాశురాలు పఠిస్తారు. వణికిస్తున్న చలిలో ప్రజలంతా ఉదయాన్నే లేచి తలస్నానమాచరించి ధనుర్మాస పూజలు ప్రారంభించారు. వైష్ణవాలయాల్లో పాశురాలు జపించి గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాసం భోగి పండగ వరకు ఉంటుంది. రోజూ గోదాదేవికి భక్తులు పూజలు చేస్తారు. ఆఖరి రోజున అంటే భోగి పండగ నాడు గోదాశ్రీరంగనాథుల కల్యాణం నిర్వహించి పూజను ముగిస్తారు. మధ్యలో వచ్చే ముక్కోటి ఏకాదశి నాడు ఉపవాస దీక్షలు చేస్తారు. అది ఈసారి డిసెంబర్ 26న వచ్చింది.సంక్రాంతి వేడుకలు ప్రారంభానికి సూచికగా ధనుర్మాసనం ప్రారంభం రోజునే నెల గంట మోగుతుంది. ఇవాళ్టి నుంచే గ్రామాల్లో హరిదాసుల కీర్తనలు వినిపిస్తాయి. డూడూ బసవన్న విన్యాసాలు కనిపిస్తాయి. ఇంటి ముంగిట రంగవల్లులు దర్శనమిస్తాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే వరకు కాలాన్ని ధనుర్మాసంగా చెబుతారు. ఈ టైంలో సూర్యుడు ధనుస్సులోకి ప్రవేశిస్తాడు దాన్ని సూచించేలా ఆలయాల్లో గంటను మోగిస్తారు. దీన్నే నెల గంట అంటారు. అప్పటి నుంచి ప్రతి రోజూ వైష్ణవ ఆలయాల్లో వేకువ జామున 4గంటల నుంచి పూజలు చేస్తారు. తిరుమలలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. యాదగిరిగుట్ట ఆలయంలో ఉదయం నుంచి 30 రోజుల పాటు ఉదయం 5 గంటలకు తిరుప్పావై నిర్వహిస్తారు. జనవరి 13న గోదా కళ్యాణం, 14 న ఒడిబియ్యం కార్యక్రమంతో జరగుతుంది. తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏడాది పొడవునా సుప్రభాత సేవను తెల్లవారుజామున సమర్పించినప్పటికీ ఈ నెల రోజుల పాటు మాత్రం సుప్రభాతం కాకుండా తిరుప్పావై పారాయణం చేస్తారు. తనను తాను ద్వాపర యుగానికి చెందిన శ్రీదేవి చిన్న విగ్రహం పక్కనే ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి వక్షస్థలంపై ధనుర్మాసం చివరి వరకు బంగారు చిలుకను అలంకరిస్తారు. తిరుప్పావై పూర్తిగా ఏకాంతంగా పఠిస్తారు. ధనుర్మాస సమయంలో భగవంతుడికి సహస్ర నామార్చన కోసం పవిత్రమైన తులసికి బదులుగా బిల్వ ఆకులను ఉపయోగిస్తారు. పవిత్ర ధనుర్మాసాన్ని జనవరి 13వ తేదీ వరకు తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 232 కేంద్రాల్లో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసింది. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేశారు. భాగవతం దశమ స్కందంలో చెప్పినట్టు 12 మంది ఆళ్వారులలో ఒకరైన శ్రీ గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశం సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని చెబుతారు. ఈ వ్రతం ఎలా చేయాలనే విషయాన్ని శ్రీ గోదాదేవి 30 పాశురాలతో కూడిన తిరుప్పావై దివ్యప్రబంధాన్ని లోకానికి అందించారు. భగవంతునికి సేవ



చేయడమే ఈ తిరుప్పావై సారాంశం. ఈ వ్రతం ఒకరు చేయడం కంటే అందరినీ కలుపుకుని చేస్తే ఫలితం ఉంటుందని పండితులు చెబుతారు . ఈ సంప్రదాయం ప్రకారం దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాల్లో తిరుప్పావై శాత్తు మొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# పులి సంరక్షణ కోసం అన్వేషణ







● పహారా కాస్తున్న అటవీ శాఖ సిబ్బంది
● పులికి నష్టం చేస్తే కఠినచర్యలు : సబ్ డీఎఫ్

**మణుగూరు, డిసెంబర్ 16( నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములుగు జిల్లా సరిహద్దు నున్న రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు తెలుసుకున్న రెండు జిల్లాల అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. సోమవారం మణుగూరు సబ్ డి ఎఫ్ ఓ సయ్యద్ ముక్సుద్ మోహినుద్దీన్ సరిహద్దు ప్రాంతాలు నర్సాపురం కాటాపురం కట్టు వాగు కరకగూడెం చిరుమళ్ళ అటవీ ప్రాంతాల్లో విస్తృతంగా సంచరించారు. చిరు మల్ల రిజర్వ్ అటవీ ప్రాంతంలో వన్య ప్రాణుల సంరక్షణ కోసం సోలార్ విద్యుత్ ఏర్పాటుచేసిన బోరు జలపాతం వద్ద పులి పాద ముద్దులను అన్వేషించారురు. పులి సంచారంతో పెద్ద ఎత్తున ప్రజల్లో భయంనెలకొని ఉండటంతో రెండు జిల్లాల అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగారు. పులిని సంరక్షించేందుకు అవసరమైతే బోనులు ద్వారా బంధించి జూ పార్కు తరలించే ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే రిజర్వ్ ఫారెస్ట్ లో నిషేధిత ప్రాంతాల్లో పులి సంచరించే ప్రదేశాలను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వన్యప్రాణుల వేటగాళ్ళ ఉచ్చు లో పులి చిక్కుకోక ముందే రక్షించే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఎవరైనా పులికి మత్తుపదార్థాలు ఇచ్చి హాని తలపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ ప్రాంతంలో పులి అనేక ప్రాంతాల్లో సంచరిస్తూ చలి నుంచి కాపాడుకునేందుకు వెచ్చటి వాతావరణంలోకి సంచరిస్తున్నట్లు అడివిశాఖ అధికారులు పేర్కొన్నారు. సరి హద్దు నున్న రిజర్వ్ ఫారెస్ట్ లో జనసంచారం పశువులు సంచారాన్ని నిషేధిస్తూ అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పినపాక మండలం జానంపేట ముసలమ్మ గుట్ట రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో పులి సంచరించినట్లు పాదముద్రల ద్వారా సమాచారం రూఢీ అయినట్లు సబ్ డిఎఫ్ఓ తెలిపారు. పుణ్యప్రాణులు త్రాగునీటి కోసం వేసవికాలంలో ఏర్పాటు చేసిన జలపాతాల వద్ద పాదముద్రలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. రాత్రి వేళల్లో కూడా పులి గాండ్రిస్తూ ఉండటాన్ని ఏజెన్సీ ప్రాంతాలవాసులు ఇచ్చిన సమాచారం బట్టి తెలుస్తుంది. ఏజెన్సీ అటవీ ప్రాంతంలో చలి తీవ్రంగా పెరిగిపోయింది. దీంతో వెచ్చటి వాతావరణ కోసం పులి అనేక ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు సమీక్షించిన కార్పొరేటర్



**అల్వాల్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** అల్వాల్ డివిజన్ పరిధిలో మహా బోధి స్కూల్ ఆదర్శనగర్ వరకు జరుగుతున్న ఆర్ యు బి పనులను కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అధికారులతో కలిసి సమీక్షించారు. ముఖ్యంగా ఆర్ సి సి పైపులు బాక్స్ డ్రైన్ పనులు పర్యవేక్షించారు. అధికారులు డి ఈ ప్రశాంతి, ఏఈ అభిషేక్, నాయకులు మల్లేష్ గౌడ్, సాజిత్, అరుణ్, పాల్గొన్నారు.

## స్నేహితుల మధ్య ఘర్షణ

● హత్యకు దారి తీసిన వైనం

**అల్వాల్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఇందిరానగర్ లో పాత గొడవల నేపథ్యంలో స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణ . ఒకరి ప్రాణాలను బలిగొన్న ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న సందీప్ సెంథిల్ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. నిన్న రాత్రి సమయంలో సెంథిల్ ఇంట్లోకి చొరబడిన అతని స్నేహితులు కత్తులతో విచక్షణ రహితంగా పొడిచారని అల్వాల్ సిఐ రాహుల్ తెలిపారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తము గాంధీ ఆసుపత్రి తరలిస్తుండగా సెంథిల్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## మానవసేవే... మాధవసేవ

● ఆర్గనైజేషన్ సీఈవో డాక్టర్ నరేందర్





**ఆళ్లపల్లి, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న వెనుకబడిన గిరిజన విద్యార్థులకు ఐడిఓ ఇండిజస్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సీఈవో డాక్టర్ నరేందర్, డైరెక్టర్ డాక్టర్ కపిల్, ఎంఎంయూ మెడికల్ ఆఫీసర్ బద్దు నాయక్ సంస్థవారు విద్యార్థులు చలికాలం నేపథ్యంలో ఇబ్బందులు పడవద్దని వెనుకబడిన ఆదివాసి విద్యార్థులకు చలి నుండి రక్షణ పొందేందుకు సేవ దృక్పథంతో (దుప్పట్లు) రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, వార్డెన్ రవీందర్, ఉపాధ్యాయులు బాలకృష్ణ, లక్ష్మయ్య, ఆర్గనైజేషన్ సంస్థ సిబ్బంది రామారావు, డాక్టర్ లక్ష్మణ్, లీలా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో అర్బన్ పార్కులు అభివృద్ధికి

# కేంద్ర పర్యాటక బృందం పర్యటన





**మణుగూరు, డిసెంబర్ 16( నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర పర్యటక బృందం సోమవారం విస్తృతంగా పర్యటించింది. పారిశ్రామిక ప్రాంతంగా పేరు ఉన్న మణుగూరు మండలాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన మేరకు కేంద్ర బృందం పర్యటించింది. ఇప్పటివరకు మణుగూరు ప్రాంతానికి అన్నీ వనరులు ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం పాలకుల అడుగు ముందుకు పడలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన దగ్గర నుంచి పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కనపరచడంతో కేంద్ర బృందాలు పర్యటన ముమ్మరంగా కొనసాగుతుంది. మణుగూరు కి తలమానికంగా ఉన్న సింగరేణి కాలరీస్ లో ఓసి టు గని ప్రాంతంలో అర్బన్ పార్కును నిర్మించేందుకు ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. అలాగే మణుగూరు కి తూర్పు దిక్కున ఉన్న చిన్న రావి గూడెం గోదావరి తీరప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ ప్రాంతంలో కూడా కేంద్ర పర్యాటకం బృందం పర్యటించి పరిస్థితులను స్థానిక అధికారుల చేత అధ్యయనం చేశారు. చిన్న రావి గూడెం గోదావరి అవతల భాగంలో పర్ణశాల గుడి ఉండటం రెండిటినీ గోదావరి ద్వారా అనుసంధానం చేసే విధంగా పర్యాటక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మణుగూరు ను ఆనుకొని ఉన్న రథం గుట్ట వద్ద కిన్నెర జలపాతాన్ని కూడా అభివృద్ధి పరిచేందుకు ఇక్కడ కూడా పర్యాటక బృందం పర్యటించి పరిస్థితులను అంచనా వేశారు. అలాగే మణుగూరు మండలంలో సాంబయ్య గూడెం గ్రామపంచాయతీ లో ఉన్న పేరంటాల చెరువును కూడా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మణుగూరు మండలంలో నిర్దేశించిన పర్యాటక ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించి నివేదికలను సిద్ధం చేసినట్లు ప్రకటించారు. కేంద్ర పర్యాటక బృందం పర్యటనలో భాగంగా వారికి స్వాగతం పలికేందుకు గిరిజనులు కొమ్ము డోలు వాయిద్యాలతో స్వాగతం పలికారు. స్థానిక అధికారులైన తాసిల్దార్ రాఘవరెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరావు తదితర అధికారులు కేంద్ర బృందంతోకలిసి పర్యటించారు. మణుగూరు మండలంలో రేగుల గండి చెరువు ప్రాంతాన్ని కూడా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అక్కడ కూడా సర్వేలు నిర్వహించి పరిస్థితులను అంచనా వేశారు.

# బీజపూర్ రహదారిపై అధికారుల నిర్లక్ష్యం

● ఈఐఏ రిపోర్ట్ అందజేయని అధికారులు
● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**చేవెళ్ల, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** బీజపూర్ జాతీయ రహదారి నిర్మాణంలో గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్న కేసుకు సంబంధించి ఈఐఏ రిపోర్ట్ 4నెలలో అందజేయాలని కోర్టు ఆదేశాలు ఇచ్చిన ఇప్పటివరకు అందజేయని అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలం కేసారం రెవిన్యూ పరిధిలోని ఆఫీస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజాపూర్ రహదారి గురుంచి గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రమాదాలను గుర్తు చేస్తూ బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణ పనులు తొందరగా చేపట్టాలని అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్న క్రమంలో ఈనెల 13న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు ఉండడంతో పార్టీ నాయకులు, మీడియా మిత్రులతో కలిసి చెన్నై వెళ్లి కోర్టులో విచారణ చూసామన్నారు. కోర్టులో స్పష్టంగా అధికారులను నిర్లక్ష్యం కనిపించిందని, జడ్జి అడిగిన ప్రశ్నలకు అధికారుల నుంచి ఎటువంటి సమాధానం రాలేదన్నారు. ఈఐఏ రిపోర్ట్ నాలుగు నెలల్లో ఇవ్వాలని కోరితే ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని అధికారులను కోర్టు ప్రశ్నించిందన్నారు. బీజాపూర్ రాజధానిపై ఎమ్మెల్యే, ఎంపీ, మాజీ ఎంపీ అధికారులు అందరు చెప్పే మాటలు పచ్చి అబద్దాలని ఇప్పటివరకు ఎటువంటి పని జరగలేదని, ఈఐఏ రిపోర్ట్ ఇచ్చి పనులు చేసుకోవాలని కోర్ట్ కోరిన ఇప్పటివరకు రిపోర్ట్ ఇవ్వకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరమైనా ఇప్పటివరకు రిపోర్ట్ ఇవ్వకపోవడమేంటని విచారణ వ్యక్తం చేశారు. నాలుగు నెలల్లో రిపోర్ట్ ఇవ్వాల్సిన అధికారులు సంవత్సరం గడుస్తున్నప్పటికీ రిపోర్ట్ ఇవ్వకపోవడంతో ఎవరి తప్పని ప్రశ్నించారు. బీజాపూర్ రహదారిపై ఎటువంటి రాజకీయం చేయకుండా ప్రజల ప్రాణాలు కాపాడమన్నారు ప్రస్తుతం ప్రజల పక్షాన కొట్లాడే సందర్భంగా ప్రశ్నిస్తున్నామన్నారు. అధికారులను ఎమ్మెల్యేను ఎంపీని మాజీ ఎంపీ ని ప్రజలు నిలదీయాలని మీడియా ద్వారా తెలియజేశారు. ప్రమాదం జరిగినప్పుడే రోడ్డుపైకి వచ్చి ధర్నా చేస్తే కాదని, ముక్కుముడిగా అందరం కొట్లాడి రోడ్డు పనులు సాధించుకోవాలన్నారు. బీజాపూర్ రహదారి కొరకు ప్రజాఉద్యమం చేసే పరిస్థితి వచ్చిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎంపీ, మాజీ ఎంపీ దీనికి బాధ్యత వహించాలన్నారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు రామగౌడ్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దశరథ్, చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు అంజన్ గౌడ్, రాజు, మాధవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి, నరహరి రెడ్డి, శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కావలి రవీందర్, మైనార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పెంటారెడ్డి, అబ్దుల్ గని, ఆరిఫ్, కృష్ణ, శేఖర్ రెడ్డి, విఘ్నేష్ గౌడ్, మాధవ్ గౌడ్, తోట శేఖర్, మాధవ రెడ్డి, మాణిక్య రెడ్డి, మహేందర్, ఎల్లయ్య, రాజు, రాఘవేందర్ రెడ్డి, రామ్ ప్రసాద్, మల్లేష్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థ అత్యుత్తమమైనది

● సీనియర్ సివిల్ జడ్జ్ పి.శ్రీదేవి




**చేవెళ్ల, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** న్యాయ వ్యవస్థ అత్యుత్తమైనదిని, చట్టాల పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,సీనియర్స్ సివిల్ జడ్జి పి శ్రీదేవి సూచించారు.రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరులో ఈ రోజు అనగా సోమవారం ఉదయం 10.30 గంటలకు చేగూరు ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రంగారెడ్డి జిల్లా వారి సహకారంతో భాస్కర్ లా కాలేజ్ ఆధ్వర్యంలో చట్టాల పట్ల అవగాహన మరియు న్యాయ సలహాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) గౌరవ సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీదేవి భాస్కర్ లా కాలేజ్ డైరెక్టర్ ప్రొఫెసర్ సీహెచ్.సంజయ్, భాస్కర్ లా కాలేజ్ ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.యం.భగవద్గీత ముఖ్య అతిథిలుగా పాల్గొని, ఉపన్యాసాలతో ఇప్పుడున్న చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అన్ని రంగాలలో న్యాయ వ్యవస్థ కు అత్యున్నత స్థానం వున్నదని, ప్రతి ఒక విద్యార్థి ప్రతి ఒక పౌరుడు తట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చేగురు గ్రామంలోని ప్రజలు సమస్యలను వినిపించి తమకు కావాల్సిన సూచనలు సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ పారా లీగల్ వాలంటీర్లు సంజీవ, బాల్.రెడ్డి భాస్కర్ లా కాలేజ్ అధ్యాపకులు డా.అనిల్ సింగ్, డా.ఎస్.స్నేహలత, విజిత రాణి, హృషికేష్ పటాన్ ఖాన్ జడ్పీహెచ్ఎస్ హెడ్ మాస్టర్ రాజురెడ్డి భాస్కర్ లా కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## భూదేవి హిల్స్ భూముల సర్వే చేయించండి

● సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ రెవిన్యూ పరిది జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవిహిల్స్ లో ప్రభుత్వ,ప్రైవేట్ భూములు ఓవర్లాపింగ్ సమస్య ఉన్నదని దానిని అసరా చేసుకొని భూకబ్జాదారులు ప్రభుత్వ భూమిని కూడా తన భూమిగా చలామణి అవుతున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమి తమదే అంటూ నమ్మబల్కుతూ ప్లాట్లుగా చేసి ఒక్కో ఫ్లాటు సుమరు 15 నుండి 20లక్షలకు అమ్ముతు సొమ్ము చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే సర్వే నిర్వహించి ఎంత ప్రభుత్వ భూమి,ప్రైవేట్ భూమి ఎంత ఉన్నదో నిక్కచ్చిగా తేల్చాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణి సందర్బంగా అధికారులకు అందజేసిన వినతిపత్రంలో తెలిపారు. ఈ సందర్బంగా ఉమా మహేష్ మాట్లాడుతూ 2018 సంవత్సరంలో భూదేవి హిల్స్ లో ఉన్న భూములపై సమగ్రంగా సర్వే నిర్వహించాలని కోర్టు సర్వే ఆదేశాలు ఇచ్చినప్పటికి నేటికీ కూడా సర్వే చెయ్యకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమని వాపోయారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కావడానికి అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణమా? అలసత్వమా? భూకబ్జాదారులతో ఏమైనా లాలూచి పడ్డారా అని ఆలోచించాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సర్వే చెయ్యకపోతే అదే కోర్టుకు అధికారులను పిలిపించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి వెంటనే డీ ఐ ని పిలిపించి సర్వే కోసం ఏర్పాట్లు చేసుకొని హద్దులు తేల్చాలని ఆదేశాలు ఇప్పించినట్లు ఉమా మహేష్ ప్రకటనలో వివరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ పాల్గొన్నారు.

## సాయిబాబా నగర్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

● మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి స్థానిక నేతలతో కలిసి పాఠశాలను సందర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా కావలసిన మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేయిస్తానని సురేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నేతలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా అరుణ్‌పవర్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, డిసెంబర్ 16 ( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ సీనియర్ నాయకులు అరుణ్ పవర్ తన స్వగృహంలో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ముఖ్య అతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, రాజారాం చౌహాన్, రామావత్ లక్ష్మణ్ నాయక్, రామావత్ అమ్రు నాయక్, తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా జనసేన అధ్యక్షులు రవి చౌహాన్, ఉపాధ్యక్షులు యాదగిరి చౌహాన్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు తారా సింగ్, తెలంగాణ రాష్ట్ర సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జవహర్ లాల్ నాయక్, వ్యవసాయ చైర్మన్ యాట నరసింహ ముదిరాజ్, కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ చారికి నేషనల్ ఉత్తమ ఎంపీటీసీ అవార్డు



**చేవెళ్ళ, డిసెంబర్ 16(నినాదం న్యూస్):** బహుజన సాహిత్య అకాడమీ 17 నేషనల్ కాన్ఫిరెన్స్ ఉత్తమ ఎంపీటీసీకు నేషనల్ అవార్డు ప్రదానం చేసింది. ఢిల్లీ వేదికగా ఆంధ్ర ఆడిటరియంలో జరిగిన ఈ అవార్డు మహోత్సవంలో రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ మండలం, అల్లవాడ గ్రామం ఎంపీటీసీ సత్యనారాయణ చారికి నేషనల్ ప్రెసిడెంట్ నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీటీసీ నేషనల్ అవార్డు అందజేశారు. ఈ మహోత్సవంలో తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ గౌతం మల్లేష్ వివిధ రాష్ట్రాల ప్రముఖులు పాల్గొన్నారు. సమాజ సేవకు అంకితమై ఉత్తమ ప్రతిభ కనబరిచిన 27 రాష్ట్రాల చెందిన ప్రజా ప్రతినిధులకు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా చారి మాట్లాడుతూ... పల్లెల్లో ప్రజలకు చేసిన సేవ గుర్తించి ఉత్తమ ఎంపిటిసి అవార్డు ఇవ్వడం గర్వకారనమన్నారు. ఇకపై ఇదే సంకల్పంతో ప్రజాసేవ చేస్తానన్నారు. ఎంపీటీసీ సత్యనారాయణ చారికి ఎంపీటీసీ ఉత్తమ అవార్డు రావడం పట్ల గ్రామస్తులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆఫీసుల్లో అంబేద్కర్ చిత్రపటం పెట్టాలి

### - కలెక్టర్‌కు బారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకుల వినతి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి మాదిగ కోరారు. ఈ మేరకు సోమ వారం ములుగు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్కడా అంబేద్కర్ చిత్రపటాలు లేవని, రిపబ్లిక్ డే రోజు జెండా ఆవిష్కరణ చేసే సమయంలో సైతం అంబేద్కర్ చిత్రపటాలు పెట్టడం లేదన్నారు. పాఠశాల విద్యార్థులు గ్రామాలలో ర్యాలీలు ఊరేగింపులు చేసే సమయంలో రిపబ్లిక్ డే రోజున అంబేద్కర్ చిత్రపటాలు భారత రాజ్యాంగ పుస్తకాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించాలే కానీ ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. రాబోయే రిపబ్లిక్ డే జనవరి 26న జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో బారత రత్న అంబేద్కర్ చిత్రపటం ఉండాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటం పెట్టని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌కు అందించిన వినతిపత్రంలో కోరారు. ఆయన వెంట భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కో కన్వీనర్లు నదునూరి రమేష్, అంబాల రమేష్, నర్సయ్య మాదిగ, అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి చైర్మన్ మంచోజు చంద్రమౌళి, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు బి భద్రయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

- ప్రజలు ఆందోళన చెందకుండా సర్వేకు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా, పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ వినియోగం, సర్వే నిర్వహణపై అదనపు కలెక్టర్లు, ఆర్డిఓ, ఎంపిడిఓ, ఎంపిఓ లతో ఆయన టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 90863 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 10594 దరఖాస్తుల సర్వే పూర్తి చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సర్వే కొనసాగుతోందని ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం ద్వారా పంపించడం జరుగుతుందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇల్లు సర్వే చేయడం జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందవద్దని ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపిడిఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోని కంట్రోల్ రూం నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని ఆయన ప్రజలను కోరారు.

## ప్రజల పిర్యాదులకు పరిష్కారం చూపాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



**భూపాలపల్లి డిసెంబర్ 16(నినాదం న్యూస్):** ప్రజల పిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి,చట్ట ప్రకారం పరిష్కారా నికి చొరవ చూపాలని జయశం కర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమ వారం జిల్లా పోలీసు కార్యాల యంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి,వారితో ముఖాముఖి మాట్లాడారు.ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఇవాళ్టి ప్రజాదివాస్ కార్యక్రమంలో 16 మంది బాధితులు పిర్యాదు చేయగా, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఎస్పి అదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి కిరణ్ ఖరే ఆదేశించారు.


## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖా స్తులకు ప్రాధాన్యతనిస్తూ సత్వ రమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, సిపిఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణినీ, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేనీ, డిఎండిసిఎస్ఓ రాంపతి, ఎస్సి వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, డిడబ్లుఓ ఇంచార్జీ శిరీష, ఎల్ డి ఎం జయ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నగ్రూప్ -2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్ష కేంద్రాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు నడుమ ముగిసినట్లు ఆయన తెలిపారు. రెండవ రోజు గ్రూప్ -2 పరీక్షల సందర్బంగా జిల్లా ఎస్పీ సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తద్వార రెండవ రోజు కూడా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా సహకరించారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్న అదనపు ఎస్పీ, డిఎస్పిలు, సిఐలు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు ప్రతిష్టలు తేవాలి
- కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎస్పి కిరణ్ కిరణ్ ఖరే తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పావురాలను గాల్లోకి ఎగుర వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. గ్రామస్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సాహించాలనే లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం గత నెల 27వ తేదీ నుండి గ్రామస్థాయిలో సి ఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు వివిధ క్రీడా అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు గ్రామ స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదిగే విధంగా తెలంగాణ రాష్ట్ర నుండి క్రీడకారులను తయారు చేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో సీఎం కప్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. క్రీడల్లో మన కీర్తి ప్రపంచానికి చాటాలని పేర్కొన్నారు. క్రీడలు ఆడటం వల్ల చురుకుదనం ఉంటుందని తద్వారా విద్యలో సైతం రాణిస్తారని తెలిపారు. గెలుపు ఒక మధురమైన అనుభూతి అని, ఓటమితో కృంగి పోకుండా సమీక్షించుకుంటూ ముందుకు పోవాలని సూచించారు. అనంతరం ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ గెలుపు ఓటమితో సంబంధం లేకుండా క్రీడాకారులు ఆటల్లో పాల్గొనాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయికి చేరుకున్నందుకు క్రీడాకారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని అన్నారు. అంతకు ముందు క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి జెండా ఊపి క్రీడా పోటీలు. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా స్పోర్ట్స్ అధికారి రఘు, డీఈఓ రాజేందర్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

### టీజీపీఎస్సీ నిబంధనలను పాటించి మరీ విధులు



**భూపాలపల్లి (నినాదం న్యూస్):** సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మాంటిసోరి, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిజిపిఎస్సి నిబంధనలు మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని ఆయన పాటించారు. తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 4 సబ్జెక్ట్ లో గ్రూప్ 2 పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం అలాగే రెండో రోజు ఉదయం సాయంత్రం పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మాంటి సోరిలో పాటశాలలో 15 రూములు ఏర్పాటు చేశామని 360 మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 190 మంది హాజరు అయ్యారని, 170 మంది గైర్హాజరు అయ్యారని, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో 12 రూములు ఏర్పాటు చేయగా 288 మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 144 మంది హాజరయ్యారని, 144 మంది గైర్హాజరయ్యారని, అలాగే భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 12 రూములు ఏర్పాటు చేయగా 288 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 116 హాజరయ్యారని,172 మంది గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిపిఎస్సి పర్యవేక్షకులు, చీఫ్ సూపరింటెండట్లు, రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపదను పెట్టుబడుదారులకు దోచిపెడుతున్న బీజేపీ

### -ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట డిసెంబరు16 (నినాదం న్యూస్ ) :** ప్రజలందరికీ చెందాల్సిన దేశ సంపదను ఆదానీ అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతూ కష్టజీవుల హక్కులను కాలరాసే విధానాలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆల్ ఇండియా సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (ఏ ఐ సి టి యు), భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వరంగల్ ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి ప్రధాన ద్వారం ఎదుట ధర్నా చేపట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో మెజారిటీ తగ్గించి బిజెపి మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పిన బుద్ధి రాలేదన్నారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చివేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి కార్మిక హక్కులను హరిస్తుందన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచకుండా పనిగంటలు మాత్రం పెంచి శ్రమదోపిడిని విస్తృతం చేసిందన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా తాత్సారం చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పాలకుల దోపిడి విధానాలను నిరసిస్తూ కార్మిక హక్కుల సాధనకై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఏఐసీటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్ మాట్లాడుతూ శ్రమజీవులపై ఎంత మాత్రం ప్రేమ ఉన్న మోడీ ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26 వేల రూపాయలను నిర్ణయించాలన్నారు. కార్మికులు సాధించుకున్న చట్టాలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి కి డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షుడు మహమ్మద్ మసూక్ ఎంసిపిఐ(యు) జిల్లా నాయకులు మంద రవి కుసుంబ బాబురావు మహమ్మద్ ఇస్మాయిల్ ఐతం నాగేష్ అప్పనపురి నర్సయ్య నలివెల రవి గోనె రామచందర్ జెట్టి రాజు పరిమళ గోవర్ధన్ రాజు ఈక జమున రాకేష్ పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్ష కేంద్రం ఆకస్మిక తనిఖీ

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు మండలం జీవంతరావుపల్లి తెలంగాణ మాడల్ స్కూల్ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన గ్రూప్-2 పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. టిజిపిఎస్సి నిబంధనల మేరకు కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని ఆయన పాటించారు. తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు, అధికారులకు తగు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని, పరీక్ష ముగిసేంత వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో 09 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

## లక్ష్య సాధన కోసం నిరంతరం కష్టపడి చదవాలి

### - జిల్లా విద్యాశాఖాధికారి డా. రవీందర్ రెడ్డి



**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 16(నినాదం న్యూస్):** విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని,జిల్లా విద్యాశాఖాధికారి డా. రవీందర్ రెడ్డి అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో పదవ తరగతి విదార్థులకు,మరిపెడ పాఠశాల ఉపాధ్యాయులే దాతలుగా అందించిన స్టడీమెటిరీయల్ ను వారు అందించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు అకుంఠిత దీక్షతో కృషిచేసి ఉన్నత ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని,ప్రతి విదార్థి తనను తాను ఒక ఉపాధ్యాయునిగా భావించి,లిటిల్ టీచర్ కాన్సెప్ట్ తో అభ్యసన కొనసాగించాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరవుతూ,ప్రతి ఛాప్టర్ వారిగా పరీక్షలు రాసినట్లయితే, అంతఃపరిశీలన శక్తి పెరిగి మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు.తల్లి దండ్రులకు, సమాజానికి భారం కాకుండా, ఉన్నత విలువలతో కూడిన విద్యను విద్యార్థులు పొందాలని,ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించి మెరుగైన ఫలితాలతో మహబూబాబాద్ జిల్లా ను పదవతరగతి ఫలితాలలో రాష్ట్రంలోనే అగ్రస్థానం లో నిలపాలని వారు ఆకాంక్షించారు.తదుపరి విద్యార్థులకు స్టడీ మెటిరియల్ ను అందించి, వారితో ముచ్చటించి పరీక్షలకు సంసిద్ధులను చేశారు.ఎ.సి.జి.ఈ. శ్రీరాములు,ఎం. ఈ. ఓ. అనితాదేవి, ప్రధానోపాధ్యాయులు అనంతరావు, పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్,జనార్దన్ ఉపాధ్యాయ బృందం,పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో భవాని స్కూల్ పూర్వ విద్యార్థుల అన్నదానం



**వరంగల్ డిసెంబరు 16 (నినాదం న్యూస్ ) :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 1988-1989 సంవత్సరంలో భవాని స్కూల్ బొమ్మలగుడి కరీమాబాద్ నందు ఐదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా స్వయం కృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 364వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భవాని స్కూల్ లో ఐదవ తరగతి చదువుకున్న మిత్రబృందం యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ కోలా రాజేష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ అలువల పృథ్వి ఉప్పరపల్లి రాజ్ కుమార్ మునిగాల రాంప్రసాద్ ఊరటి రవికుమార్ సృజన జ్యోతి భావన బిటుకూరి యాకయ్య పాలకుర్తి విష్ణు ఎస్ కె ముస్తఫా లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్) యాద రవికుమార్ చెలిమల్ల అశోక్ కుమార్ తూనం రాము సి ఐఎస్ ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ మోడెం రాజశేఖర్ గౌడ్ నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే నేషనల్ అవార్డు అందుకున్న రాజేందర్ గౌడ్



**నర్సంపేట డిసెంబరు16 (నినాదం న్యూస్ ) :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం ధర్మారావుపేట గ్రామ వాసి ముంజాల రాజేందర్ గౌడ్ మహాత్మ జ్యోతిబాపూలే నేషనల్ అవార్డు 2024 సంవత్సరంనకు గాను అందుకున్నారు. రాజేందర్ గౌడ్ బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా పని చేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. డిసెంబర్ 15వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ చైర్మన్ మరియు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబ్రహ్మనియన్ చేతుల మీదులుగా అవార్డు అందుకున్నారు.ఈ కార్యక్రమం లో విశిష్ట అతిథులుగా ఢిల్లీ క్యాబినెట్ మినిస్టర్ ముకేశ్ కుమార్ ఆహ్లావత్ ముఖ్య అతిథులుగా ఢిల్లీ కరోల్ బాగ్ ఎమ్మెల్యే విశేష్ రవి మాన్యశ్రీ కాన్షిరాం సోదరి కాన్షిరాం ఫౌండేషన్ చైర్ పర్సన్ బిబి స్వర్ణ కౌర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూఎస్ సి , ఎస్ టి ,బి సి , మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు,సంఘ సేవకులకు రచయితలకు కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయునట్లు తెలియజేశారు. ఇండియా లోని 27 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరైనట్లు తెలియజేశారు.ఈ అవార్డు అందజేసిన వారిలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మనవిర్సింగ్ పర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం గౌతమ్ రాష్ట్ర కో -ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాటికంటి ఐలయ్య వివిధ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిబ పూలె నేషనల్ అవార్డు అందుకున్నానందుకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ కి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం. యం గౌతం కి రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్ల విష్ణు గారికి మరియు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాటికంటే ఐలయ్య కి విజయగిరి సమ్మయ్య కి ధన్యవాదాలు తెలుపుతూ నేను ఉస్మానియా యూనివర్సిటీ లో వున్నా రోజుల్లో తెలంగాణ ఉద్యమం లో చురుకుగా పాల్గొని రబ్బరు బుల్లెట్ తిన్న తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుని గా సమాజం లో జరిగే విద్య సమస్యలు సమాజం లో జరిగే అనేక సమస్యల పైన ఆర్. కృష్ణయ్య తో ఎన్నో ధర్నాలు ఉద్యమాలో పాల్గొనడం జరిగిందన్నారు. మోకు దెబ్బ రాష్ట్ర నాయకునిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి బీసీ లు సంక్షేమ పథకాలే కాదు రాజ్యాధికార దిశగా ప్రయాణించాలని 2022లో దాసు సురేష్ అధ్యక్షునిగా బీసీ రాజ్యాధికార సమితి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పటినుండి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా ప్రతి గ్రామ మండల జిల్లా కమిటీ ల తో పాటు, బీసీ లకు జరిగే అన్యాయ ల పైన నిరంతరం కొట్లాడుతూ గ్రామ స్థాయి నుండి చైతన్యం తేవడానికి అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.

# బాలికల నూతన వసతిగృహం ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో
- ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా....
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్




**చేవెళ్ల, డిసెంబర్ 16(నినాదం న్యూస్):** ఎస్సీ బాలుర బాలికలకు నూతన వస్తే గృహాలను ఏర్పడు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అరుణ్ కుమార్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2018లో చేవెళ్లకు ఎస్సీ బాలికల బాలుర వసతి గృహాలు మంజూరు అయ్యాయని అప్పటినుంచి ఇప్పటివరకు అద్దె బిల్డింగ్లలో కొనసాగుతున్నాయని అన్నారు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నూతన ఎంపీడీవో కార్యాలయం నిర్మించుకున్నారు, నూతన గ్రంథాలయానికి శంకుస్థాపన కూడా చేశారు కానీ ఎస్సీ బాలికలు బాలురకు సంబంధించి వసతి గృహాలకు పక్కాభవనాలు నిర్మించకపోవడం సరైంది కాదన్నారు స్థానిక ఎమ్మెల్యే కు చిత్తశుద్ధి ఉంటే పేద విద్యార్థులపై ప్రేమ ఉంటే వెంటనే పక్కా భవనాలు నిర్మించాలని ఎమ్మెల్యేని డిమాండ్ చేశారు గత పది సంవత్సరాల నుంచి కాలే యాదయ్య ఎమ్మెల్యేగా ఉన్నారు. 2018లో వసతిగృహాలు మంజూరు అయితే ఇప్పటికీ పక్కా భవనాలు నిర్మించకపోవడం ఎమ్మెల్యే చేతగానితనానికి నిదర్శనం అని అన్నారు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు చేవెళ్ల నుంచి రెండు హాస్టలను వేరే ప్రాంతాలకు తరలించాలని చూస్తున్నారని అన్నారు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు వెంటనే స్పందించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూతన వసతిగృహాలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షులు సమీర్ కార్యదర్శి చందు మొయినాబాద్ మండల అధ్యక్షులు చరణ్ గౌడ్ ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ కుమార్, నవీన్, సందీప్ ,ఆసిఫ్, శివ యాదవ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతి, సహనానికి చిహ్నం క్రిస్మస్ వేడుకలు

- భవానీ నగర్‌లో ఘనంగా జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో సొంటిరెడ్డి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ భవాని నగర్ లో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ శాంతికి , సహానానికి చిహ్నం క్రిస్టమస్ పండగని , ప్రపంచ వ్యాప్తంగా ఏకకాలంలో జరిగే మహెూన్నతమైన పండుగ క్రిస్మస్ వేడుకలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ కాలనీ అధ్యక్షులు గోపాలకృష్ణ , కాంగ్రెస్ నాయకులు దండే రాజు , మార్లింగా , పవన్, అన్వర్, శ్రీనివాస్ గౌడ్, సంజు, కాలనీవాసులు , నాయకులు , క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

## ఇరుముడిలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని హనుమాన్ ఆలయంలో సోమవారం ఎర్పాటు చేసిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం తీసుకొని అయ్యప్ప మాల ధారణ స్వాములందరినీ పూలమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత స్వామి, షామీర్పేట్ హనుమంతరావు, జక్కుల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అమర్నాథ్, 24, 25వ వార్డు ప్రెసిడెంట్లు రమేష్, లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు నరసింహ, మరియు నాయకులు కుంట్ల నందు, అనిల్, కోటేష్, ప్రశాంత్, విష్ణు, నరేష్, అరుణ్, స్థానిక నాయకులు, గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



**అల్వాల్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పి వి ఎన్ నగర్ లో 15 లాక్స్ తో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో నాగేష్ స్వామి, బాబు,సంపత్ రావు, కిషోర్,హరీష్, ఉదయ్,బాల పెంటయ్య,నాగేష్, ఉమేష్, శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం





**మహేశ్వరం, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని అన్మాస్ పల్లి గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. డా ఉప్పల అఖిల్ బృందం కామినేని హాస్పిటల్ సహకారంతో గ్రామస్థులు 255 మంది వైద్య పరీక్షలు చేయించుకుని తగిన మందులు తీసుకోవడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం వల్ల నిర్వాహకులకు మరియు వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ ఉప్పల వెంకటేష్, చైర్మన్ గంప వెంకటేష్, కడ్తాల్ మండల మాజీ జర్పుల దశరథ్ నాయక్, వైస్ బావాండ్లపల్లి ఆనంద్,జోగు విరయ్య, కృష్ణయ్య, గ్రామ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కంబాల రమేష్, ప్రేమ్ కుమార్, శ్రీను, కొప్పు కృష్ణ, పాండు, వగ్గు మహేష్, కృష్ణ, కిరణ్ పాల్గొన్నారు.

## కేటీఆర్‌తో సమావేశానికి తరలిరండి

- కాంగ్రెస్ అక్రమ అరెస్టులకు భయపడకండి
- గ్రామాల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకత చాలా ఉంది
- బీఆర్ఎస్ నాయకులు అవినాష్ రెడ్డి



**కొడంగల్, డిసెంబర్ 16(నినాదం న్యూస్)** మంగళవారం రోజు హైదరాబాద్ లో బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తో కొడంగల్ బిఆర్ ఎస్ నాయకుల సమావేశం ఉంటుందని, ఈకార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బిఆర్ ఎస్ నాయకుడు పట్నం అవినాష్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కొడంగల్ పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన బిఆర్ ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి రైతులకు అండగా నిలిచినందుకు,నరేందర్ రెడ్డి ని,లగచర్ల రైతులను అక్రమంగా కేసులు పెట్టి జైల్లో నిర్భందించారనీ,దుయ్యబట్టారు. అతి త్వరలోనే నరేందర్ రెడ్డి తో సహా రైతులందరూ జైలు నుంచి బయటకు వస్తారని,కాంగ్రెస్ పార్టీ చేసే అరాచకాలకు, అక్రమ అరెస్టులకు బిఆర్ ఎస్ కార్యకర్తలెవరూ భయపడవద్దనీ, బిఆర్ ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, జైలులో ఉన్న రైతులందరినీ విడుదల చేయుటకు బిఆర్ ఎస్ పార్టీ లీగల్ సెల్ తరపున న్యాయవాదులను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో విపరీతమైన వ్యతిరేకత ఉందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని, ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగిన బిఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. బిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ అక్రమంగా కేసులు నమోదు చేసి జైల్లో నిర్భంధించిన నరేందర్ రెడ్డి ని, రైతులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతుల చేతులకు బేడీలు వేసిన దుస్తితిని చూసి సిగ్గుపడుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కోట్ల యాదగిరి,చాంద్ పాషా, గోపాల్, మధుసూధన్ రెడ్డి,బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సలీం, శాసం రామకృష్ణ,మహేందర్ రెడ్డి,శేరినారాయణ రెడ్డి,మధుసూధన్ యాదవ్,గుండుగారి తిరుపతయ్య, వాహబ్, కోట్ల మైపాల్ ముదిరాజ్, పకిరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, డిసెంబర్ 16( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారిని మర్యాద పూర్వకంగా కలిసి మల్కాజిగిరి ఎమ్మెల్యే మరియు రాజశేఖర్ రెడ్డి. మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా పేద ప్రజలకు మరింత ఆధునిక వైద్యం చేరువయ్యేలా ఆసుపత్రిలో ముఖ్యంగా ఆపరేషన్ థియేటర్, 5 పడకల డయాలసిస్ యూనిట్, ట్రామా కేర్ యూనిట్, సి.టి. స్కాన్ సదుపాయాలు, డయాగ్నొస్టిక్ ల్యాబ్, బ్లడ్ బ్యాంక్ వంటి అత్యాధునిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అభ్యర్థించాను. పెరుగుతున్న రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అదనపు భవన సముదాయం నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు., పేషెంట్ల అటెండర్ల కోసం సరైన వసతులు, త్రాగునీటి కోసం బోరేవెల్ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రిలో పదేపదే లిఫ్ట్ రిపేర్ మరమత్తులు గుర్రై సరైన నిర్వహణ వ్యవస్థను లేక ఇబ్బందులు పడుతున్న ఈ సందర్భంగా సందర్భంను ఎమ్మెల్యే మంత్రికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం స్వీకరించిన మంత్రి సానుకూలంగా స్పందించి, అభ్యర్థనపై చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించినందుకు మంత్రి దామోదర రాజనర్సింహ కు ఎమ్మెల్యే మర్రి ధనవ్యాధాలు తెలిపారు.

## కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం





- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని కూన శ్రీశైలం గౌడ్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేకు పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు. గాజులరామారం గ్రామంలో సీసీ రోడ్ మంజూరు చేయించినందుకు సోమవారం స్థానిక విలేజ్ వారు శ్రీశైలం గౌడ్ ను సన్మానించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ సిసి రోడ్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కిష్టారెడ్డి, సంజీవరెడ్డి, ఎల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, యాం సాగర్, ట్రైసన్, యశ్వంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుజిత్ రెడ్డి, ఋషి కుమార్ లక్ష్మారెడ్డి, వెంకట్ స్వామి, లక్ష్మయ్య, సురేష్ పాల్గొన్నారు.

## పండుగలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి, డిసెంబర్ 16 (నినాదం న్యూస్) :** పండుగలను సంవత్సరం కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ వస్తుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. క్రిస్మస్ సందర్భంగా బిఆర్ఎస్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు డేవిడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే సొంత నిధులతో క్రిస్టియన్ సోదరులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటి నుండి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాల పండుగలను గౌరవించిన ఘనతను దక్కించుకున్నారని కొనియాడారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి మహిళలకు బతుకమ్మ చీరలు, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రిస్మస్ వేడుకలకు పాస్టర్లకు బట్టలు పంపిణీ లాంటి అంశాలను మరిచిపోవడం దౌర్భాగ్యమని విమర్శించారు. నియోజకవర్గంలోని క్రిస్టియన్లకు ఎప్పుడు ఎవరికీ ఏ కష్టం వచ్చినా తాను మద్దతుగా నిలబడతానని అన్నారు. అనంతరం పాస్టర్ ఐజాక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం స్థానికంగా ఎమ్మెల్యే కృష్ణారావు క్రిస్టియన్ వేడుకలకు ప్రజలందరికీ అండగా నిలబడుతూ, నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిష్కారం చేస్తూ, ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సబిహా గౌసుద్దీన్, శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, శ్రీహరి మహేశ్వరి, రోజా రంగారావు, మాజీ కార్పొరేటర్ తోము శ్రవణ్ కుమార్, సతీష్ రావు లతోపాటు పలువురు పాస్టర్లు క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతన ఒప్పందం చేయాలి

- సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం దీపక్ నైట్రేట్ యూనిట్ 2 యాజమాన్యం గత 22 నెలల నుండి కార్మికుల వేతన ఒప్పందం చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి దీపక్ నైట్ యూనిట్ 2 వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్, కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకానీ లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ దీపక్ నైట్రేట్ యూనిట్ 2 యాజమాన్యానికి గత 22 నెలల క్రితం కార్మికుల వేతనాల పెరుగుదల గురించి డిమాండ్ నోటీసు అందజేశారు. అప్పటినుండి ఇప్పటివరకు యాజమాన్యం కార్మిక నాయకుల్ని చర్చలకు పిలిచి కాలయాపన చేస్తుంది తప్ప కార్మికులకు సంబంధించిన వేతన ఒప్పందం అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మూలిగేనక్కపై తాటిపండు పడ్డట్టు, ఇంకోపక్క కార్మికులకు ఇచ్చే ఇన్సెంటివ్ కూడా ఆపివేసిందని దీనివల్ల కార్మికులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని ఇక్కడున్న కంపెనీ జనరల్ మేనేజర్ నియంతలాగా వ్యవహరిస్తూ కార్మికుల సహనాన్ని పరీక్షిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టి కెమికల్ కంపెనీలలో విధులు నిర్వహిస్తూ కంపెనీకి వందల కోట్ల రూపాయల లాభాలు తెచ్చి పెడుతుంటే కంపెనీ యాజమాన్యం మాత్రం కంపెనీ ఉత్పత్తుల పెరుగుదల మీద ఉన్న ఆలోచన కార్మికుల వేతన ఒప్పందాల మీద లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల పెరుగుదల చేయకుండా కార్మికుల కుటుంబాలతో ఆటలాడుతుందని ఇప్పటికైనా యాజమాన్యం ఆలోచన చేసి వెంటనే వేతన ఒప్పందం చేయాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గాన్ని సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని దానికి పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ,పసుల అంజయ్య,ఈ దేవదానం, రావుల స్వాతి, ప్రసాద్, కే శీను ,ఖలీల్, షఫీ వినయ్, గోపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 100 వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయాలి

- జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**శంషాబాద్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్) :** సిపిఐ పార్టీ 100 వసంతాల ఉత్సవాలను రంగారెడ్డి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. సోమవారం శంషాబాద్ మండల కేంద్రం ఎలైట్ హెూటల్ లో ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. ఈనెల 26 తో 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాలలో అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ జాతీయస్థాయిలో ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రధానంగా కమ్యూనిస్టు పార్టీ చరిత్రను ప్రజలకు వివరించడానికి ప్రతి కార్యకర్త ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చేవెళ్ల, ఎల్బీనగర్లలో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి, ఓరుగంటి యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, టి.రామకృష్ణ, బాతరాజు నరసింహ, ఎం.ప్రభులింగం, బుద్ధుల గంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు పద్ధతి లక్ష్మణ్, ఆర్.యాదగిరి, ఎంఏ.రియాజ్, మండల కార్యదర్శులు నర్రగిరి, స్వామి సుధీర్, చందు యాదవ్, సైదులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్‌తో జీవితాల్లో కొత్త వెలుగులు

**జమ్మికుంట, డిసెంబర్ 16 (నినాదం న్యూస్) :**



ఎస్బిఐ లైఫ్ లో పాలసీలు చేస్తున్న వారికి సేవలు అందించడంలో మిగతా కంపెనీల కన్నా ఎస్బిఐ లైఫ్ ముందుందని తెలంగాణ రాష్ట్రంలోనే హుజురాబాద్ ఎస్బిఐ లైఫ్ బ్రాంచ్ సుమారు నాలుగు కోట్ల వ్యాపారం చేసి ముందుందని తెలంగాణ రీజినల్ మేనేజర్ పి వంశీధర్ రెడ్డి అన్నారు, సోమవారం హుజరాబాద్ పట్టణంలోని ఎస్బిఐ లైఫ్ కార్యాలయంలో డివిజన్ టాప్ లైఫ్ మిత్ర మరియు వియత్నం ఫారిన్ ట్రిప్ అర్హత సాధించిన కొత్తగట్టు శ్రీనివాస్ కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని మాచినపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు శ్రీనివాస్ సుమారు 100 పాలసీలతో 50 లక్షల రూపాయల ప్రీమియం చేయడం రికార్డు అని అన్నారు, ఎస్బిఐ లైఫ్ పాలసీదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాలసీలు రూపొందిస్తుందని అందువల్ల ప్రజల్లో ఎస్బిఐ లైఫ్ పై నమ్మకం పెరిగిందని అన్నారు. పాలసీదారులకు సేవలు అందించడంలో హుజురాబాద్ బ్రాంచ్ ముందంజలో ఉందని అన్నారు ప్రజలు భీమా కోసం, ఇన్కమ్ టాక్స్ కోసం, భవిష్యత్తు అవసరాల కోసం, పిల్లల చదువుల కోసం,ఎస్బిఐ లైఫ్ లో పాలసీలు చేయాలని ఆయన కోరారు. అత్యధిక పాలసీలు చేసిన కొత్తగట్టు శ్రీనివాసును వారి ఇంటికి విచ్చేసి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే హుజురాబాద్ బ్రాంచ్ పురోగతి సాధిస్తున్నందుకు బ్యాంకు అధికారులను సిబ్బందిని ఆయన అభినందించారు.కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఈ రవీందర్ రెడ్డి, డివిజనల్ మేనేజర్ జి సుధాకర్, టెరిటరీ మేనేజర్ శ్రీరామోజు నాగేశ్వర్, మరియు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గజ.. గజ.. భారీగా పెరిగిన చలి

### -జలుబు, దగ్గుతో ప్రజల అవస్థలు

**వెల్గటూర్, డిసెంబర్ 16(నినాదం న్యూస్):**



గత కొన్ని రోజులుగా ఉమ్మడి మండలంలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది.చలి తీవ్రతకు ప్రజలు గజ గజ వణుకుతున్నారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని,చలి తీవ్రత విపరీతంగా పెరిగిపోయింది.రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు.చలి తీవ్రతతో చిన్నారులు,వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.శరీరానికి వెచ్చగా ఉండే స్వెట్టర్ లు ధరించాలని చెబుతున్నారు.వాతావరణంలో చోటు చేసుకుంటున్న అనూహ్య మార్పులతో పగటి వేళ,రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు భారీ స్థాయిలో పడిపోవడంతో చలితో జనం గజ గజ వణికి పోతున్నారు.డిసెంబర్ లో చలి తీవ్రత ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు.అయితే వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. అలాగే చర్మ సంబంధిత వ్యాధులతో పాటు.. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.దాదాపుగా నైరుతి రుతుపవనాలు తిరోగమనంతో మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు పెరగడం వల్లే రాత్రి వేళల్లో చలి తీవ్రత అధికంగా ఉంటుంది.

**పంటలపై ప్రభావం...**

చలి తీవ్రత తో పాటు మంచు కూడా అదే స్థాయిలో కురవడం వల్ల పంటల సాగుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది.చలి తీవ్రతతో నేల లోని సూక్ష్మ పోషకాలు సరైన మోతాదులో పంటలకు అందక పంటలు ఎరుపు వర్ణంలోకి మారే అవకాశం ఉంది.ఈ రకమైన తెగుళ్ళు పత్తి పంటల పై అధికంగా ప్రభావం చూపే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.అలాగే మిరప పంటలలో పూత,కాత రాలడం లాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయి.వాతావరణ మార్పుల వల్ల పలు సమస్యలకు దారి తీస్తోందని,రైతులు జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులను సాధించ వచ్చంటున్నారు.అనూహ్యంగా పెరిగిన చలి తీవ్రత తో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

## గొర్లమంద పైకి దూసుకెళ్లిన బైక్

### - ఐదు గొర్లు మృతి, దగ్ధమైన బైక్

**వెల్గటూర్, డిసెంబర్ 16(నినాదం న్యూస్):**



మండలంలోని స్థంభం పల్లి స్టేజి వద్ద గొర్ల మంద పైకి బైక్ దూసుకెళ్లి అయిదు గొర్లు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.. మండలం లోని రాంనూర్ గ్రామానికి చెందిన రమేష్ అనే యువకుడు రాయపట్నం నుండి వెల్గటూర్ వైపుకు వస్తుండగా స్థంభం పల్లి స్టేజి వద్ద రోడ్డు పక్కన నీళ్లు తాగుతున్న పెగడ పల్లి మండలానికి చెందిన బండారి మల్లేష్ కు. చెందిన గొర్ల మంద పైకి బైక్ వేగంగా దూసుకెళ్ళడం తో అయిదు గొర్లు మృతి చెందాయి.మరో అయిదు గొర్లు తీవ్రంగా గాయ పడ్డాయి.ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడు స్వల్ప గాయాలతో బయటపడినప్పటికీ అతని పల్సర్ బైక్ పూర్తిగా మంటల్లో కాలిపోయింది.ఈ ప్రమాదంలో మంటలు చెలరేగి బైక్ పూర్తిగా దగ్ధమవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.గొర్లు చనిపోవడంతో తనకు వేల రూపాయలు నష్టం చేకూరిందని బాధితుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు.

## పిఆర్టియు టిజి కొత్తపల్లి మండల శాఖ ఎన్నిక

**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం న్యూస్):**




ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం కొత్తపల్లి మండల అధ్యక్షులుగా రాచమల్ల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా బూట్ల కనకయ్య గార్లను నియమిస్తూ పిఆర్టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పిఆర్టియు టీజి కొత్తపల్లి మండల అధ్యక్షునిగా ఎన్నికైన రాచమల్ల శ్రీనివాస్ మండలం లోని బోనాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వర్తిస్తున్నారు.ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బూట్ల కనకయ్య ఎలగందల్ హైస్కూల్లో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.నూతనంగా ఎన్నికైన కొత్తపల్లి మండల శాఖను పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాతూరి రాజ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరహరి రాంరెడ్డి, పబ్బ జ్యోతిలక్ష్మి, కోమటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల ఆనందం, చిందం రమేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు గుండేటి పుష్పలత, గంట సుజాత కొత్తపల్లి మండలంలోని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క అభివృద్ధి పని జరగలేదు

### -మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం న్యూస్):**



మానకొండూర్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పనీ జరగలేదని, కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చి అభివృద్ధి జరిగిందని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మండలిలో పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతా

- ట్రస్మా సంఘాన్ని స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను
- అన్ ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్రంతో మాట్లాడి ట్రేనింగ్ ఇచ్చేలా కృషి చేస్తాను
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం న్యూస్ ):**

పట్టభద్రుల ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్, కడం లో ప్రయివేట్ యాజమాన్యం పట్టభద్రులతో సమావేశమై వారికి ఓటు ప్రాముఖ్యతను తెలిపి మద్దతు కోరిన ఇండిపెండెంట్ పట్టభద్రుల అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని ట్రస్మా సంఘాన్ని స్థాపించి అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని ముఖ్యంగా కరోనా టైంలో గురుదక్షిణ పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2000 రూపాయలు, 25 కిలోల బియ్యం ఇప్పించానని అన్నారు.అన్ ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ట్రేనింగ్ ఇచ్చేలా కృషి చేసానని అన్నారు. పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దు కు మారుస్తున్నారని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులాకై కృషి చేస్తానని అన్నారు.పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు. గ్రంథాలయాల బలోపేతం చేస్తాను ఈరోజుల్లో గ్రంథాలయాలను సరైన వసతులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా జనరల్ సెక్రటరీ పడాల ప్రభాకర్, ఖానాపూర్ డివిజన్ ట్రస్మా అధ్యక్షులు పుప్పాల మల్లేష్, కోశాధికారి గాజుల రాజన్న, జిల్లా సలహా సభ్యులు బండపాటి మనోహర్ స్వామి, మధిర శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బాక నాగమౌళి, గడపాల సుభాష్,శ్రీనివాస్,జన్నారం మండల ట్రస్మా అధ్యక్షులు సతీష్ గౌడ్,అంజిత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలో బీసీలకు 42 శాతం వాటా కల్పించాలి

**జమ్మికుంట, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):**



హుజురాబాద్ లో సోమవారం రోజు స్థానిక అంబేద్కర్ కూడలి ముందు బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్,రాష్ట్ర కార్యదర్శి సందేల వెంకన్న,రాష్ట్ర కార్యదర్శి,ఇప్పాకాయల సాగర్,జిల్లా కన్వీనర్ చిలక మారి శ్రీనివాస్,ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా ఇట్టి సమావేశానికి బీసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ అధ్యక్షత వహించినారు.ఇట్టి సమావేశంలో టిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు జీవీ కృష్ణారావు, కరీంనగర్ మాజీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ టాకు రవీందర్ సింగ్,టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండా శ్రీనివాస్, హుజూరాబాద్ మునిసిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయకుమార్,కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సొల్లు బాబు, టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కొలిపాక శ్రీనివాసు,జెడిఎస్ నాయకులు వడ్లూరి వాసు, ఆలేటి రవీందర్,కట్కూరి రాజేందర్,న్యాయవాది ముక్కెర రాజు,కొత్తూరి రమేష్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, ఇంద్ర,ఇమ్రాన్,ఇమ్రాన్ కుమార్, యాదవ్ కుమార్ గౌడ్ మాజీ సర్పంచ్ నిరోషా కిరణ్,ఇతర నాయకులు మాట్లాడుతూ.. కామారెడ్డి లో డిక్లరేషన్ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వము రానున్న స్థానిక సంస్థలలో బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి తమ మాటను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అదే విధంగా బీసీలకు అన్ని రంగాలలో న్యాయం జరిగే విధంగా ఈనాటి ప్రభుత్వము చేయూతనివ్వాలని కోరినారు. ఈ కార్యక్రమంలో దీక్ష భూమి నా నాయకులు భాస్కర్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వి మధుసూదన్,రాజ్ స్టేట్ ప్రధాన కార్యదర్శి జింఖాల లక్ష్మణరావు,కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్,చింత శ్రీనివాస్,బీసీ నాయకులు సబ్బని రాజేందర్, ఉప్పు శ్రీనివాస్,ఆలేటి రవీందర్,వెన్నం రాజేందర్, సాగర్,కూరపాటి రామచందర్, సదానందం,కళాకారులు రామ్, రాజేశ్వర్,నవీన్,పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్జీవో ఉద్యోగులందరూ విధిగా సభ్యత్వ నమోదు చేసుకోవాలి

### -టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం న్యూస్ ):**



తిమ్మాపూర్ యూనిట్ ఉద్యోగుల అధ్యక్షులు పోలు కిషన్ ఆధ్వర్యంలో టిన్జిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జే ఏ సి చైర్మన్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కుల సాధనలో కూడా టి ఎన్జీవో సంఘం ముందు ఉంటుందని సభ్యత్వం అంటే డబ్బులు కాదు పునాది రాళ్ల సేకరణ ప్రశ్నించే పోరాట యోధుల సమీకరణ నీటిపారుదల శాఖ, శాఖ ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీగా పనిచేస్తున్నారని నీటిపారుదల శాఖ, శాఖ ఉద్యోగులను కొనియాడారు. దేశానికి వెన్నుముక రైతు అయితే ఆ రైతుకు వెన్నుముకల మా నీటిపారుదల శాఖ ఉద్యోగులు పనిచేస్తున్నారు ,తెలంగాణ ఎన్జీవో సంఘం ఉద్యోగుల హక్కులను పరిరక్షించే సేవా సంఘం అని సేవకులే నాయకులైతారని నాయకుడు కోసం ఎదురు చూడవలసిన అవసరం లేదని , బాధ్యత తీసుకొని పనిచేస్తే మనమే నాయకుల మయితామని, ప్రతి నెల మొదటి తారీకున జీతాలు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం సాధారణ బదిలీలు చేపట్టడం అదేవిధంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వడం ,ఉద్యోగుల అసంతృప్తిని గమనించిన ముఖ్యమంత్రి రాష్ట్ర జేఏసీ నేతలను చర్చలకు పిలిచి ప్రభుత్వ యొక్క ఆర్థిక స్థితిగతులను సమూలంగా వివరిస్తూ అందరికీ ఆర్థిక స్థితి గతులు మెరుగు పడగానే అన్ని డిఏలు ఇస్తామని తెలపడం పట్ల అపరిస్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం కమిటీ వేయడం పట్ల సంతోశం వ్యక్తం చేస్తున్నాం కమిటీలో మన ఉమ్మడి జిల్లా మంత్రివర్యులు మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం మన జిల్లా ఉద్యోగుల అదృష్టంగా కూడా భావిస్తున్నామని మన టిఎన్జీవోలరాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ కూడా మన జిల్లా వాస్తవ్యులేనని అపరిస్కృతంగా ఉన్న సమస్యలన్నీ మన రాష్ట్ర అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మారం జగదీశ్వర్ ముజీబు ద్వారా కమిటీ దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటేనే మన సమస్యలు పరిష్కారం అవుతాయని సంఘ నాయకులుగా మేము కూడా జవాబుదారితనంగా పనిచేస్తామన్నారు. కార్యవర్గ సమావేశం లో 2025 క్యాలెండర్ ఆవిష్కరణ గురించి, బదిలీపై వెళ్లిన కార్యవర్గ సభ్యులు స్థానం లో నూతన కార్యవర్గం నియామకం టీఎన్జిఓఎస్ సభ్యత్వ నమోదు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం లక్ష్మణరావు తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు పోలు కిషన్, నాగరాజు , కోశాధికారి పుప్పాల అశోక్ రెడ్డి రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గం రవీందర్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి , .రమేష్, సరిత, రాజేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు హర్మిందర్ సింగ్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి కార్యవర్గ సభ్యులు ధన లక్ష్మి , వెంకట్ రెడ్డి,కె.శ్రీనివాస్, అజ్గర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, పవిత్ర,నాగరాజు, లక్మయ్య కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి విధులకు హాజరుకాని ఎక్సైజ్ సీఐ

**జమ్మికుంట,డిసెంబర్ 16(నినాదం న్యూస్):**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలో, మున్సిపాలిటీ పరిధిలో గుడుంబా ఏరులై పారిన, వైన్ షాపులలో పర్మిట్ అనుమతి లేకున్నా ఇష్ట రాజ్యాంగ నడిపిస్తున్న, పట్టణంలోని పలు వైన్ షాపుల ముందు ఇష్టారాజ్యంగా పార్కింగ్ పెట్టడం వలన వాహనదారులు చాలా ఇబ్బందులు గురవుతున్నారు ఎక్సైజ్ అధికారులు మాత్రం వీటిని చూసి చూడనట్లుగా నిమ్మకు నిరేత్తినట్లుగా ఎక్సైజ్ అధికారులు ఉంటున్నారని సామాజిక సేవా కార్యకర్త సిలివేరు శ్రీకాంత్ అన్నారు. తను పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ గుడుంబా త్రాగడం వలన ప్రాణాలు కోల్పోతున్న గుడుంబా స్థావరాలపై నామమాత్రంగా దాడులు నిర్వహిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి గుడుంబా స్థావరాలపై,అనుమతులేని పర్మిట్ రూములు నిర్వహిస్తున్న వైన్ షాప్ లపై చర్యలు తీసుకోవలని సామజిక సేవ కార్యకర్త శ్రీకాంత్ కోరారు. నామమాత్రంగా విధులకు హాజరై రిజిస్టర్ లో సంతకాలు చేస్తూ వారి విధుల్లో ఉండగా సొంత పని చూసుకుంటున్నారని జమ్మికుంట పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. నెల రాగానే జీతాలు వారి అకౌంట్లో పడుతున్నాయి. కానీ విధులు సరిగ్గా చేయడం లేదు ఫిర్యాదు ఇవ్వటానికి ఎంతోమంది ఎక్సైజ్ కార్యాలయానికి వెళ్ళగా, సిఐ, ఎస్సై కుర్చీలు ఖాళీగా కనబడుతున్నాయి. ఎక్సైస్ సిబ్బందిని అడగగా డ్యూటీ మీదనే వెళ్లారని చెప్తున్నారు.

## సీఎం కప్ పోటీలతో వెలుగులోకి క్రీడాకారులు

**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం న్యూస్ ):**



చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 పోటీలతో గ్రామీణ ప్రాంతాల్లోని మెరికల్ లాంటి ఎందరో క్రీడాకారులు వెలుగులోకి వస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సోమవారం ప్రారంభమైన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు ఆమె జ్యోతి ప్రజల చేసి, ఒలంపిక్ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడాజ్యోతిని వెలిగించి, గాలిలో బేలూన్ లను వదిలిపెట్టి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి ప్రారంభించిన సీఎం కప్ పోటీలకు క్రీడాకారుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో జిల్లా జట్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి చాంపియన్గా ఎదిగి జిల్లా పేరును నిలుపాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నదని అందులో భాగంగానే సీఎం కప్ క్రీడలను పంచాయితీ స్థాయి నుంచి నిర్వహించడం గర్వకారణమన్నారు. గ్రామం నుంచి ప్రపంచానికి విజేతల రూపకల్పన అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రీడలను నిర్వహిస్తుం దన్నారు. త్వరలోనే క్రీడా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు నూతన క్రీడా పాలసీని సైతం రూపొందిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, జూడో, బేస్ బాల్, అర్చరి పోటీల్లో తొలి రోజున నిర్వహించగా సుమారు 2000 మందికి పైగా క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సి.సి.ఎస్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తిరుపతయ్య(51) సోమవారం గుండె పోటు తో మృతి చెందారు. గుండెపోటు రావటంతో తిరుపతయ్యను కాగజ్నగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు తిరుపతయ్య ను వైద్య పరీక్షలు నిర్వహించి అతను మరణించినట్లు ధృవీకరించారు. డిఎస్పీ రామానుజన్ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ధైర్యం చెప్పారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, తిరుపతయ్య అంత్యక్రియ ల నిమిత్తం తక్షణ సహాయం కింద అతని కుమారుడికి రూ.30,000 లు డీఎస్పీ అందజేశారు. పోలీస్ శాఖ నుండి రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరలో అందజేస్తామని వారి కుటుంబ సభ్యులకు డిఎస్పి తెలిపారు. తిరుపతయ్య మృతదేహాన్ని స్వగ్రామమైన జమ్మికుంట కు తరలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

### -మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ/రూరల్ ,డిసెంబర్ 15 (నినాదం న్యూస్):**

గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ రూరల్ పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. రూరల్ పరిధిలోని గుడిబండ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో పిఎసిఎస్ 22 లక్షలతో ఏర్పాటుచేసిన నాలుగు షాపులను ప్రారంభించడంతో పాటు, సిఆర్ఆర్ నిధులు 70 లక్షల రూపాయలతో కాపుగలనుండి గుడిబండ వరకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కాపుగల్లు గ్రామంలో నాబార్డు నిధులు 76 లక్షల రూపాయలతో పిఎసిఎస్ గౌడన్ ప్రారంభించారు. అనంతరం తొగరాయి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు పదిలక్ష రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం చిమిర్యాల గ్రామంలో నిధులు రూ 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం కు శంకుస్థాపన, సి ఆర్ ఆర్ నిధులు రూ 49 లక్షలతో చిమిర్యాల నుండి కొత్తగూడెం రహదారి శంకుస్థాపన, ఎం ఆర్ ఆర్ నిధులు 52 లక్షలతో చిమిర్యాల నుండి మంగలి తండా వరకు రహదారి శంకుస్థాపన చేసారు. రెడ్లకుంట గ్రామంలో ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులు రూ 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టి పి సి సి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు, మండల ముఖ్య నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా దేవరకొండను అభివృద్ధి చేయాలి : ఎమ్మెల్యే బాలునాయక్

**చింతపల్లి, డిసెంబర్ 16 ( నినాదం న్యూస్):**



దేవరకొండ నియోజ కవర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. దేవరచర్ల దేవాలయంలో వెలిసిన శివలింగం మీద 365 రోజుల పాటు నిరంతరం కొండల నుంచి అభిషేకం మాదిరిగా నీళ్లు పడతాయని తెలిపారు. అదేవిధంగా వైజాగ్ కాలనీలో ప్రకృతి రమణీయతను తిలకించడానికి, పడవలలో ప్రయాణం చేయడానికి యాత్రికులు భారీ సంఖ్యలో వస్తుంటారని ఆయన చెప్పారు. దాంతోపాటు దేవరకొండ ఖిల్లా ప్రాంతం ప్రపంచ ప్రసిద్ధిగాంచినట్లు ఆయన అన్నారు.

# బోన్ సూప్ తాగితే..!

చలికాలంలో సహజంగానే మనం మన శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటాం. అందుకు గాను అనేక మార్గాలను అనుసరిస్తుంటాం. అలాగే డైట్‌లోనూ అనేక మార్పులు చేసుకుంటాం. మనం తీసుకునే కొన్ని రకాల ఆహారాలు మన శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు ఎంతగానో దోహదపడతాయి. ఇక చలికాలంలో చాలా మంది వేడిగా ఉండే ఆహారాలను తింటుంటారు. ముఖ్యంగా కారం, మసాలాలు, ఘాటుగా ఉండే పదార్థాలను తింటారు. దీంతో కఫం కరిగిపోతుంది. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపమనం లభిస్తుంది. అయితే చలికాలంలో కచ్చితంగా బోన్ సూప్‌ను తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. చలికాలంలో బోన్ సూప్ తాగడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీంతో అనేక లాభాలు కలుగుతాయి.




**చర్మం ఆరోగ్యంగా ఉంటుంది..**

పోషకాలతో నిండిన ఆరోగ్యవంతమైన ఆహారంగా బోన్ సూప్‌ను చెప్పవచ్చు. ఈ సూప్‌తో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. మటన్ బోన్స్‌ను బాగా ఉడికించి ఆ సూప్‌ను తాగుతంటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఎముకలు, మజ్జ, టెండాన్లు, చర్మం, లిగమెంట్లను ఎక్కువ సమయం పాటు ఉడికించడం వల్ల వాటిలోని పోషకాలు బయటకు వస్తాయి. అలాంటి సూప్‌ను తాగితే మనకు పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా బోన్ సూప్‌లో గ్లైసీన్, ఆర్జినీన్, ప్రోలీన్ తదితర అమైనో యాసిడ్లు, విటమిన్లు, మినరల్స్, గ్లూకోజమైన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఆరోగ్యకరమైన కణజాల నిర్మాణానికి సహాయ పడతాయి. బోన్ సూప్‌లో కొల్లాజెన్ అనే ప్రోటీన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా చలికాలంలో చర్మం పగలకుండా చూస్తుంది.

**జీర్ణ సమస్యలకు..**

అజీర్తి, విరేచనాలు, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు బోన్‌సూప్‌ను తాగితే మంచిది. దీంతో జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శరీరానికి అనేక పోషకాలు లభిస్తాయి. జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే బోన్‌సూప్‌లో ఉండే కొల్లాజెన్ చర్మ కణజాలం తయారీకి ఉపయోగపడుతుంది. దీంతో చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుంది. అలాగే సాగే గుణం పెరిగి యవ్వనంగా కనిపిస్తారు. బోన్‌సూప్‌ను తాగడం వల్ల ఎముకల ఆరోగ్యానికి అవసరం అయిన పోషకాలు లభిస్తాయి. దీంతో ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

**ఇమ్యూనిటీకి..**



కండర పటుత్వంలో కీలకపాత్రను పోషించే అమైనో యాసిడ్ గ్లైసీన్. కణాల్లోకి శక్తిని ప్రవహింపచేసి కండరాలకు శక్తిని ఇచ్చే ఈ పోషకం తగ్గితే కండరాలు క్షీణించి, కండర నష్టం కూడా జరుగుతుంది. కాబట్టి ఈ అమైనో యాసిడ్ పుష్కలంగా లభించే బోన్ సూప్ తీసుకోవడం వల్ల కండరాలను బలపరుచుకోవచ్చు. యాంటీ ఆక్సిడెంట్ గ్లూటాథియోన్ శరీరంలోని విషాలను సమర్థంగా హరించే డిటాక్సిఫయింగ్ ఏజెంట్. ఈ యాంటీ ఆక్సిడేంట్ బోన్ సూప్‌లో లభిస్తుంది. ఈ సూప్‌తో పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఫలితంగా ఇమ్యూనిటీ మరింత బలపడుతుంది.

బోన్ సూప్‌లోని అమైనో యాసిడ్లు ఇన్హిబిటరీ న్యూరోట్రాన్స్‌మిటర్లలా పనిచేస్తాయి. ఇవి నిద్రకు, స్పష్టమైన ఆలోచించగలిగే, నిర్ణయాలు తీసుకోగలిగే సామర్థ్యానికి, జ్ఞాపకశక్తికి తోడ్పడే హార్మోన్ల ఉత్పత్తిని పెంచుతాయి. ఇలా ఎముకల సూప్ మనకు ఎంతగానో మేలు చేస్తుంది. కనుక దీన్ని ఈ సీజన్‌లో తీసుకోవడం మరిచిపోకండి.

## జొన్న లడ్డు



జొన్న పిండి: ఒక కప్పు,
బెల్లం: అర కప్పు,
పల్లీలు: అర కప్పు,
నెయ్యి: పావు కప్పు,
యాలకుల పొడి: అర టీస్పూన్.

**తయారీ విధానం**

స్టవ్‌మీద పాన్‌పెట్టి పల్లీలను దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో పావుకప్పు నెయ్యి వేసి, వేడయ్యాక జొన్న పిండి జోడించి పచ్చివాసన పోయేవరకు సన్నని మంటమీద వేయించాలి. ఇప్పుడు ఒక మిక్సీ జార్ తీసుకుని వేయించిన పల్లీలు, జొన్నపిండి, బెల్లం వేసి మెత్తగా మిక్సీ పట్టి ఒక ప్లేట్లో తీసుకోవాలి. పిండి మిశ్రమంలో మిగతా నెయ్యి, యాలకుల పొడి వేసి బాగా కలిపి లడ్డూలు చేసుకుంటే కమ్మటి జొన్న మిఠాయి సిద్ధం.

# నిద్రపోలేకపోతున్నారా?

## అయితే ఈ ఆయుర్వేద టీ తాగండి



అశ్వగంధ, అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన ఆయుర్వేద మూలికగా ప్రసిద్ధి చెందింది. దీని నుండి తయారయ్యే అశ్వగంధ టీ తరచుగా ఆరోగ్యాన్ని పెంపొందించే పానీయంగా పరిగణించబడుతుంది. అశ్వగంధ టీ ఒక పురాతన ఆయుర్వేద పానీయం. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది అశ్వగంధ మొక్క యొక్క వేరు నుండి తయారు చేయబడుతుంది. ఇది భారతదేశం, ఉత్తర ఆఫ్రికాకు చెందినది. అశ్వగంధ ఒక అడాప్టోజెన్, అంటే ఇది శరీరం ఒత్తిడిని నిర్వహించడానికి సహాయపడుతుంది.

**అశ్వగంధ టీతో ఆరోగ్య ప్రయోజనాలు:**

ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది: అశ్వగంధ టీ ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. స్ట్రెస్ రిలీఫ్ టీగా ఇది చాలా మందికి ప్రియం.





**అశ్వగంధ టీని ఎలా తయారు చేయాలి:**

ఒక కప్పు నీటిని మరిగించి, అందులో 1/2 టీస్పూన్ అశ్వగంధ పొడిని కలపండి. 5-10 నిమిషాలు ఉడకబెట్టండి. వడపోసి త్రాగాలి. రుచి కోసం తేనె లేదా నిమ్మరసం జోడించవచ్చు. రోజుకు 1-2 కప్పుల అశ్వగంధ టీ తాగవచ్చు.

**నిద్రను మెరుగుపరుస్తుంది:**


అశ్వగంధ టీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో, నిద్రలేమిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులోని నేచురల్ కంపౌండ్స్ శరీరాన్ని ప్రశాంతంగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తి పెంపు: శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లతో అశ్వగంధ టీ ఇమ్యూన్ సిస్టమ్ ను మెరుగుపరుస్తుంది. దాని రెగ్యులర్ ఉపయోగం శారీరక , మానసిక స్థితిని మెరుగుపరచగలదు. అశ్వగంధ టీ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది.

**రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది:**




అశ్వగంధ టీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అశ్వగంధ టీ హార్మోన్లను సమతుల్యం చేయడంలో, ముఖ్యంగా థైరాయిడ్ సమస్యల్ని తగ్గించడంలో సహాయపడుతుంది. "పుట్ట గొడుగులు తింటున్నారా? ఈ విషయాలు తెలుసుకోండి!!" మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది: అశ్వగంధ టీ జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక చురుకుదనాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా ఇది హృదయ ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది.

**క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది**



కొన్ని అధ్యయనాలు అశ్వగంధ టీ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. అశ్వగంధ టీ సాధారణంగా సురక్షితం అయినప్పటికీ, గర్భిణీ లేదా పాలిచ్చే స్త్రీలు మరియు కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్న వ్యక్తులు దీనిని ఉపయోగించే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

**శరీర శక్తి పెంపు :**

శరీర కండరాలను బలోపేతం చేయడంలో అశ్వగంధ టీ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది వ్యాయామం చేసే వారికి ఎంతో ఉపయోగకరం. అశ్వగంధ టీ శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడుతుంది.

నినాదం మార్కెట్

### మూడు నెలల కనిష్టానికి

## నవంబర్ టోకు ద్రవ్యోల్బణం.. !




ఆహార ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టడంతో నవంబర్ టోకు ద్రవ్యోల్బణం మూడు నెలల కనిష్ట స్థాయి 1.89 శాతానికి తగ్గింది. దీంతో 2025 ఫిబ్రవరిలో ఆర్బీఐ తన రెపోరేట్ 0.25 శాతం తగ్గించవచ్చునని ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. అక్టోబర్ నెల హోల్ సేల్ ద్రవ్యోల్బణం 2.36 శాతంగా నమోదైంది. గతేడాది నవంబర్ హోల్ సేల్ ద్రవ్యోల్బణం 0.39 శాతం. ఈ ఏడాది ఆగస్టులో టోకు ద్రవ్యోల్బణం 1.25 శాతం. అక్టోబర్ ఆహార ద్రవ్యోల్బణం 13.54 శాతం ఉంటే, నవంబర్ నెలలో 8.63 శాతానికి పడిపోయింది. కూరగాయల ధరలు అక్టోబర్ నెలలో 63.04 శాతం కాగా, నవంబర్ నెలలో 28.57 శాతానికి తగ్గాయి. ప్రత్యేకించి బంగాళా దుంపల ధరలు 82.79 శాతంగా కొనసాగుతుండగా, ఉల్లిగడ్డల ధరలు 2.85 శాతం తగ్గాయి. ఫ్యుయల్ అండ్ పవర్ ద్రవ్యోల్బణం 5.79 శాతం నుంచి 5.83 శాతానికి పెరిగింది. తయారీ వస్తువుల ధరలు కూడా 1.50 శాతం నుంచి రెండు శాతం పెరిగాయి.

## మార్కెట్‌లో ప్రతికూల పవనాలు.. నష్టాల్లో ముగిసిన సూచీలు..



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో ప్రతికూల పవనాల నేపథ్యంలో మార్కెట్లు ప్రారంభంలోనే నష్టాల్లో మొదలయ్యా. ఈ వారంలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ రేట్‌ని ప్రకటించనున్నది. ఈ క్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 82,000.31 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,116.44 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 81,551.28 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 384.55 పాయింట్లు పతనమై.. 81,748.57 వద్ద ముగిసింది. నిఫ్టీ 100.05 పాయింట్లు పతనమై.. 24,668.25 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,220 షేర్లు పురోగమించగా.. 1748 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టైటాన్ కంపెనీ, టీసీఎస్, హిందాల్కో ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్, బీపీసీఎల్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున పెరిగాయి. సెక్టార్లలో, రియల్టీ ఇండెక్స్ 3శాతం, మీడియా ఇండెక్స్ 1.5 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం లాభపడ్డాయి. ఐటీ, మెటల్, ఆయిల్, గ్యాస్ 0.5 నుంచి ఒకశాతం వరకు పతనమయ్యాయి.

## తగ్గుతున్న బంగారం ధరలు.. తులం ఎంతంటే..



ఆ మధ్య వరుస షాకులు ఇచ్చిన బంగారం.. ఇప్పుడు భారీగా దిగొచ్చింది. మూడ్నాలుగు రోజులుగా కిందకు వస్తున్న పసిడి ధరలు ఇవాళ మరింత తగ్గాయి. పసిడిని ఇష్టపడే మహిళలకు ఇది సూపర్ న్యూస్ అనే చెప్పాలి. ముఖ్యంగా గత రెండ్రోజులుగా రేట్లలో భారీ మార్పు నమోదైంది. డిసెంబర్ 16 సోమవారం నాడు రూ.1,000 మేరకు బంగారం ధర తగ్గడం విశేషం. మొన్నటి వరకు రూ.80 వేల మార్క్‌ను దాటేందుకు పరుగులు పెట్టిన గోల్డ్ ఇప్పుడు రూ.77 వేలకు సమీపంలోకి వచ్చేసింది.

పోటీపడుతున్న వెండి

పసిడి ధరలు గత మూడ్రోజులుగా భారీగా తగ్గుతూ వస్తున్నాయి. ఈ రెండ్రోజుల్లోనే ఏకంగా మూడు వేల రూపాయల దాకా తగ్గడం గమనార్హం. సోమవారం నాడు చూసుకుంటే.. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71 వేల 540గా ఉంది. అదే 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.78,030గా నమోదైంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.71,390గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేట్ రూ.77,880 పలుకుతోంది. ధరల తగ్గుదల విషయంలో బంగారంతో వెండి పోటీపడుతోంది. గత రెండ్రోజుల్లో సిల్వర్ రేట్స్ రూ.4,100 మేరకు తగ్గాయి. హైదరాబాద్‌లో ఇప్పుడు కిలో వెండి రూ.99,990 పలుకుతోంది.

# వచ్చే జనవరి నుంచి మ్యాగీ ధర పెరిగే ఛాన్స్.. కారణమిదేనా..?



ఇండియన్స్ ఎక్కువగా వినియోగించే రెండు నిమిషాల మ్యాగీ నూడుల్స్ ధరలు త్వరలో పేరిగే ఛాన్స్ ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఈ మార్పు జనవరి 1, 2025 నుంచి అమల్లోకి వస్తుందని అంటున్నారు. ఆదాయపు పన్ను చట్టం కింద నోటిఫై చేస్తే తప్ప డబుల్ టాక్సేషన్ అవాయిడెన్స్ అగ్రిమెంట్ (%ణుూూా%) అమలు చేయడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు తెలిపింది. కోర్టు నిర్ణయం తర్వాత, స్విస్ కంపెనీలు ఎక్కువగా ప్రభావితమవుతాయి. దీంతో డివిడెండ్‌లపై ఎక్కువ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కంపెనీలు ఎక్కువ పన్నులు చెల్లిస్తే, అవి తమ ఉత్పత్తుల ధరలను కూడా మరింత పెంచుతాయి.

ఈ సమస్య DTAA" MFN నిబంధన స్వయంచాలకంగా అమలు చేయబడదని పేర్కొన్న సుప్రీంకోర్టు 2023 తీర్పుకు సంబంధించినది. ఈ సెక్షన్ అమల్లోకి రావాలంటే భారత్ స్పష్టమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. స్విట్జర్లాండ్ ఈ వివరణను వ్యతిరేకించింది. ఇది భారతదేశం అనుకూలమైన పన్ను ఒప్పందాలు ఉన్న దేశాలకు అందించే ప్రయోజనాలను దేశానికి దూరం చేసిందని తెలిపింది. ఈ క్రమంలో స్లోవేనియా, లిథువేనియా వంటి దేశాలతో భారతదేశం మెరుగైన సంబంధాలను కొనసాగిస్తుంది.

**అధిక డివిడెండ్ కారణంగా..**

ఈ క్రమంలోనే స్విట్జర్లాండ్ ఇటీవల భారత్ విషయంలో MFN నిబంధనను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించుకుంది. దీంతో నెస్లే, ఇతర స్విస్ సంస్థలు ఈ నిర్ణయం భారాన్ని భరించవలసి ఉంటుంది. %వీఖీచీ% నిబంధన ఇకపై అమలులో లేనందున, ఈ కంపెనీలు 10 శాతం వరకు అధిక డివిడెండ్ పన్ను రేటును ఎదుర్కొంటాయి. అంతకుముందు వారు 5 శాతం తక్కువ రేటును ఎదుర్కొన్నారు. తక్కువ పన్ను రేటు కోసం నెస్లే అప్పీల్ చేసింది. అయితే సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఫలితంగా పన్ను బాధ్యతల పెరుగుదల నెస్లే లాభాలను తగ్గిస్తుంది. ఈ క్రమంలో భారతదేశంలో దీని ధరల వ్యూహాలను సర్దుబాటు చేయవలసి వస్తుంది. ఇంతకు ముందు 2022లో మ్యాగీ ధరను రూ.2 పెంచింది. జనవరి 2025 నుంచి భారతదేశం కోసం MFN నిబంధనను ఉపసంహరించుకో వాలని స్విట్జర్లాండ్ యోచిస్తోంది. ఇది 1994లో స్థాపించబడింది. ఈ నిబంధన ప్రకారం స్విస్ కంపెనీలు తక్కువ పన్ను రేట్లతో సహా ప్రాధాన్య వాణిజ్య నిబంధనల నుంచి ప్రయోజనం పొందాయి. MFN హోదా లేకుండా స్విస్ కంపెనీలు భారతీయ ఆదాయ వనరుల నుంచి వచ్చే డివిడెండ్‌లపై 10 శాతం వరకు పన్ను విధించవచ్చు. ఇది ప్రస్తుత రేటు కంటే చాలా ఎక్కువ కావడం విశేషం.

నినాదం



## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, డిసెంబర్ 16(నినాదం):** ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష ప్రశాంతం

### -పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



**పెద్దపల్లి,డిసెంబర్ 16(నినాదం న్యూస్):** విజయవంతంగా కొనసాగుతున్న గ్రూప్-2 పరీక్షలు కమీషనరేట్ పరిధిలో రెండవ రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ప్రశాంత వాతావరణంలో కమీషనరేట్ పరిధి లో 66 పరీక్ష కేంద్రాలలో కొనసాగుతున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు.సోమవారం పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,పలు పరీక్ష కేంద్రాలను సీపీ పరిశీలించి, అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల లోపల మరియు పరిసర ప్రాంతాల నందు క్షుణ్ణంగా పరిశీలించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రతి సెంటర్ వద్ద అభ్యర్థులను ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు,సెల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించడం జరిగిందని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని తెలిపారు. కమీషనరేట్ పరిధిలో 411 మంది పోలీస్ సిబ్బంది మరియు ఇన్స్పెక్టర్, పై ర్యాంక్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి పటిష్టమైన బందోబస్త్ పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.ఇతర పోలీస్ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో,పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం మరియు అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపుకు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్.,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,ఎస్ఐ లక్ష్మణ్, తదితరులు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



**పెద్దపల్లి రూరల్,డిసెంబర్ 16(నినాదం):** మండలంలోని హనుమంతుని పేట గ్రామంలో పూదరి ఐలయ్య 58 వృత్తి రిత్య తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడి తీవ్ర గాయాలు కాగా బాధితుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.గ్రామస్తులు, ఐలయ్యకు చెట్టు పై నుండి పడడంతో కాలు, చెయ్యి విరిగి గాయాలు కావడంతో నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రావు గ్రామస్తులు కోరారు.

## క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

### -జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రసన్న కుమారి



**పెద్దపల్లి,డిసెంబర్ 16(నినాదం న్యూస్):** క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ప్రసన్న కుమారీ అన్నారు.సోమవారం పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ వడ్డెర కాలనీలో నిర్వహిస్తున్న నిక్షయ్ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,డా.అన్నా ప్రసన్న కుమారి ఆకస్మికంగా సందర్శించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి గ్రస్తుల ను గుర్తించుటకు తెమడ పరీక్షలను సేకరించుట,ఎక్స్ రే పరీక్షలు అవసరమైన వారిని పరీక్షకు తరలించుట పై సమీక్షించారు.అలాగే పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు,పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలని సూచించారు.వడ్డెర కాలనీ, బసంతనగర్ లో నిర్వహించిన శిబిరం నందు 37 తెమడ పరీక్షలు,అప్పన్నపేటలో 19 తెమడ పరీక్షలు సేకరించారు.వీటిని క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు టి-హబ్ డయాగ్నోసిస్ కేంద్రానికి పంపించారు.అప్పన్నపేట యందు జరిగిన నిక్షయ్ శిబిరమును టి. బి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కే.వి.సుధాకర్ రెడ్డి పర్యవేక్షించారు.

## విద్యార్థులు చదువు పాటు క్రీడల్లో రాణించాలి



**సుల్తానాబాద్,డిసెంబర్ 16 (నినాదం న్యూస్) :** విద్యార్థులు చదువు పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, టే బుల్ టెన్నిస్ జిల్లా అధ్యక్షులు కోడం అజయ్ లు సూచించారు. సోమవారం ఐపీఎస్ లో పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలను ప్రా రంభించడానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షుడు కోడం అజయ్ లు పాల్గొని ప్రా రంభించారు.ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశా ల నుండి 100 మంది విద్యార్థులు పాల్గొ న్నారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ప్రదా నం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిప ల్ కృష్ణప్రియ,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి బొల్లి స త్యనారాయణ, అసోసియేషన్ కోశాధికారి గోపి కృష్ణ, సహాయ కార్యదర్శి ఇక్బాల్, తిరుపతి,పీ ఈ టీలు ఆసియా,మధు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై అనారోగ్యంతో యువకుని ఆత్మహత్య



**8ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 16, నినాదం న్యూస్.:** పెద్దంపేట గ్రామానికి చెందిన కర్రు సతీష్ (38) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు హైదరాబాదులోని లిక్కర్ గోదామిలో పనిచేస్తున్న సతీష్ మద్యానికి అతిగా మద్యం సేవించడంతో కిడ్నీ దెబ్బ తిన్నది. ఇటీవలే గ్రామానికి వచ్చిన సతీష్ ఆదివారం సాయంత్రం హైదరాబాద్ వెళ్తున్న అని ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళాడు. సోమవారం ఉదయం ఇంటి కి సమీపంలో ద్విచక్ర వాహనం కనిపించడంతో సతీష్ తండ్రి చుట్టూ పక్కల చూడగా ఊరి వేసుకుని కనిపించాడు. అనారోగ్యం బారిన పడి మానసికంగా కుంగి పోయిన సతీష్ ఆత్మహత్య కు పాల్పడినట్టు తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# పందెం కోళ్ళకి గిరాకీ మస్తు

- పందెం కోడి పుంజు 5వేలు
- కోడి పది పిల్లలు ఐదు వేల రూపాయలు
- సంక్రాంతి పండగకు పందెం పుంజులు రెడీ..
- కోదాడ రూరల్ మండలంలో పందెం కోళ్ల పెంపకం



**కోదాడ, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** సంకాంత్రి వచ్చిందంటే గ్రామాలు కళకళలాడుతుంటాయి. ఎక్కడెక్కడో ఉన్నవారంతా సొంతూళ్లకు వస్తుంటారు. మరో ప్రత్యేకత ఏంటంటే... ఎన్ని ఆంక్షలు పెట్టినా, నిషేధాజ్ఞలు జారీ చేసినా రాజకీయ పైరవీలతో కోడి పందేలు కానిచ్చేస్తుంటారు. ఈ పండగ కోసమే ప్రత్యేకంగా పెంచిన పందెం కోళ్లు బరికి సై అంటుంటాయి. బతికినన్ని రోజులు వీటిది దర్జా జీవితం. సామాన్య మానవులకు దొరకని పోషకాహారం పెడతారు. ఎలాంటి లోటూ ఉండదు. అలనాపాలన చూసుకునేందుకు ప్రత్యేకంగా కేర్ టేకర్ ఉంటాడు. ఎన్ని రాజభోగాలు అనుభవించినా సంక్రాంతి వరకే. పండగ వచ్చిందంటే కత్తి కట్టించుకుని బరిలోకి దిగాల్సిందే. ప్రత్యర్థిని చంపాలి లేదా చావాల్సిందే. వాటికి ప్రాణ సంకటం, ప్రజలకు ఆనందం! పందేలు కోట్లలో జరుగుతుంటాయి.

**జాతులను బట్టి ధర...**

పుంజులు వాటి జాతులను బట్టి రూ.5 వేల నుంచి రూ.లక్షకు పైగా అమ్ముడుపోతాయి. పుంజుల రంగులను బట్టి ధరలు నిర్ణయిస్తారు. రంగు ఆధారంగానే పందేలు కుదుర్చుకుంటారని చెబుతారు. కొన్ని ప్రధాన రంగుల్లో ఉన్న జాతి పుంజులకు లక్షల్లో ధర పలుకుతుంది. ఒక కోడి పుంజు తయారీకి మూడు నెలలకు రూ.20 వేల నుంచి 40 వేల వరకు ఖర్చవుతుంది. పందెం కోళ్లలో సేలం కోడికి మంచి డిమాండ్ ఉంది. ఇది లక్షకు పైగా ధర పలుకుతుంది. తెల్ల నెమలి కోడి పుంజు రూ.35 వేలు, కాకి నెమలి రూ.25 వేల నుంచి 30 వేలు, కాకి డేగ రూ.20 వేల నుంచి 25 వేలు, పూస నెమలి రూ.30 వేలు, డేగ రూ.25 వేల చొప్పున ధరలు పలుకుతున్నాయి. మేలు జాతి పందెం కోళ్లు రూ.50 వేల నుంచి లక్షన్నర వరకు ఉన్నాయి. ఉభయ గోదావరి, కృష్ణా తదితర జిల్లాలో ఏడాది నుంచే వేలాది రూపాయలు ఖర్చు చేసి పుంజులను తయారు చేస్తారు. తిరుపతి జిల్లాకు చెందినవారు తమిళనాడులో కృష్ణగిరి, సేలం ప్రాంతాల్లో వారపు సంతల్లో పందెం కోళ్లను ఏరికోరి తెచ్చుకుంటారు. బెడస, వర్లా, సేతం జాతులతో పాటు డేగ, కాకి, నెమలి, వంటి రకాలను కొనుగోలు చేస్తారు.

**కోదాడ రూరల్ మండలంలో సైతం పెంపకం...**

రాష్ట్ర సరిహద్దు కావడం తో అనేకమంది ఆంధ్ర నుండి వచ్చి పందెం కోళ్లను కొనుక్కుని వెళు తుంటారు. దీంతో పందెం కోళ్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. దీనిని వ్యాపారంగా చేసుకుని కొంతమంది రైతులు ఆర్థికంగా ఎదుగుతున్నారు. మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన పూర్ణ తనకున్న కొంత స్థలంల రేకుల షెడ్లను ఏర్పాటు చేసుకొని పందెం కోళ్లను, పెట్టాలను పెంచుతున్నారు. పెరిగిన పందెం కోడిపుంజులను 5000, పొదిగిన పెట్టలను 5000 రూపాయలు వరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. మొదటగా విజయవాడలో ఉంటున్న తన స్నేహితుడు వద్ద నడి 25 వేల రూపాయలతో15 పందెం కోళ్లను తీసుకొచ్చినట్టు తెలిపాడు. కొన్ని నెలల తర్వాత అవి 75 పైగా కోళ్లు కావడంతో వాటిలో కొన్ని వాటిని అమ్మడంతో 50 వేల రూపాయలు వచ్చినట్లు తెలిపాడు. వాటి రక్షణ కోసం ఇనుప కంచెను ఏర్పాటు చేస్తామని తెలిపారు. పిల్లలు పుట్టగానే వాటికి వ్యాక్సిన్ వేస్తే 45 రోజులు వరకు ఇలాంటి రోగాలు రావని తెలిపాడు.అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో నుండి ఇళ్లల్లో పెంచుకోవడానికి జాతి కోళ్లు కావాలి అని వస్తున్నారని వారికోసం జాతి కోడి పది పిల్లలు కలిపి 5000 రూపాయలకు విక్రయిస్తున్నట్లు తెలిపాడు. మా కోళ్ల ఫారంలో ఎక్కువగా పొదిగిన కోడి, పది పిల్లలను కొనడానికి అనేకమంది వస్తున్నారని తెలిపాడు. జాతి కోళ్ళు కావడంతో గ్రామస్తులు వీటిని కొనడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.

## సింగరేణి కార్మికులు సొంతింటి పథకం అమలుకై పోరాటాలకు సిద్ధం

- సింగరేణి కార్మికుల సొంతింటి పథకం అమలుకై పోరాటాలకు సిద్ధం కండి : సీఐటీయు



**8ఇంక్లైన్ కాలనీ,డిసెంబర్ 16,నినాదం న్యూస్.:** ఈ రోజు రామగుండం-2 ఏరియాలోని ఓసిపి త్రీ కృషి భవన్ నందు గోడపత్రులు విడుదల చేయడం జరిగింది, సంవత్సరాల కాలంగా ఎదురుచూస్తున్నటువంటి ప్రధాన సమస్యలు సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకము అమలు చేయాలని తద్వారా పెరాక్స్ మీద ఇన్కమ్ టాక్స్ మాఫీ కూడా జరుగుతుందని ఇట్టి సొంత ఇంటి పథకం ద్వారా సంస్థకు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆదాయ భారం లేకుండా చేయవచ్చునని,సింగరేణి సంస్థ లో 35 సంవత్సరాలకు పైగా పనిచేసే కార్మికులు రిటైర్మెంట్ అయిన తర్వాత వచ్చిన డబ్బులలో ఇంటి నిర్మాణం కోసమే డబ్బులు పూర్తిగా ఖర్చు చేసుకోవాల్సి వస్తుందని వృద్ధాప్యంలో కూడా ఆర్థిక పరిస్థితులతో ప్రశాంతతలేని జీవితాన్ని అనుభవించాల్సి వస్తుందని సొంత ఇంటి అమలు ద్వారా మాత్రమే ఈ సమస్య పరిష్కారం అవుతుందని, అలాగే మారుపేర్లతో సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వాల్ పోస్టర్లు విడుదల చేసి కరపత్రాలు పంచుతూ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు చేసినటువంటి వాగ్దానాలు గుర్తు చేస్తూ, సొంతింటి కల, ఇన్కమ్ టాక్స్ మాఫీ వంటి హామీల వల్ల కోల్ బెల్ట్ ప్రాంతాలలో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టారని, సింగరేణి ఎన్నికల ముందు కార్మిక సంఘాలకు ప్రధాన ఎజెండాగా ఉన్న సొంత ఇంటి పథకము ఇప్పుడు గెలిచిన గుర్తింపు సంఘం ఇచ్చిన హామీలు మరిచి స్ట్రక్చర్ సమావేశాలలో ఈ అంశాలు పెట్టి చర్చించకపోవడం కార్మికులను మోసం చేసినట్టేనని కావున హామీలను నెరవేర్చుకునే విధంగా కార్మిక లోకం ఉద్యమంలో కలిసి రావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ( సీఐటీయు ) ఆర్జీ - టు బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ కోరారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకన్న, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ వినేష్,భూమయ్య,సంతోష్,కిషోర్,సంపత్,నాగార్జున పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ సర్కార్



**మంథని డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షతో సాధించుకున్న తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ సర్కార్ దెబ్బతీస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధూకర్ అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటనరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన గడ్డ రామగిరి గడ్డ అని, ఇక్కడి తెలంగాణ చౌక్ నుంచే సింగరేణి కార్మికులు ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎప్పుడు జేఏసీ పిలుపునిచ్చినా రామగిరి గడ్డ మీదనుంచే ఈ ప్రాంతానికి తెలంగాణ వాదాన్ని వినిపించారని ఆయన అన్నారు. తెలంగాణ వీరవనిత తెలంగాణ తల్లి రూపు మార్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో రూపుదిద్దుతున్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం విడ్డూరంగా ఉందని, ఎవరైనా గొప్పగా తయారు చేయాలనే ఆలోచన చేస్తారే కానీ పాత పద్దతి అంటూ తల్లిని కూడా అలాగే చూపించడం సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌కే సాధ్యమైందన్నారు. ఒకప్పుడు మంథని ప్రాంతంలో జై తెలంగాణ అనేందుకు భయపడే వాళ్లని, అలాంటి ప్రాంతంలోనే ఆనాడు ఉద్యమ సమయంలో రూపుదిద్దుకున్న తెలంగాణ వీరవనిత, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరుగుతుందని, ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా విగ్రహ ఏర్పాటుకు శంఖుస్థాపన కార్యక్రమానికి తెలంగాణవాదులు, సింగరేణి కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పది



**మంథని డిసెంబర్ 16 (నినాదం న్యూస్ ):** యేసుక్రీస్తు మానవులపైన చూపించిన ప్రేమ, త్యాగం వెలకట్టలేనిదని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. సోమవారం మంథని మండలం లోని ఎక్లాస్ పూర్, నెల్లిపల్లి, సూరయ్యపల్లి గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్య గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తనపవిత్రతనుచాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించదగినవన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్థన మందిరం పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయరాజు, కలువల శామ్యూల్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేష్, ఈర్ల సదానందం, అడిచర్ల కరుణాకర్, నాగరాజు పాల్గొన్నారు.

### మంత్రివర్గ విస్తరణలో

## ఎమ్మెల్యే కోమటిరెడ్డికి చోటు కల్పించాలి



**చౌటుప్పల్ డిసెంబర్ 16(నినాదం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో చేపట్టబోయే క్యాబినెట్ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక రమేష్ గౌడ్ కోరారు. మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయగల సత్తా గల నాయకుడు అంటే రాజగోపాల్ రెడ్డి అని ఆమె అన్నారు. గతంలో ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా చేసిన అనుభవం ఉన్న మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డిని ఈ ప్రాంతాన్ని సేవ చేసేందుకు ప్రజలు గెలిపించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని మంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని ఆమె తెలిపారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్లే దిశగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రత్యేక పాత్ర పోషించిన రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తున్నారని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక సీట్లు గెలిపించిన సత్తా ఉన్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని,ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రజల మనిషి, అభివృద్ధి ప్రదాత, నిరంతరం ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తిత్వం ఉన్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని వారికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గంలో చోటు కల్పించి ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానికం కోరుకుంటుందని పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ గారు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన ఆల్ఫోర్స్ విద్యార్థులు

### -ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్ డిసెంబర్ 16(నినాదం న్యూస్):** పోటీ ఏదైనా ఆల్ఫోర్స్ విద్యార్థులే ముందు వరుస లో ఉంటున్నారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధి నే త వి నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లాస్థాయి సైన్స్ ఫె యిర్ లోసుల్తానాబాద్ పాఠశాలకుచెందిన విద్యా ర్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వై యోగేష్, గోపతి త్రిలోచన్ వర్మలను సోమవారం ప్రత్యేకంగాఅభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యా ర్థులకు అన్ని రంగాల్లో తర్ఫీద్ ఇవ్వడంతో విద్యా ర్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమంగా ఎదు గుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యా ర్థులు సైతం కార్పొరేట్ స్థాయికి తగ్గకుండా అద్వి తీయమైన ప్రతిభతో అద్భుతాలు సృష్టిస్తున్నారని అన్నారు.గణితశాస్త్రం సీనియర్ విభాగంలో తొ మ్మిదో తరగతికి చెందిన వై. యోగేష్ ప్రథమ స్థా నంలో నిలువగా సైన్స్ విభాగంలో గోపతి త్రిలోచ న్ వర్మ ద్వితీయ స్థానంలోనిలిచి రాష్ట్రస్థాయి సై న్స్ ఫెయిర్ కు ఎంపీ కావడం అభినందనీయమ న్నారు. అలాగే గతేడాది ఇదే పాఠశాలకు చెందిన ఎం. పూజా శ్రీ అనే విద్యార్థిని సైన్స్ ఫెయిర్ లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసుకొని జ పాన్ లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వించదగ్గ విషయం అన్నారు. కా ర్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకు బృం దం తదితరులు ఉన్నారు.


## సింగరేణి దినోత్సవం సందర్భంగా ఎన్సీఓఏ క్లబ్ నందు లేడీస్ క్లబ్ మహిళలకు ఆటల పోటీలు



**8ఇంక్లైన్ కాలనీ ఆర్జీ2 ఏరియా, డిసెంబర్ 16, (నినాదం న్యూస్):** సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎన్ సి ఓ ఏ క్లబ్ నందు లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈపోటిలలో బాల్ తో, బాంబ్ ఇన్ సిటి, బాల్ క్యాచింగ్, క్రాస్ ద లైన్ తదితర ఆటలను ఆడించారు. ఈ పోటిలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పోటిలలో గెలుపొందిన వారికి 23 వ తేదిన సింగరేణి దినోత్సవం రోజున డా.. ఎపిజే అబ్దుల్ కలాం స్టేడియం నందు జరిగే ప్రధాన వేడుకలలో ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులను అందించడం జరుగుతుంది.ఈకార్యక్రమములో స్పోర్ట్స్ సుపెర్వైజర్ నరేందర్ రెడ్డి, ఎన్ సి ఓ ఏ క్లబ్ లేడీస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాట్నపల్లిలో ఉచిత వైద్య శిబిరం

### -గర్రెపల్లి పీహెచ్సీవైద్యాధికారి అనుదీప్



**సుల్తానాబాద్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** గర్రెపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ ఆ ధ్వర్యంలో సుల్తానాబాద్ మండ లం కాట్నపల్లి గ్రా మంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు.ఈ శిబిరం లో 36 మంది ప్రజలకు బిపి, షు గర్ పరీక్షలు నిర్వహించారు.అనంతరం సిబ్బంది ఇంటింటికితిరిగి క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒ క్కరు సహకరించాలని విస్తృత ప్రచారం చేశారు. క్షయ వ్యాధి అనుమానిత వారి నుండి స్ఫూటం శాంపిల్స్ సేకరించారు.డాక్టర్ ఫారహమకనున్,సూపర్ వైజర్ లు వెంకట రెడ్డి, రోజా,క్షయ వ్యాధి సూపర్ వైజర్. సురేందర్, ఏ ఎన్ఎంకవిత,ఆశాలు విజయ,లావణ్య పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా ప్రాపర్టీ షో

## హైటెక్స్‌లో డిసెంబర్ 20 నుంచి నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన ఎస్బీఐ



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ నగరంలోని గృహ రుణాలు ఆకాంక్షిస్తున్న వారికి శుభవార్త అందించింది. డిసెంబర్ 20, 21, 22 తేదీల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఒక మెగా ప్రాపర్టీ షో నిర్వ హిస్తున్నట్లు ఎస్బీఐ ప్రకటించింది. ఈ షోలో 50కి పైగా ప్రముఖ బిల్డర్లు పాల్గొంటున్నా రని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో ప్రారంభం కానున్న ప్రాజెక్టుల వివరాలను ఈ షోలో తెలుసుకోవచ్చునని తెలిపింది. వివిధ బిల్డర్ల ప్రాజె క్టులను ఒకే చోట పరిశీలించి, తమకు నచ్చిన ఇంటిని ఎంచుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశమని పేర్కొంది. గృహ రుణాలపై ప్రాసెసింగ్ ఫీజు, వడ్డీ రేట్లలో రాయితీలు కూడా అందిస్తున్నట్లుగానూ, ఈ షోలో ఇంటిని బుక్ చేసుకునే వారికి ఈ రాయితీలు వర్తిస్తాయని ఎస్బీఐ ప్రకటిం చింది. గృహ రుణ రంగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న ఎస్బీఐ, వివిధ రకాల గృహ రుణ ఉత్పత్తులను అందిస్తోందనీ. ఆస్తిపై వ్యక్తిగత రుణం (పీ-ఎల్ఏపీ), హోమ్‌లోన్ టాప్-అప్, మ్యాక్స్‌గె యిన్ -హైబ్రిడ్, ఎన్ఆర్ఐ గృహ రుణం వంటివి ప్రాచుర్యం పొందుతున్నాయని వివరిం చింది. తమ యోనో యాప్ ద్వారా కస్టమర్లు బ్యాంక్ బ్రాంచ్‌కి వెళ్లకుండానే గృహ రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చునని, "ఇన్‌స్టా టాప్ అప్ లోన్" ద్వారా ఒక బటన్ క్లిక్‌తో టాప్ అప్ లోన్ పొందవచ్చునని, ఇంకా ఈ సేవల గురించి ప్రాపర్టీ షోలో ఎస్బీఐ ప్రతినిధుల నుండి వివరణాత్మకంగా తెలుసుకోవచ్చనీ బ్యాంకు తెలిపింది. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, 30 నవంబర్ 2024 నాటికి ఎస్బీఐ రూ. 7.95 ట్రిలియన్ల గృహ రుణ వ్యాపారాన్ని నమోదు చేసిందని, హైదరాబాద్ సర్కిల్‌లో రూ. 66,249 కోట్ల గృహ రుణ పోర్ట్‌ఫోలియో ఉందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ. 10,000 కోట్లకు పైగా రుణాలు పంపిణీ చేయబడ్డాయని, ఏప్రిల్'24 - నవంబర్'24 మధ్య కాలంలో 14,575 గృహ రుణాలు, 5,732 టాప్ అప్ రుణాలను మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు.

ప్రజలు తమ కలల ఇంటిని సొంతం చేసుకోవడానికి డిసెంబర్ 20, 21, 22 తేదీల్లో హైటెక్స్‌లో జరిగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా ప్రాపర్టీ షోని తప్పక సందర్శించాలని కోరారు.

# ఐదు గుంటల భూమి కోసమే హత్య చేసిండ్లు

## దేవరాంపల్లి హత్య కేసులో ఐదుగురు నిందితుల అరెస్ట్ - వివరాలు వెల్లడించిన కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఐదు గుంటల భూమి కోసమే దేవరాంపల్లి హత్య జరిగిందని కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం కాటారం మండలం దేవరాంపల్లిలో ఈనెల 14న జరిగిన మారుపాక సారయ్య హత్య కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కాటారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబందించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 14న దేవరాంపల్లిలో మారుపాక సారయ్య హత్యకు గురి కాగా ఆయన కుమారుడు మారుపాక శ్రీరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో మారుపాక సమ్మయ్య, మారుపాక అంజి, మారుపాక లక్ష్మి, మారుపాక స్వప్నతో పాటు ఓ మైనర్‌ను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. కాటారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా దర్యాప్తులో భాగంగా సీఐ నాగార్జునరావు, ఎస్ఐ అభినవ్‌తో పాటు సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి వివరాలను సేకరించడం జరిగిందని తెలిపారు. కేసు విచారణలో భాగంగా ఈ నెల 16 నిందితులను అనుమానించి అదుపులోకి తీసుకోని విచారించగా నేరం అంగికరించారని తెలిపారు. అయితే మృతుడి కుటుంబానికి అతని పాలి వాళ్లు అయిన నిందితులకు మద్య గత కొద్ది రోజులుగా భూ వివాదం ఉందని, వారి తండ్రి సంపాదించిన భూమిని సమానంగా పంచుకోగా, మారుపాక సమ్మయ్య నుండి 2 గుంటలు మారుపాక లక్ష్మి నుండి 3 గుంటలు భూమిని మొత్తం 5 గుంటల భూమిని మృతుడు సారయ్యకు ఇస్తామని గత ఫిబ్రవరి నెలలో గ్రామ పెద్దల సమక్షంలో నిందితులు అంగీకరించారని, కానీ ఆ భూమిని ఇవ్వక పోవడంతో మళ్లీ ఈ నెల 14న గ్రామ పెద్దల సమక్షంలో దేవరాంపల్లిలో పంచాయతి జరిగిందని తెలిపారు. అయితే ఈ పంచాయతిలో నిందితులు ఆ భూమి ఇవ్వడానికి అంగీకరించకపోగా మృతుడి కుటుంబ సభ్యులను చంపాలనే పథకం రచించారు. ఈ క్రమంలో కారం పొడి, ఇనుప సుత్తి, ఇనుప పైపు, గొడ్డలితో మృతుడి మెడ, తల పై విచక్షణా రహితంగా దాడి చేయడంతో పాటు ఫిర్యాది పై కూడా దాడి చేయగా అతను అక్కడి నుండి పారి పోయాడని, సమీపంలోని వాళ్లు ఘటనా స్థలానికి రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారు అయ్యారని తెలిపారు. ఈ హత్య కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి ఛేధించిన సీఐ నాగార్జునరావు, ఎస్ఐ అబినవ్‌తో పాటు సిబ్బంది వెంకటేశం, హరి కుమార్, లవన్, లక్ష్మి రాజు, ప్రసాద్, తిరుపతి, రఘు, జంపన్నలను డీఎస్పీ అభినందించారు.

# అప్పులపై బీఆర్ఎస్ నిజాలు తెలుసుకోవాలి

## ఫార్ములా ఈ-కార్ రేస్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు - కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తారో లేదో తెలియదు... చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుంది - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** ఫార్ములా ఈ-కార్ రేస్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. న్యాయ నిపుణుల సలహా మేరకు గవర్నర్ అనుమతి ఇచ్చారన్నారు. ఫార్ములా-ఈ రేస్‌తో వచ్చిన పెట్టుబడుల లెక్క ఏసిబి తేల్చుతుందన్నారు పొంగులేటి. ఫార్ములా-ఈ రేస్ అవకతవకలపై కేబినెట్ చర్చించిందని.. ఈ కేసులో అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిదేనన్నారు. కేటీఆర్‌ను విచారించేందుకు అనుమతి ఇప్పటికే లభించిందని అరెస్ట్ చేస్తారో లేదో తెలియదని.. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందన్నారు మంత్రి పొంగులేటి. విచారణకు గవర్నర్ అనుమతి ఇస్తూ జారీ చేసిన ఫైల్‌ను సోమవారం రాత్రి, లేదా మంగళవారం సీఎస్.. ఏసీబీకి పంపిస్తారని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ విమర్శలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. అప్పులపై బీఆర్ఎస్ నిజాలు తెలుసుకోవాలని సూచించారు. కార్పొరేషన్ పేరుతో చేసే అప్పులు సైతం ప్రభుత్వం ఖాతాలోకి వస్తాయన్న విషయం కేటీఆర్ తెలుసుకోవాలన్నారు. బి ఆర్ ఎస్ నేతలు మొత్తం లెక్కలు బయటపెట్టాలని.. తెలంగాణకు రూ.7.2 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని పొంగులేటి క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో ఎవరి పాత్ర వారిదేనని, ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం వాళ్ల హక్కు అన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా కొసరుతో కొట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయనతో వ్యక్తిగతంగా కూర్చొని మాట్లాడాలనే కోరిక ఉందన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై ఎలాంటి వ్యతిరేకత లేదని.. వైఎస్ఆర్ సమయంలోనూ ఇలానే ప్రచారం జరిగిందన్నారు. అదానీ విషయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ పాలసీనే రాష్ట్రంలో అమలు జరుగుతుందన్నారు.

# సీఎం కావడంతో ఆయన మార్పు

## జమ్ముకశ్మీర్ సీఎంపై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు



**న్యూఢిల్లీ:** సీఎం అయిన తర్వాత జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రతిపక్షాలకు సంబంధించిన సమస్యలపై ఆయన వైఖరి మారిందని కాంగ్రెస్ విమర్శించింది. ఒక ఇంటర్వ్యూలో ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ ఖండిరచారు. 'ఈవీఎంలకు వ్యతిరేకంగా మాట్లాడిరది సమాజ్‌వాదీ పార్టీ, ఎన్సీపీ, శివసేన (యూబీటీ)లే. ఒమర్ అబ్దుల్లా దయచేసి మీ వాస్తవాలను పరిశీలిం చండి. కాంగ్రెస్ సీడబ్ల్యూసీ తీర్మానం ఈసీఐని మాత్రమే స్పష్టంగా సూచిం చింది. సీఎం అయిన తర్వాత భాగస్వామ్య పార్టీల పట్ల ఈ విధానం ఎందుకు?' అని ఎక్స్ పోస్ట్‌లో ప్రశ్నించారు. కాగా, ఒమర్ అబ్దుల్లా ఆదివారం పీటీఐకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ తరచూ విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఓటింగ్ పద్ధతిని ప్రశ్నించడంలో స్థిరంగా ఒక విధానానికి కట్టుబడి ఉండాలని అన్నారు. గెలిచినప్పుడు సంబరాలు చేసుకుని, ఓడినప్పుడు విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్‌ను ఎద్దేవా చేశారు. ఓటింగ్ పద్ధతిపై నమ్మకంలేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకూడదని సూచించారు. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు స్పందించింది.

## రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

- ఇప్పుడేమో రాజ్యాంగం అంటూ కలవరిస్తోంది
- లోక్‌సభలో దుయ్యబట్టిన మంత్రి నిర్మలా సీతారామన్


**న్యూఢిల్లీ:** కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని కాంగ్రెస్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దుయ్యబట్టారు. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోందని సీతారామన్ మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరపున కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్య్రం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాంగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకొని నిలబడిరది. వాక్ స్వాతంత్య్రాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది. ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు. 'కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతానికి కాదు. అధికారంలో ఉన్నవారిని రక్షించుకోవడానికి.. కుటుంబం కోసం ఈ పక్రియను ఉపయోగించారు' అని వ్యాఖ్యలు చేశారు. ఇందిర అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని నిలిపివేయాలని ప్రయత్నించారని భాజపా చీఫ్, కేంద్రమంత్రి జేపీ నడ్డా విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి అభ్యంతరం వ్యక్తమైంది.

# కుర్రభామలకు నిద్రలేకుండా చేస్తోన్న నేషనల్ క్రష్!



పుష్ప-2 విజయంతో పాన్ ఇండియాలో నేష నల్ క్రష్ రష్మిక రేంజ్ అంతకంతకు రెట్టింపు అయింది. అన్ని భాషల్లోనూ అవకాశాలు వస్తున్నాయి. పుష్ప-2 విజయంతో పాన్ ఇండియాలో నేషనల్ క్రష్ రష్మిక రేంజ్ అంతకంతకు రెట్టింపు అయింది. అన్ని భాష ల్లోనూ అవకాశాలు వస్తున్నాయి. కానీ అమ్మడు మాత్రం సెల క్టివ్‌గా వెళ్తుంది. ఎక్కువగ బాలీవుడ్ సినిమాలపైనే ఫోకస్ పెట్టి పనిచేస్తోంది. అలాగని మిగతా భాషల్ని లైట్ తీసుకోలేదు. అన్ని అంశాలు పరిశీలించి పక్కా హిట్ కొడుతుందంటే సైన్ చేస్తోంది. అయితే రష్మిక ఇలా దూకుడు చూపించడంతో చాలా మంది యంగ్ హీరోయిన్లకు గండి పడుతుంది. వాళ్లకు రావాల్సిన అవ కాశాలు రష్మిక ఎగరేసుకు పోతుందనే వాదన తెరపైకి వస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ యంగ్ బ్యూటీలకు నిద్ర పట్టనివ్వడం లేదు. ప్రస్తుతం రష్మిక ఛావాలో నటిస్తోంది. ఇందులో మహారాష్ట్ర క్వీన్ పాత్రలో నటిస్తుంది. ప్రిన్సెస్ పాత్ర అంటే చిన్న విషయమా ఎంతో స్టార్ డమ్ ఉంటే తప్ప సాధ్యం కాని రోల్ అది. అలాం టిది దర్శకుడు లక్ష్మణ్ ఉట్టేకర్ రష్మికని పిలిచి మరీ ఛాన్స్ ఇచ్చాడు. జాన్వీ కపూర్, సారా అలీఖాన్, అనన్యా పాండే లాంటి భామల్ని కనీసం కన్సిడర్ కూడా చేయకుండా రష్మికని ప్రాజెక్ట్‌కి లాక్ చేసారు. అలాగే సల్మాన్ ఖాన్‌కి జోడీగా సికిందర్ లోనూ రష్మిక నటిస్తోంది. ఇంకా స్త్రీ-2 మేకర్స్ తమ్మా చిత్రం తెరకెక్కిస్తున్నారు. ఇందులో మెయిన్ లీడ్ కి రష్మికనే ఎంపిక చేసారు. ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తున్నాడు. యానిమల్ నుంచి మూడు సినిమాలు రానున్నాయి. వాటన్నింటిలోనూ రష్మిక హీరోయిన్ గా ఫిక్సైపోయింది. సాధారణంగా సీక్వెల్స్ వచ్చే సరికి హీరోయిన్లు మారుస్తుంటారు మేకర్స్. కానీ సందీప్ రెడ్డి వంగా మాత్రం ఆ ఛాన్స్ తీసుకోలేదు. ఇలా రష్మిక చేతిలో ఇన్ని హిందీ సినిమాలున్నాయి. రష్మిక గనుక బాలీవుడ్ కి వెళ్లకపోయి ఉంటే వీటన్నింటిలో ఒక్కో ప్రాజెక్ట్ లో ఒక్కో హిందీ భామ సెట్ అయ్యేది. జాన్వీ కపూర్, సారా అలీ ఖాన్, అలియాభట్, అనన్యా పాండే లాంటి ఆ చిత్రాల్లో అవకాశం ఉండేది. లేదా అక్కడ స్టార్ కిడ్స్‌ను ఆ చిత్రాల ద్వారా లాంచ్ చేసేవారు. రష్మిక ఆ ఛాన్సే లేకుండా చేసింది.

## డెకాయిట్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్?




అడవి శేష్, శృతిహాసన్ జోడిగా స్టార్ట్ అయిన 'డెకాయిట్' మూవీ గ్లింప్స్ గతంలో రిలీజ్ అయ్యింది. దీనికి మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమా షూటింగ్ కూడా స్టార్ట్ అయినా ఎందుకనో మరల హోల్డ్ అయ్యింది. షానీల్ డియో దర్శకత్వంలో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమా స్టార్ట్ అయ్యింది. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కుతోన్న ఈ సినిమాని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. 'యానిమల్' మూడు భాగాల్లోనూ రష్మిక ఫిక్సైపోయింది! అడివి శేష్ ఓ వైపు 'గూఢచారి 2' సినిమాని కంప్లీట్ చేసే పనిలో ఉన్నారు. అందుకే 'డెకాయిట్' మూవీ హోల్డ్ లో పెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఆలస్యం కావడంతో శృతి హాసన్ మూవీ నుంచి తప్పుకుంది. ఈ విషయాన్ని అధికారికంగా కన్ఫర్మ్ చేసింది. ఆమె మీద తెరకెక్కించిన సన్నివేశాలని కూడా పూర్తిగా తొలగించారు. శృతి హాసన్ స్థానంలో కొత్త హీరోయిన్ ని తీసుకున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి కొత్త పోస్టర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో అడివి శేష్ బ్యాక్ లో హీరోయిన్ ఫేస్ హైడ్ చేశారు. కేవలం కళ్ళు మాత్రమే రివీల్ చేశారు. మంగళవారం ఉదయం 11:30 గంటలకి హీరోయిన్ క్యారెక్టర్ ని రివీల్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఈ హీరోయిన్ లుక్ ని రివీల్ చేయకుండా పోస్టర్ ని రివీల్ చేసి మేకర్స్ సస్పెన్స్ మెయింటేన్ చేసే ప్రయత్నం చేస్తున్న కూడా నెటిజన్లు మాత్రం ఆమె ఎవరనేది ఐడెంటిఫై చేయడానికి ట్రై చేస్తున్నారు. ఆమె మృణాల్ ఠాకూర్ అని చాలా మంది చెబుతున్నారు. శృతి హాసన్ స్థానాన్ని మృణాల్ ఠాకూర్‌తో భర్తీ చేసినట్లు మాట్లాడుకుంటున్నారు. మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా దూసుకుపోతోంది. 'డెకాయిట్' లో ఆమె హీరోయిన్ అయితే మాత్రం కచ్చితంగా సినిమాకి మరింత హైప్ వస్తుందనే మాట వినిపిస్తోంది. 'సీతారామం', 'హాయ్ నాన్న' సినిమాలతో రెండు బ్లాక్ బస్టర్ హిట్స్ ని మృణాల్ అందుకున్నారు. 'ది ఫ్యామిలీ స్టార్' మూవీ ఫ్లాప్ అయిన కూడా తెలుగు నాట ఆమె క్రేజ్ మాత్రం తగ్గలేదు.

# కన్నప్ప మెగా కిరాత




మంచు ఫ్యామిలీ ఎంతో ప్రతిష్టాత్మకంగా కన్నప్ప మూవీని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. హిస్టారికల్ మైథాలజీ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతున్న ఆ సినిమాలో హీరో మంచు విష్ణు లీడ్‌రోల్ పోషిస్తున్నారు. మహా భారతం సీరియల్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. డైలాగ్ కింగ్ మోహన్ బాబు నిర్మిస్తున్నారు. 24 ఫ్రేమ్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రూ.100 కోట్లకు పైగా బడ్జెట్‌తో కన్నప్ప చిత్రాన్ని రూపొందిస్తున్న మోహన్ బాబు.. కీలక పాత్ర పోషిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్‌లో ఎందరో యాక్టర్స్ మూవీలో నటిస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ సహా పలు ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖులు.. కన్నప్పలో భాగ మయ్యారు. వేసవి కానుకగా వచ్చే ఏడాది ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ రీసెంట్‌గా ప్రకటించారు. అంతకుముందే ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేశారు. శివుడికి ప్రీతికరమైన రోజు అయిన సోమవారం నాడే సినిమాలో నటిస్తున్న ఆర్టిస్టుల క్యారెక్టర్లను రివీల్ చేస్తూ.. పోస్టర్లను విడుదల చేస్తూ సందడి చేస్తున్నారు. ఇప్పటికే మోహన్ బాబు, మంచు విష్ణు సహా పలు వురు యాక్టర్స్ ఫస్ట్ లుక్స్‌ను మేకర్స్ రివీల్ చేశారు. తాజాగా మాలీవుడ్ మెగాస్టార్ మోహన్ లాల్ లుక్‌ను రిలీజ్ చేశారు. కిరాత అనే పవర్ఫుల్ రోల్ పోషిస్తున్నట్లు తెలిపారు. పోస్టర్ పై పాశుపతాస్త్ర ప్రదాత- విజయుడిని గెలిచిన ఆటవిక కిరాత అంటూ రైటప్ ఇచ్చి అంచనాలు పెంచారు. అయితే మోహన్ లాల్.. భీకరమైన గిరిజనుడిగా సినిమాలో కనిపించనున్నట్లు క్లియర్‌గా ఫస్ట్‌లుక్ ద్వారా తెలుస్తోంది. ఆయన రోల్‌లో దైవత్వం, గొప్పతనం ఉంటాయని మేకర్స్ చెప్పగా క్యూరియాసిటీ పెరుగు తోంది. ప్రస్తుతం మో హన్ లాల్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్‌గా మారగా సినీ ప్రేక్షకులను ఆకట్టు కుని ట్రెండ్ అవుతోంది. ఇక సినిమాలో ప్రీతి ముకుం దన్ ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారు. శరత్ కుమార్, మధుబాల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తు న్నారు. మంచు వారి మూడో తరం, విష్ణు పిల్లలు ఆరి యానా, వివియానా, అవ్రామ్ కూడా యాక్ట్ చేస్తున్నారు. మరి వచ్చే ఏడాది రిలీజ్ కానున్న కన్నప్ప ఎలాంటి విజయం సాధిస్తుందో వేచి చూడాలి.

# అగ్రనటుడు ప్రభాస్‌కు షూటింగ్‌లో గాయం



అగ్ర కథానాయకుడు ప్రభాస్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా.. ఆయన గాయపడినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయాన్ని ప్రభాస్ సోషల్ మీడియా వేదికగా వెల్లడిం చాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.1100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాను వచ్చే ఏడాది జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. జనవరి 3న జపాన్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా జపాన్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొనాల్సి ఉంది ప్రభాస్. అయితే తాను ఈ వేడుకకు రాలేకపోతున్నానని ప్రభాస్ వెల్లడించారు. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు, అభిమానాలకు ధన్య వాదాలు. జపాన్‌లోని అభిమానులని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. కానీ మూవీ షూటింగ్‌లో నా కాలుకు గాయమైంది. దీంతో ఈ జపాన్‌కు రాలేకపోతున్న.. ఈ విషయంలో నన్ను క్షమించండి అంటూ ప్రభాస్ రాసుకోచ్చాడు.

# ఆలయంలో ఇళయరాజాకు అవమానం



దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు ఆలయంలో అవ మానం జరిగినట్లు తెలుస్తుంది. తమిళనాడులోని శ్రీవి ల్లిపుత్తూరులో ఉన్న ఆండాళ్ దేవాలయంలో గర్భగుడికి వెళ్లిన ఇళయరాజాను అక్కడున్న పూజారులు బయటకు పంపించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డిసెంబర్ 16 నుంచి మార్గశిర మాసం ప్రారంభమవుతుండటంతో తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు ఆండాళ్ ఆలయంలోని అండాళ్, రంగ మన్నార్‌లన్ దర్శించుకునేందుకు ఇళయరాజా ఆలయానికి చేరుకున్నాడు. ఆలయంలోకి వెళ్లిన అనంతరం ఇళయరాజాతో పాటు చిన్నజీయర్ కూడా అతడి వెంట ఉన్నాడు. అయితే స్వామివారి దర్శనం కోసం గర్భగుడి ముందు ఉన్న అర్ధ మండ పంలోకి రాజా ప్రవేశించడానికి ప్రయత్నించగా.. అక్కడ ఉన్న పూజారులతో పాటు చిన్న జీయర్ కూడా బయ టనే ఉండమని చెప్పారు. దీంతో అర్థ మండపం మెట్ల దగ్గర నిలబడి ఇళయరాజా ఆలయ మర్యాదలను స్వీకరించడంతో పాటు స్వామివారిని దర్శించుకున్నాడు. అయితే గర్భగుడిలోకి ఇళయరాజాను రానివ్వక పోవడం కలకలం రేపింది. ఈ విషయంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో పాటల్లో స్వామిని కీర్తించిన సంగీత విద్వాంసుడికి దక్కిన గౌరవం ఇదేనా అంటూ కామెంట్లు పెడుతున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741